పూర్తినవల

చైతన్య దీపాలు

ఆదూరి వెంకట సీతారామమూర్తి

సమయం సాయంకాలం ఐదుగంటలు కాలేజీ ఆవరణంతా కళకళ లాడుతూంది- వందలకొద్దీ విద్యార్థినీ విద్యార్థులు వింతవింత దుస్తుల్లో ఎక్కడచూస్తే అక్కడ కన్పిస్తున్నారు.

అందరి ముఖంలోనూ ఆనందం, ఉత్సాహం, విజిటర్సూ, పేరెంట్సూ కూడా ఎక్కువ సంఖ్యలోనే వస్తున్నారు.

ఎత్తుగా కట్టబడిన స్టేజి కూడ రంగు రంగుల బల్బులతోనూ ఖరీదైన కర్టెన్లతోనూ అందంగా అలంకరింపబడి వుంది. స్టేజి ముందు భాగంలో ఐదారొందల వరకూ కుర్చీలు అమర్చబడి వున్నాయి. ఆ వెనక బల్లలు——

ఆ హడావుడికీ ఆ సంబరానికీ కారణం ఆ రోజు ఆ కాలేజీ వార్షికోత్సవం!

ఐదున్నర అయ్యేసరికల్లా కుర్చీలు చాలవరకూ నిండిపోయాయి.

స్టూడెంట్స్ యూనియన్ కార్యకర్తలూ, డ్రమెటిక్ అసోసియేషన్ మెంబర్లూ అంతా పువ్వులున్న పెద్ద పెద్ద బ్యాడ్జీలను తగిలించుకుని వచ్చే అతిథుల్ని సాదరంగా లోనికి ఆహ్వానిస్తున్నారు-

ముందు వరుసలోవున్న కుర్చీల్లో ప్రిన్సిపల్ గారూ, డిపార్ట్‌మెంట్ హెడ్సూ, స్థానిక ఎమ్మెల్యేలూ, నగర మేయరూ కొద్దిమంది కార్పొరేటర్లూ కూర్చొని వున్నారు. మిగతా వరుసల్లో లెక్చరర్లూ, స్థానిక ప్రముఖులూ—ఆ వెనక విద్యార్థినులూ—విద్యార్థులూ.

ఆనాటి విశేషమేమిటంటే హడావిడిగా తిరుగుతున్న విద్యార్థి కార్యకర్తలలో ఎక్కువ మంది విద్యార్థినులే! అందరిలోకీ అక్కడున్న అందరినీ అశేషంగా ఆకర్షిస్తున్న ఒకే ఒక విద్యార్థిని...సమీర.

ఆమె ఆ కళాశాలకు మొట్ట మొదటిమహిళా కార్యదర్శి— బియ్యే ఆఖరి సంవత్సరం చదువుతూంది—

అందమూ, అంగసౌష్ఠవమూ, తెలివి, చురుకు, ధనమూ, చాకచక్యమూ కలబోసిన స్త్రీమూర్తి అయిన ఆమె అందర్నీ ఆకర్షిస్తోందంటే ఆశ్చర్యపోనక్కరలేదు.

బయట జిల్లా కలెక్టరు గారి కారు ఆగడంతో కలకలం మొదలయ్యింది-

ప్రిన్సిపాల్ గారితోపాటు సమీర మరి కొద్ది మంది ప్రముఖులూ లేచివెళ్ళి వారికి స్వాగతం చెప్పారు.

మరి కాస్సేపట్లోనే సభ ప్రారంభమైంది-

అంతవరకూ హడావిడిగా తిరిగిన సమీర వేదికనెక్కి నిశ్చలంగా మైకు ముందు నిలబడి ఆనాటి ముఖ్య అతిథినీ, స్పీకర్‌నీ తదితర ప్రముఖుల్నీ వేదిక పైకి ఆహ్వానించింది—

ముఖ్య అతిథి' జిల్లా కలెక్టరూ అయిన కుమారి అమృతవల్లి వేదిక మీదికి రాగానే విద్యార్థినులు ఆనందోత్సాహాలతో చప్పట్లుకొట్టారు. విద్యార్థుల వైపు నుండి ఈలలు విన్పించాయి—

వేదికమీది ప్రముఖులను పుష్పగుచ్ఛాలతో సత్కరించాక ప్రిన్సిపాల్ తన ప్రారంభోపన్యాసాన్ని మొదలు పెట్టారు.

కాలేజి పుట్టుపూర్వోత్తరాల గురించీ, ఇక్కడి అధ్యాపకుల నిర్విరామ కృషి గురించి చెబుతూ అదే కాలేజీలో తనెలా డెమాన్‌స్ట్రేటర్‌గా చేరిందీ, స్వయం కృషి వల్ల లెక్చరర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ అయి, చివరికి ప్రిన్సిపాల్ అయ్యిందీ చెప్పారాయన-- కాలేజీకి మంచి చరిత్ర వుందనీ ఇక్కడ విద్యనభ్యసించిన ఎందరో ప్రముఖ సైంటిస్టులుగానూ, సాహితీ వేత్తలుగానూ, ఆఫీసర్లుగానూ, కలెక్టర్లుగానూ, రూపొందారని అందుకు కారకులు ఉపాధ్యాయులేనన్నారు. కాలేజీ ఒక పవిత్రమైన ఆలయంగా భావించిననాడే అక్కడి విద్య విద్యార్థుల భావి జీవితానికి వెలుగవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు- అన్నిటికంటే విద్యార్థులలో క్రమశిక్షణ, నీతి నియమాలూ, దీక్ష అవసరం- అని ఆయన చెబుతూంటే ప్రేక్షకుల వెనుకనుంచి ఈలలూ చప్పట్లూ మొదలై [తారకస్థాయి నంటి] ఆయన తన ఉపన్యాసం విరమించేవరకూ ఆగలేదు—

తర్వాత ఒకరిద్దరు మాట్లాడేక కలెక్టరు అమృతవల్లి తన ఉపన్యాసాన్ని ప్రారంభించి విద్యారంగంలో ప్రభుత్వం చేయవలసిన మార్పుల్ని, చేర్పుల్ని క్లుప్తంగా వివరించి ముగించేరు—

ఈ మారు సమీర మైకు ముందు కొచ్చింది- ఆమెను చూడగానే మళ్ళీ మగ పిల్లల గుంపులోంచి హాహాకారాలు మొదలయ్యాయి-

కోపాన్నంతా లోలోపలే అణచి పెట్టుకుని సభలోని వారందరికీ ఒక్కమారు రెండు చేతులూ జోడించి నమస్కరించి

'వేదికనలంకరించిన పెద్దలకు, మాన్యులైన ఉపాధ్యాయులకు, సోదర సోదరీ మణులకు నా నమస్సుమాంజలులు— ఈ రోజు జరుపుకునే యీ పండుగకు ఒక విశిష్టత వుంది-' అంటూ ఒక్కమారాగి అందరి వంకా చూసింది.

ఆమె ఏం చెబుతుందోనన్నట్టు వాతావరణమంతా ఒక్కసారి నిశ్శబ్దంగా మారిపోయింది—

'నిజానికి మీ అందరిముందూ నిల్చుని యిలా మాట్లాడే హక్కు నాకులేదు—కానీ సోదర విద్యార్థులు నా ఎడల చూపిన ఆదరాభిమానాల వల్ల ఒక బాధ్యతనంటూ చేపట్టడం జరిగింది గనుక మీలోఒకదానిగా మనసు విప్పి నాలుగు ముక్కలు చెప్పాలనుకుంటున్నాను- ఒకప్పుడు ఆడ పిల్లకి చదువెందుకన్నారు— ఒక భర్తచాటున జీవనాన్ని సాగించడమే ఆమె జీవిత లక్ష్యమన్నారు— కాలక్రమేణా సంఘ సంస్కర్తలు స్త్రీకి జరుగుతున్న అన్యాయాలను ఖండిస్తూవచ్చి వారివిలువలను, బాధ్యతలనూ తెలివితేటలనూ వారికి గుర్తుచేసి స్త్రీ జాతికొక 'నూతనమార్గాన్నీ లక్ష్యాన్నీ చూపారు— ఎందుకు చెబుతున్నానంటే-- కో ఎడ్యుకేషన్ కాలేజీల్లోమగపిల్లలతోపాటుఎంతో అణకువగా చదువుకుని పోవాల్సిన ఆడ పిల్లలు యీనాడు తమ స్వేచ్ఛ కోసం తమ హక్కుల కోసం పోరాడాలనుకున్నారు— అందుకుఫలితమే నేనీ కాలేజీ విద్యార్థి సంఘానికి కార్యదర్శిని కావటం— బహుశంయీ కాలేజీ చరిత్రలోనే ఒక ఆడపిల్ల కార్యదర్శిగా ఎన్నికవడం యిదేప్రథమమేమో! అందుకు నాకు చాల గర్వంగానూ సంతోషంగానూవుంది.

ఈనాటి మన ఉత్సవానికి జిల్లాకే అధికారిణి అయిన ఒక స్త్రీ.

క్షమించాలి... గౌరవనీయులైన అమృతవల్లిగారు ముఖ్యఅతిథిగా రావడం, మన ఆనందంలో పాలు పంచుకోవడం, కూడ నాకెంతో ఆనందాన్నీ ధైర్యాన్నీ కలుగజేస్తూంది.'' అంటూ తన ఉపన్యాసాన్ని ముగించి తదుపరి జరిగే కార్యక్రమ వివరాలను గురించి ప్రస్తావించింది.

ఆ తర్వాత ఒక ప్రక్కగా నిలబడి, ''ఇప్పుడు మీఎదుటకు రాబోతున్నది మిస్ మాధురి— బియ్యే మూడోసంవత్సరం చదువుతున్న యీమెకు లలితకళలలో మక్కువ ఎక్కువ— కర్నాటక సంగీతంలో ప్రావీణ్యాన్ని గడించిన యీమెకు హిందూస్థానీ సంగీతమన్నా యిష్టమేనట—

మాధురి రేడియో ఆర్టిస్టుగా కూడా మీకు పరిచయమే — ఇంతవరకూ ఆమె పది లలిత గీతాలను ఆకాశవాణి ద్వారా విన్పించి శ్రోతల మన్ననలను అందుకుంది—

ఇలా సమీర పరిచయం చేస్తుండగానే వేదిక మీదికి నెమ్మదిగా నడచి వచ్చింది మాధురి— ఒక్కసారి ప్రేక్షకుల నుండి చప్పట్లు విన్పించాయి—

మాధురి యిప్పుడు పాట పాడుతుంది— దయచేసిఅవకాశమివ్వండి' అని సమీర అనేసరికి సభ ఒక్కసారి నిశ్శబ్దమైపోయింది—

'ముంగిట్లోగన్నేరా...' అంటూ కృష్ణశాస్త్రిగారిగీతాన్ని మాధురి పాడుతూంటే అంతా మంత్ర ముగ్ధులైపోయారు— ఏ శాస్త్రీయ సంగీత స్వరమో ఎత్తుకుని చితక బాదేస్తుందని అల్లరి చెయ్యడాన్కి సంసిద్ధమై కూర్చున్న వెనుక బెంచీల్లోని పుణ్యపురుషులు కూడ మాధురి యొక్క గాన మాధుర్యానికి అచేతనంగా వుండిపోయారు— మాధురి గొంతులోని మార్దవం, ఆ పాటలోని భావం—అటువంటివి !

పాట పూర్వవగానే కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి— ఆ సందడి తగ్గి తిరిగి సమీర మైకులో గొంతు సవరించుకోబోయే సమయంలో ఎవ్వరూ వూహించని సంఘటన జరిగింది— ఆ ఆవరణలోనే ఎవరో మందుగుండు సామాను పేల్చారు—

దాంతో ప్రేక్షకుల్లో కలకల, కలవరం మొదలయ్యాయి. కొందరు భయంతో కుర్చీల్లోంచి లేచారు— కొందరు లెక్చరర్లు ఆ సంఘటన జరిగిన ప్రదేశం వైపు వెళ్ళి మౌనంగానే గమనించసాగారు

గాయం ఎంత చిన్నదైనా దానిపైన మట్టి పడచ్చు
దాంతో ఆ గాయంపైన సూక్ష్మజీవులు చేరచ్చు,బాధ ఎక్కువ కావచ్చు.

వెంటనే బ్యాండ్-ఎయిడ్ వెయ్యండి

బ్యాండ్-ఎయిడ్
మరింతగా కాపాడేది,
మరింత త్వరగా మాన్పేది.

Johnson & Johnson

BAND AID and JOHNSON & JOHNSON are trademarks of JOHNSON & JOHNSON USA

OBM/4670 TEL

చైతన్యదీపాలు

పరిస్థితిని క్షణంలోనే అర్థం చేసుకుంది సమీర– ఆ అల్లరికి కారకులెవరో ఆమెకు బాగానే తెల్సు– స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల్లో తనకు ప్రత్యర్థిగా నిలిచిన సురేంద్ర ఒక్క చదువులో తప్ప అన్నిటా అందెవేసిన చెయ్యే– దానికి తోడు అతగాడు స్థానిక జిల్లా పరిషత్ చైర్మన్ గారి సుపుత్రుడు కావడంవల్ల అతను చేసే అల్లరికి హద్దూపద్దూ లేకుండా పోతోంది

అంతటి ఆస్తికీ, రాజకీయ చతురతకీ వారసుడైనవాడు ఒక ఆడపిల్ల చేతిలో ఓడిపోవడం అతనికి నామోషీగానే అన్పించింది– సమయమొస్తే తన కచ్చను ప్రదర్శించాలనే అనుకుంటున్నాడు అతను– ఎన్నికల తర్వాత జరిగిన మొదటి ఫంక్షన్ యిదే– అంచేత కార్యక్రమాలు సాఫీగా జరక్కుండా వుండేందుకు తన ముఠాతో సహా యీ గందర గోళాన్ని లేవదీశాడు–

జిల్లా కలెక్టరూ, స్థానిక ఎమ్మెల్యేలూ యితర ప్రముఖులూ వున్న సభలో యీ విధమైన అల్లరి జరగడాన్ని గురించి జాలేజీ ప్రిన్సిపాల్ గారు చాల బాధపడ్డారు– కానీ పూర్వపు రోజుల్లోలా విద్యార్థులను దండించి వారిని క్రమశిక్షణలో పెట్టే పనికి అతను పూనుకుని సాహసించ లేక పోయారు– మైకుముందుకొచ్చి 'మీకిలా చెయ్యడం భావ్యంకాదు' అంటూ నాలుగు మాటలేవో మందలింపు ధోరణిలో అని, చక్కా కూర్చున్నారు.

ఆయనంత క్లుప్తంగా మందలించడం సమీరకేం నచ్చలేదు– విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులే అలా భయపడి, మాకెందు కన్నట్లు తప్పించుకోజూస్తే వచ్చే తరాలుచేసే పిచ్చిపనులను యింకెవ్వ రాపగలరు అనుకుంది–

ఈమారు మళ్ళీ చీమటపాకాయల మోత విన్పించింది.

ఇక సహించలేక మైకుముందుకొచ్చింది సమీర ''డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్– ఇది మన విద్యాలయం– ఇక్కడ మనం విద్యనర్థించె విద్యార్థులం– విజ్ఞతగల వ్యక్తులుగా వ్యవహరించాలి. పశువుల్లాకాదు'' అని యింగ్లీషులో అనేసరికి వెనుక గోలచేసేవారు ఒక్కమారు యీలనేసి ఆగిపోయారు– ఆ అవకాశాన్ని జారవిడుచుకోదల్చుకోలేదామె ''మిత్రు లారా– ఇది మన కాలేజీపండగ– మనపండగ– యీ ఆనందసమయంలో మనతోపాటు ఆనందాన్ని పంచుకోడానికి పురప్రముఖులెందర్నో అతిథు లుగా ఆహ్వానించాం వారిముందే మనమిలా ప్రవర్తించటం సిగ్గుచేటైన విషయం– ఇక్కడీ అల్లర్లను రేపేదెవరో చాలమందికి తెల్సు– కానీ మన పరువును మనమే నిలబెట్టుకుందాం– ఈ ఉత్సవం చేసు కోవడం ఏ ఒకరిద్దరికేనా యిష్టం లేకపోతే వారు వెళ్ళిపోవచ్చు దయ చేసి అల్లరి చేయకండి– పోలీసులకు పనికల్పించకండి'' అంటూ అందరి వంకాచూసింది–

ఎక్కడో నాలుగైదు గొంతులు అరిచాయి– కానీ ఆ వెంటనేసభ నిశ్శబ్దమైపోయింది–

ప్రిన్సిపాల్ గారి కళ్ళు ఆనందాశ్చర్యాలతో మెరిశాయి–

ఆ తర్వాతి కార్యక్రమాలు వరుసుగా జరిపోయాయి–

చివరి అంశం బహుమతి ప్రదానం,

ఆనాటి సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతోపాటు డిబేట్స్‌లోనూ ఎస్సేరైటింగ్‌లోనూ పాల్గొని విజేతలైన విద్యార్థులకూ అంతకు ముందు సంవత్సరంలో కాలేజీ మొత్తం మీద ఎక్కువ మార్కులు స్కోరు చేసిన విద్యార్థినీకీ, కూడ బహుమతులను కలెక్టర్ చేతి మీదుగా ప్రదానం చేశారు–

ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులందజేసేటప్పుడు సభలో మళ్ళీ యీలలు మొదలయ్యాయి - అందుక్కారణం ఎక్కువ బహుమతులను సమీర గెల్చుకోవడమే!

చైతన్యదీపాలు

సరిగ్గా కలెక్టర్ గారి దగ్గర్నించి సమీర బహుమతినందుకుంటున్న సమయంలో ఎక్కడ్నించో ఓ కాగితపు ఏరో వచ్చి సూటిగా సమీరకు తగిలింది—

ఆ వెంటనే పెద్దగోల !

సమీర వంగి దాన్ని తీసి, అందరి ముందూ నలిపి ఓ ప్రక్కన పడేసింది—

ఆమెకు కోపంవస్తే ఏం చేస్తుందో...మైకందుకుని ఎవరికెన్ని చివాట్లు పెడుతుందోనని ఆమె స్నేహితురాళ్ళు ఆమెను పక్కకు తీసుకు వెళ్ళారు—

సభ ముగిశాక కలెక్టర్ అమృతవల్లి సమీరను పిలిచి 'నీలాంటి ధైర్యవంతులుండాలమ్మా కానీ అటువంటి వారి చుట్టూ నిత్యం ఎన్నో చురకత్తులు దూసి వుంటాయన్నది మాత్రం మర్చిపోకూడదు' అంటూ హెచ్చరించింది—

అతిథులందర్నీ సాగనంపి, ప్రిన్సిపాల్ గారికి చెప్పి బయటకొచ్చింది సమీర—

విద్యార్థినీ విద్యార్థులంతా వెళ్ళిపోయినట్లే— సమీరకోసం మాత్రం మాధురి, హైమ, వాసంతి మిగిలిపోయారు—

'నువ్వుమాత్రం మైకుపట్టుకుని చాల విజృంభించేసేవే' అంది మాధురి సమీర నడుంచుట్టూ చేతులేసి—

'ఈ గ్రడ్జి పెట్టుకుని వాళ్ళేం అల్లరిచేసినా చెయ్యొచ్చు జాగ్రత్తగా వుండాలికపైన' అంది హైమ—

'పోండే—మీరిలా పిరికి సన్నాసుల్లా వుండబట్టే మగాళ్ళలా బోరలు విరుచుకుని, మీసాలు మెలేసుకుని మనల్ని హడలుగొడుతున్నారు— ముఖాముఖి పోటీలో నిలబడలేనివాళ్ళేంఉయా కారుకూతలూ ఉయా పిచ్చి చేష్టలూ చేస్తారు. చూస్తూండండి. నేనీ కాలేజీనుండి వెళ్ళేలోగా ఆ అల్లరి మూకలో ఒకరిద్దర్నైనా డిబార్ చేయించందే వెళ్ళను- అంది సమీర ఆవేశంగా—

అప్పటికి రాత్రి పదిగంటలైంది—

అప్పుడు గుర్తొచ్చింది సమీరకు— తన హేండ్‌బాగ్ స్టేజికానుకుని వున్న గదిలో వుండిపోయినట్లు—

'ఒక్క క్షణం ఉండండర్రా' అని వెనక్కు తిరిగివెళ్ళి నాలుగంగల్లో స్టేజిదగ్గరకు చేరుకుంది. సమీర.' స్టేజంతా నిర్మానుష్యంగా వుంది గదిలోకి వెళ్ళి తన హేండ్‌బేగ్‌ను చేతులోకి తీసుకుని వడివడిగా అడుగు లేసింది— సరిగ్గా అక్కడే ఆమె దృష్టినేదో ఆకర్షించింది—

అది...ఎవరో తనను గురిచూసి కొట్టిన కాగితపు ఏరో. దానిపై అక్షరాలు అందంగావుంటే ఆతృతగా మడతలువిప్పి చదివింది—

'ఐ లైక్‌యూ మిస్ సమీరా— మీలాంటివారి స్నేహం అపూర్వం- ఆ అదృష్టం పూర్వజన్మ సుకృతం.'

ఒక్కక్షణం విస్తుపోయింది—

ఎవరో పేరుతెలియని వ్యక్తి ?

తన స్నేహాన్ని అంత ఉన్నతంగా వూహిస్తున్నాడంటే తనను ఆరాధిస్తున్నాడా...లేక...ప్రే...

తనలో తనే నవ్వుకుంది సమీర—

ఆ కాగితాన్ని సాపుచేస బేగ్‌లో పెట్టుకుని చకచకా నడిచింది—

* * *

''ముందు వాసంతిని వాళ్ళింట్లో దింపేద్దాం— అసలే భయస్తురాలు— వాళ్ళింట్లో అంతా గాభరా మనుషులు కూడ''

సమీర మాటలకు సరేనన్నారంతా—

ఆటో కదలి, కాస్సేపట్లోనే వేగాన్నందుకుని పరుగెత్తింది—

నూతన యవ్వనం పొందండి ! సంతానవంతులు కండి !

చర్మవ్యాధులనుండి విముక్తులు కండి !

హస్తప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్కలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స !

పోస్టు ద్వారా చికిత్స కలదు !

క్యాంపులు :- ప్రతి ఆదివారం "భీమవరం" షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9గం॥ నుండి సాయంత్రం 6-30 గం॥ వరకు
ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సరలో
మధ్యాహ్నం 12గం॥ నుండి రాత్రి 9గం॥ వరకు.

డా॥ డి. మార్కండేయులు

ఆయుర్వేద భిషక్, సెక్సు & స్కిన్ స్పెషలిస్ట్

పార్కు రోడ్, గుడివాడ - **521 301.**

ఫోన్స్ : 522 & 540





కొద్దిమంది సినీమా జనం తప్పితే రోడ్లన్నీ ఖాళీగానే వున్నాయి- ట్రాఫిక్ రోడ్లన్నీ దాటిపోయాక ఆటో మరింత స్పీడందుకుంది- పగలే ఎక్కువ సంచారముండదా రోడ్లో- రాత్రి కాబట్టి యించుమించు నిర్మానుష్యంగానే వుంది-

ఆటో డ్రైవర్ వైపు చూసింది సమీర- అతనికి సుమారు పాతికేళ్ళుండొచ్చు- చీకట్లో ముఖం సరిగా కన్పించక పోయినా కాలేజీ కుర్రాడిలానే వున్నాడు- అతగాడి ఫ్రెండో, మరో ఆటో డ్రైవరో అతని ప్రక్కనే కూర్చున్నాడు-

ఎందుకో వెనక్కు తిరిగి, ఆటో కేన్వాస్ కన్నంలోంచి చూసింది సమీర- ఆటో చక్రాల క్రిందినించి వెనక్కు పోతున్న రోడ్డు అక్కడక్కడ వెలుగుతూన్న వీధి దీపాల కాంతికి మెరుస్తూ మెటల్ బెల్ట్‌లా వుంది-

సరిగ్గా అదే సమయంలో వెనుక నుండి ఒక మోటార్ సైకిలు తమ ఆటోను ఫాలో అవుతున్నట్లనిపించింది- మోటార్ హెడ్ లైట్ ఓక్కసారి ఆమె ముఖం మీద ఫ్లాష్ కొట్టింది-

"ఎవరో లే!" అనుకుంది-

ఆటో లేడీస్ హాస్టల్ వెనుక రోడ్లమ్మట వేగంగాపోతూంది- కాస్త దూరంలో టి. బి. హాస్పిటల్- అక్కడ్నించి చూస్తే దూరంగా గుట్ట మీద కొత్తగా వెలసినకాలనీలోని లైట్లు అందంగా ముత్యాలు పొదిగినట్లు కన్పిస్తున్నాయి-

మళ్ళీ వెనుక్కు చూసింది-

అంతే దూరంలో అదే మోటార్ సైకిలు తమ ఆటో వెనకాల!

ఎవరో తమని వెంటాడటం లేదు కద?

తల తిప్పేసుకొని ఆలోచనలో పడింది-

మాధురి, హైమ ఏవేవో మాట్లాడుతూనే వున్నారు-

నేషనల్ హైవే దాటింది ఆటో-

టైం పదీ యిరవై-

మరో రెండు ఫర్లాంగులు దాటితే కొత్తకాలనీ- హైవే నుండి రోడ్డు సరిగా వుండదు- వీధి దీపాలుకూడ లేవు-

చటుక్కున మలుపుతిరిగి, ఆటో ఓ సందులోకి దారి తీయడంతో అందరిలోనూ భయంతోకూడిన ఆందోళన చోటుచేసుకుంది-

'ఏయ్-ఇటెక్కడికి' అడిగింది సమీర డ్రైవర్ని గట్టిగానే-

అది అడిగినట్లులేదు- అరిచినట్లుంది-

ఆ మాటలేం విన్పించుకోనట్లు అదే వేగంతో వంపులు తిప్పుతూ పోనిస్తున్నాడు డ్రైవరు- ఒక్క సమీరతప్ప మిగతాముగ్గురూ భయంతో వణికిపోసాగేరు-

నిత్యం పేపర్లో చదువుతున్న ఆడపిల్లల అపహరణ-మానభంగాలు మొదలైన వార్తలు వారి కళ్ళముందు కదలాడాయి-

సందులోని మలుపులన్నీ తిరిగి ఆటో మరో రోడ్డుమీదికి చేరుకుంది- ఆ ప్రాంతంలోకూడ వీధి దీపాలు అట్టేలేవు- రోడ్డంతా మసగ చీకటిగా వుంది-

'నిన్నే- ఇటెక్కడకంటే మాట్లాడవేం' అంది సమీరే కాస్త గొంతు హెచ్చించి-

డ్రైవర్ మాత్రం మాట్లాడలేదు- తనపనిలో తానున్నాడు- అతని ప్రక్కన కూర్చున్నవాడు మాత్రం వెనక్కుతిరిగి, సమీరవంక చూసి వెకిలిగా నవ్వేడు-

పరిస్థితి పూర్తిగా అర్థమైంది నలుగురికీ-

నిస్సహాయులైన ఆడపిల్లలు-అందులోనూ అర్ధరాత్రి!

'ఆపుతావా లేదా' ఆడపులిలా అరిచింది సమీర.

ఆటోమాత్రం అరుపులకు అతీతంగా పోతూనేవుంది.

రాత్రిపూట కావటాన ఆ దారంతా ఏవిటో కొత్తగా వున్నట్టనిపించింది-

సమీర ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి-

కాలేజీ ఫంక్షన్ అయ్యేంతవరకూ పోలీసులు వున్నారు. కలెక్టరు అమృతవల్లిగారు వెళ్తూవెళ్తూకూడ తనకు జాగ్రత్తలు చెప్పారు.

ఫంక్షన్‌కూడ లేటయ్యింది. జవాను నెవరైనా వుంచేదా అంటే తనే ధైర్యంగా వద్దన్నది.

పది గంటలకు బయలుదేరే ఆఖరి సిటీబస్సుకూడా వెళ్ళిపోతుందన్న నమ్మకంతో తాము నలుగురూ ఆటో పిలిచి ఎక్కేశారు. అనుకోని ఆపద యిలా వస్తుందని ఎవరూహించారు?

అంతలోనే మెరుపులాంటి ఓ ఆలోచన ఆమె మెదడులో తళుక్కుమంది. ఒక్కసారిమిగతా ముగ్గురివంకా చూసింది. ప్రాణాల్ని గుప్పెట్లో పెట్టుకుని భయంగా వున్నారు వాళ్ళు.

చటుక్కున తన హేండ్‌బేగ్‌లోంచి ఫోల్డింగ్ అంబరెల్లా తీసి స్టీల్ రాడ్ పెద్దదిచేసి బలంగా ఒకేఒక్కదెబ్బ డ్రైవర్ బుర్రమీద వేసింది.

అంతే! ఆ దిమ్మకు ఆటో నాలుగు తిరుగులు తిరిగింది. ఇంతలో ఎదురుగా వస్తూన్న లారీనిచూసి ఆటోని ప్రక్కకు తీయబోయాడు.

అంతే— క్రింద లోయ?

సడెన్ బ్రేక్‌తో ఆటో ఆగింది.

అదే అదనుగా ఒక్క వురుకున బయటకు గెంతారు నలుగురూ. పెద్దపెద్ద కేకలతో లారీనాపే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే అది చాలదూరం వారిని దాటి వెళ్ళిపోయింది.

చుట్టూ నిశ్శబ్దం-మసగచీకటి.

ఊరుదాటి ఎంత దూరమొచ్చారో తెలియదు.

వంట్లోని శక్తినంతా కూడదీసుకుని వెనుదిరిగైనా చూడకుండా ఊరివైపు పరుగెత్తడం మొదలుపెట్టారు.

ఎంతసేపలా పరుగెత్తారో...వెనుకనుండి ఏదో వాహనం వస్తున్నట్టయితే ఆత్రంగా చూశారు.

క్రోధనా! క్రోధనా! శతపత్ర లోచనా

క్రోధనా! క్రోధనా! శతపత్ర లోచనా!
కోపమ్ము విడనాడి, రావమ్మ క్రోధనా!
నరులపై పగలేక, కనులలో సెగలేక,
ధరణిపై దిగిరావె నవబాట నలవోక,
పైరు పచ్చలు పండ, పాల కుండలు నిండ,
భరతావనికి దిగిరావె కై సేసి విరిదండ.
ద్వేషాగ్ని చల్లార, ప్రేమరసధునిపార,
దిగిరావె క్రోధనా! దేశమ్ము పొంగార.
దౌష్ట్యమ్ము తెగటార్చ, మోసమ్ము పరిమార్చ,
ధాత్రిపై దిగిరావె కూర్మి దొంతులు పేర్చ.
"మత పిచ్చి" నుగ్గాడ, "కులపిచ్చి" చక్కాడ,
మహిపైకి దిగిరావె మమత లాస్యమ్మాడ.
నరజాతి మురియంగ, నరునీతి విరియంగ,
ఇరునవ్వుతో రావె! సిరి జల్లు కురియంగ.
మానవుని తలపులో గారమ్ము కై సేయ,
మానవుని పలుకులో పేర్మి వెన్నెల కాయ,
మానవుని సేతలో, నెమ్మి తీవలు పూయ,
మానవుని బ్రతుకులో, వలపు కోయిల కూయ.
మల్లియల బాటపై, ఎలమావి చివురుపై
మము జేరు క్రోధనా! గరుణార్ద్రలోచనా

— కనమలూరు వెంకట శివయ్య

చైతన్యదీపాలు

అది...ఆటో—

అందరి శరీరాలూ ఒక్కసారి భయంతో వణికిపోయాయి.

సమీర మాత్రం రోడ్డు ప్రక్కకు గెంతి, ముందు జాగ్రత్తగా రెండుచేతుల్లోకీ రెండు రాళ్ళను తీసుకుంది.

హఠాత్తుగా తాము తప్పించుకున్న ఆటోయే వెనుదిరిగి తమ వైపే దూసుకురావడం నలుగురూ చూశారు. వెనుకలోయ ముందు రోడ్డు. తప్పించుకుందికి మార్గంలేదు.

ఆటో బాగా దగ్గరౌతూందనగా చేతిలోని రాళ్ళను గురిచూసి బలంగా విసిరింది సమీర. ఆ వెంటనే నాలుగైదు రాళ్ళను నలుగురూ విసిరారు

అంతే—ఆటో ముందు అద్దం పెళ్ళుమంది.

అయినా రాకెట్‌లా అది దూసుకురావడం కెవ్వున కేక విన్పించడం ఆటో స్పీడందుకోవడం లిప్తలో జరిగిపోయాయి.

ఆ నలుగురిలో ముగ్గురే మిగిలారా రోడ్డుమీద.

వారిమధ్య వాసంతి లేదు!

★ ★ ★

2

సమయం రాత్రి పదిన్నర—

ఏదో పుస్తకం చదువుతూ వాలుకుర్చీలో కూర్చున్న రంగారావు గారి దృష్టిమాత్రం పుస్తకంమీద, అందులోని విషయంమీద లగ్నం కావటంలేదు. ఆయన ఆలోచనలన్నీ పరిపరివిధాల పోతున్నాయి.

లోపల గదిలో మంచంమీద పడుకున్న అన్నపూర్ణమ్మగారు కూడ నిద్రపోవటంలేదు. ఆమె మనసంతా దిగులుతోనూ భయంతోనూ నిండి వుంది. ప్రతి ఐదేసి నిముషాలకి ఓమారు లేచి వీధిలోకివెళ్ళి చూసి వస్తున్నారు. ఆవిడగారి ముఖంలో చికాకును, కోపాన్నీ చూసిన రంగారావు గారికి కాస్త భయంగానే వుంది. ఏమంటుందో ఏమోనని—ఎందుకో ...తన మనసులో వున్న ధైర్యాన్ని ఆమెతో చెప్పలేదు. చెప్పి ఆమెను అధైర్యంలోంచి బయటకు లాగలేదు.

'అఖరికి నేను చిలక్కి చెప్పినట్టు చెప్పేను. తొమ్మిదింటికల్లా వచ్చెయ్యితల్లీ అని, తండ్రంటే భయంలేని పిల్లలు యిలాగే తయారౌతారు' అంటూ రంగారావుగారి వంక కోపంగా చూసిందావిడ.

'ఇంతకీ యిప్పుడేమైందనీ? నువ్వు చెప్పినట్టు తొమ్మిదిమీదికి ముల్లు వచ్చేసరికి వచ్చెయ్యడానికి దానికి కుదరొద్దూ? పైగా యిది స్టూడెంట్స్ యూనియన్ సెక్రటరీఆయె. ఫంక్షనూ అదీ పూర్తయ్యాక కాలేజీవాళ్ళే ఏదో కారూ అదీ అరేంజ్‌చేసి దిగబెడతారు గాని నువ్వేం అనవసరంగా కంగారు పడిపోకు' అన్నారాయన.

"కంగారెందుకు పడతానూ? పడను. నాకూ దేవుడు రాయిలాంటి ఓ మనసూ, బండలాంటి ఓ హృదయమూ యిస్తే, ప్రేమాభిమానాలూ, భయాందోళనలూ చంపుకుని ఎంచక్కా ఓ యంత్రంలానే వుంటాను."

'ఇంతకీ యిప్పుడేం కొంప మునిగిపోయిందనీ?'

'ఏమైందా? వయసులోవున్న ఆడపిల్ల—వంటరిది అర్థరాత్రి కావొస్తున్నా యిల్లు జేరకపోతే పట్టనట్టు ధైర్యంగా ఎలా వూరుకుంటాం? పేపర్లలో తెల్లారితే వెయ్యిన్నొక్క సంఘటనలు చదువుతున్నాం—జరక్కూడనిదేదైనా జరిగితే మనల్నాదుకునేదెవరు?'

"అలా జరిగిపోడానికి మనమ్మాయేం అంత అబల తెలివి తక్కువదీ కాదుగానీ తీరి కూర్చుని నువేం బెంగపెట్టుకోకు. నేను అలా కాలేజీవరకూ వెళ్ళొస్తాను. సరా" అంటూ టార్చిలైటు తీసుకుని, చెప్పులేసుకుని బయల్దేరారు రంగారావుగారు.

అప్పటికి వెన్నెల మసగమసగ్గా వుంది.

★ ★ ★

3

సమయం రాత్రి పదీ నలభై—

అసలే మసగ వెన్నెల. అందులోనూ రోడ్డుకిరు ప్రక్కలా గుబురుగా పెరిగిన చెట్లున్నాయేమో అవినీతి రాజ్యంతో ప్రబలిపోయిన అశాంతిలా చీకటి ఆవరించి వుందా ఆ ప్రాంతంలో దూరంగా కొండపక్క కొత్తగా వెలసిన కాలనీలోని లైట్లు మిణుగురు పురుగుల్లా అస్పష్టంగా కన్పిస్తున్నాయి.

'ఎంతదూరం వచ్చేశామో?' అంది మాధురి వణికే గొంతుతో. పాటలో గమకాల్ని చొప్పించి రసార్ద్ర హృదయాలను రంజింపచేసే ఆ గొంతు యిప్పుడు భయంతో వణుకుతోంది. దాహంతో తడారి పోతోంది.

'మనం రావడం కాదు. ఆ వెధవ తెచ్చాడు. అప్పటికైనా సమీరకా ఆలోచన కలగబట్టి మనమైనా వాడిబారినుంచి బయటపడ్డాం. ఏమైనా ఆడపిల్లలపై అత్యాచారాలు యింత ఘోరంగా జరుగుతున్న యీ రోజుల్లో స్త్రీలు ఏ ఆయుధాలూ లేకుండా ఎక్కడికీ బయల్దేర కూడదు. ఆత్మ సంరక్షణ కోసమైనా ప్రతి స్త్రీ కరాటేవంటి ఏదో ఒక విద్యనునేర్చుకోవడం అవసరం' అంది హైమ.

సరే ఇక ముందు సంగతి వదిలెయ్. ప్రస్తుతం ఈ గండంనించి ఎలా బయట పడాలో మనంముందు ఆలోచించాలి' అంటూ పట్నం వైపు వెళ్లే ఏదైనా వాహనం వస్తూందేమోనని ఆత్రంగా వెనుక్కి చూసింది మాధురి. తారురోడ్డు నల్లత్రాచులా కన్పించిందామెకు. ఎక్కడా ఏ వాహనమూ వస్తున్న జాడలేదు.

చైతన్యదీపాలు

జోరుగా వీచేగాలికి చెట్ల ఆకులు చేసే వింత చప్పుడు భయంకరంగా తోస్తోంది.

సమీర మాత్రం వారితోనే వున్నా వాళ్ళిద్దరి మాటలూ వినటం లేదు. ఆమె మనసంతా ఆందోళనగా వుంది. ఆలోచనలతో బుర్రంతా వేడెక్కిపోతుంది. అంత చల్లటి వాతావరణంలోనూ వంట్లోంచి వేడి సెగలు బయటకొస్తున్నాయి. ఒళ్ళంతా స్వేదంతో తడిసిపోతోంది

అది అధైర్యం వల్ల కాకపోవచ్చు—

ఆ మాటకొస్తే తన మొండిధైర్యం వల్లనే వాసంతి బలైపోయిందేమోనన్న ఆలోచనకూడ వచ్చింది. ఏమైనా జరిగింది జరిగిపోయింది. ఇప్పుడేం చేయడం ? ఊళ్ళోకెలా చేరడం ? ఎవరితో ఎలా చెప్పడం ?

ముగ్గురూ పరుగులాంటి నడకతో నడుస్తున్నారు.

ఎంతలేదన్నా నాలుగైదు ఫర్లాంగులుంటుంది వూరు

ఇంతలో దూరంగా ఎవరిదో ఓ దగ్గు విన్పించింది.

ముగ్గురూ చెవులు రిక్కించి ఆ వచ్చిన శబ్దం దగ్గేనని నిర్ధారించుకుని అటువైపు చూశారు.

ఆ ప్రక్కనున్న పొలం గట్టుమీంచి ఓ మానవాకారం రోడ్డువైపుకు నడచివస్తోంది. ఆ మసగ వెలుగులో ఆ ఆకారం ఆడా మగో తెలియలేదు వారికి తలవద్ద ఎర్రగా చిన్న నిప్పుకణం అస్పష్టంగా కన్పిస్తోంది.

నడకలోని వేగాన్ని కాస్త తగ్గించి పరిశీలనగా చూస్తున్నారు ముగ్గురూ ఆ వంకే—

ఆ ఆకారం మనిషేనా ? నరరూప దెయ్యంకాదుగదా ?

మనిషే అయితే ఈ సమయంలో ఒంటరిగా యిక్కడేం పని ? ఏ హంతకుడో దోపిడీదారో అయితే తమగతేం కావాలి ? అరిచి గీపెట్టినా రక్షించే నాధుడెవరు ? తాముకూడా ఏదైనా అఘాయిత్యానికి బలైతే ?

ముగ్గురి తలల్లోనూ వెయ్యినొక్క ఆలోచనలు సంశయాలు పదివేల ప్రశ్నలు—భయాలు !

ఏమైతే అవనీ అని నడకజోరు హెచ్చించారు

దేవుడిపైనే భారం వేశారు.

ఏ వాహనమైనా అటొచ్చి! ఏ దైవస్వరూపుడైనా తమనీవిపత్తు నుండి కాపాడగలిగితే బావుండును.

ముగ్గురిలోనూ ఒకే ఆలోచన· ఒకే రకమైన కోరిక!

ఆ ఆకారం రోడ్డుకు దగ్గరగా వచ్చేసింది.

'ఎవరదీ ! గద్దించిందా కంఠం'

మగగొంతే ! ముసలిది.

ఆ గొంతులోని జీర వృద్ధాప్యానికి నిదర్శనంగా విన్పించింది.

సమాధానమివ్వాలా ? పరుగెత్తాలా ?

ఒకవేళ సాయం కోరదగ్గ వ్యక్తయితే ?

సమీర ఆగింది.

హైమ మాధురీ నడకలోని వేగం తగ్గించి కాస్తముందుకుపోయి, ఆగాలా వద్దా అన్నట్లు చూశారు.

''ఎవరంటే పలకరేం ?'' దగ్గరకొచ్చిందా ఆకారం అతనిని చూశాక సమీర కాస్త ధైర్యం తెచ్చుకుంది.

మేం తాతా—ఈ వూరి వాళ్ళమే అంది.

''ఎవరూ ఆడపిల్లలా ఈ యాలప్పుడు ఇటెందుకొచ్చారమ్మా'' అన్నాడతను కప్పుకున్న నల్లదుప్పటి మరింత పైకిలాక్కుని కప్పుకుంటూ అప్పుడు చూసింది సమీర అతని చేతిలోని చెంబును.

హెచ్. ఎం. టి. ఆటోమాటిక్ రిస్టు వాచి రు. 30 లకే

హెచ్. ఎం. టి. ఆటోమాటిక్ రిస్టువాచిని రు. 30/- లకే మా చెయిన్‌సిస్టంతో పొందవచ్చును. 7 సం. గ్యారంటీ. పోస్టేజి ప్యాకింగ్ ఛార్జీలు రు. 9–95 అదనం.

Anita Trading Co., (A)
P. O Shekhpura, (Mongliya)

ఉచితం ! ఉచితం !! ఉచితం !!!

తెల్ల మచ్చలను ఆయుర్వేదిక్ మందు ద్వారా తగ్గించును. 'స్వేత యోచన్' తెల్ల మచ్చలను రూపుమాపి, చర్మ రంగును తెచ్చును. 1 పాయిల్ మందు ఉచితంగా ఇవ్వబడును.

వ్రాయండి :

Raj Vaid P. Dayaljee (WP)
P O Katri Sarai (GAYA)

జుట్టు నల్లబడుటకు హెయిర్ డై అవసరం లేదు.

సెంటు కలిపిన ఆయుర్వేదిక్ కేశ కల్యాణ్ హైర్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లబర్చును. సునిసితంగా పనిచేసేవారికి ఇది వరప్రసాదం. ఒక ఫాయిల్ రు. 15/-, 3 పాయిల్స్ (ఒక కోర్సు) రు. 40/-

Santhi Chikitsa Kendra (A)
P.O. Katrisarai [GAYA]

వ్యక్తిగత రోగములు

వ్యక్తిగతమైన రహస్య రోగములను స్పష్టంగా ఇంగ్లీషులో మాకు వ్రాయండి. శక్తివంతమైన మా మందులు నయం చేయగలవు.

Necessary Treatment Rs 160/-
Specil Treatment Rs. 240/-

RajVaid P. Dayaljee. (PO)
P O. Katrisarai (GAYA).

అతన్ని చూసి అతని మాటలు విన్నాక అతనిపై ఒక విధమైన నమ్మకం కలిగింది; అప్పుడున్న ఆ స్థితిలో తమగోడు విని తోడుగా వచ్చే మనిషి ఎంతైనా అవసరమనిపించిందామెకు.

"మేం కాలేజీలో చదువుకుంటున్నాం తాతా. ఈ రోజు మా కాలేజీలో ఒక వుత్సవముంది. అక్కడ ఆలశ్యమైపోయింది ఎవడో అటోవెధవ మమ్మల్ని మోసం చేసి ఈ దారి పట్టించాడు. అంటూ జరిగిన సంగతి చెప్పి వాసంతి విషయం చెప్పాలా వద్దా అనే సంశయంలో ఆగింది.

'ఆ మాత్రమైనా ఆలోచనా ధైర్యం వుండబట్టి మీరన్నా బయటపడ్డారమ్మా. మాకాన్రోజులు దాపరించాయి. నీతీజాతీ లేనోళ్ళం దరూ దేశంలో పెరిగిపోతున్నారు పాపంలా. ఆడకూతుళ్ళు పేణ మానాల్తో బతకడం కష్టమైపోతుంది' అని ఒకక్షణమాగి,

'మీలాంటోళ్ళు నడవడానికైతే వూరుదూరమేతల్లీ—ఏ బస్సో లారీయో వూళ్ళొకెళ్ళేదొస్తే ఎక్కిస్తాను. అందాకా ఆగండి అందాకా నేను మీకు సాయముంటాను" అన్నాడు.

బతుకు జీవుడా అంటూ వూపిరి పీల్చుకున్నారు ముగ్గురూ.

"నువ్వుండే దెక్కడ తాతా. వూళ్ళో కాదా" అడిగింది హైమ.

'కాదమ్మా అల్లవేటి అవే మా పాకలు.' అన్నాడు. రోడ్డుకి ఎడంవైపు కాస్త దూరంలో వున్న పాకల్ని చూపిస్తూ

అటువైపు చూశారు ముగ్గురూ.

ఆ మసగ చీకట్లో గొప్పవాళ్ళు తిని విసిరేసిన పకోడి పొట్లాల ఆకుల్లా చిందరవందరగా కొన్ని పాకలున్నాయక్కడ.

'నీ పేరేంటి తాతా—నువ్విక్కడేం చేస్తుంటవ్' అడిగింది సమీర.

'నన్ను వీరయ్య అంటారమ్మా ఏం చేస్తాను ? ముసిలోడినై పోయాను. పూర్వం రోజుల్లో వ్యవసాయప్పనులున్నప్పుడు కూలి చేసుకునే వోడ్ని. ఒంట్లో బలం సన్నగిల్లిపోయింది, ఏవో నాలుగు కోళ్ళనీ రెండు మేకల్ని పెట్టుకొని బతుకెళ్ళమారుస్తున్నాను. బుట్టలల్లడం వచ్చు. అదే బతుకుదారి అన్నాడు.

అమాయకమైన అతని ముఖంలోకి పరిశీలనగా చూసింది సమీర. రాక్షసత్వం ప్రబలిపోతున్న యీ రోజుల్లో కూడా యింతటి అమాయకులూ, తోటి మనిషిని ఆపదలో ఆదుకునే సాధు స్వభావులు వున్నారా అన్పించింది.

మంచి మానవత్వం వెలివేయబడుతున్నట్లే వీరి యిళ్ళు కూడా పట్నానికి దూరంగా విసిరి వేయబడ్డాయి. దేశానికి స్వతంత్రమొచ్చిన ఇన్నేళ్ళ తర్వాతకూడా దారిద్ర్యరేఖకు అడుగున ఎన్నో జీవితాలింకా వున్నాయంటే అది విచారించదగ్గ విషయమే అన్పించిందామెకు.

★ ★ ★

4

సమయం రాత్రి పదకొండు.

మేడమీద వీధివైపునున్న బాల్కానీలో నైట్‌గౌన్లో పచార్లు చేస్తున్నారు వెంకటేశ్వరరావు గారు.

'మాధురీతో పాటుతనూకాలేజీ ఫంక్షన్ వెళ్ళి ఉంటే బావుండేది' అనుకున్నాడాయన. యిరవై రెండోసారి తనలో తనే.

"వెధవది క్లబ్బు మీటింగొకటి అడ్డుతగలక పోతే వెళ్ళి ఉండే వాడిని. అయినా ఎంత కాలేజీ ఫంక్షనైనా మరీయింత రాత్రివరకూ వుంటుందా ? అనుకున్నాడు. ఆ వెంటనే హాల్లోకి వెళ్ళి క్రేడిల్‌లోంచి టెలిఫోన్ ఎత్తి కాలేజీ నంబర్‌కి డయల్ చేశాడు. ఇది మొదటిసారి కాదు. నాలుగోసారి. అరగంటలో మూడు మార్లు చేశాడు. అవతల ఫోను రింగవుతున్నా ఎవరూ తీయటం లేదు

ఈ మారూ అంతే అయింది. చికాగ్గా చిందులు వేశాడాయన.

వచ్చిన వెంటనే కాలేజీకి వెళ్ళినా యీ పాటికి మాధురిని తీసుకొచ్చేసేవాడు.

క్లబ్బు నుండి వచ్చేసరికే పదయింది ఎంత రాత్రయినా వచ్చిన వెంటనే స్నానం చేయడం తనకలవాటు. తన స్నానం అయ్యేసర్కి రాకపోతుందా అని అనుకున్నాడు. పోనీ బస్సులుండ వనుకున్నా వెళ్ళేముందు ఖచ్చితంగా చెప్పనే చెప్పాడు. బస్సులు గురించి కూర్చోక ఎవరేనా ఒకరిద్దరు సాయముంటే ఆటోలో వచ్చెయ్యమ్మా అని.

మాధురి వచ్చాకనే కలిసి భోంచేద్దామనుకున్నాడు. గోడగడియారంలో పదకొండు కొట్టి అప్పుడే మూడు నిముషాలయ్యింది.

రెండు నిముషాలాగి, ఓ నిర్ణయానికొచ్చిన వాడై నైట్ గౌను విప్పి, ఫుల్ స్లీవ్స్ షర్టు, స్వెట్టర్ వేసుకొని స్కూటర్ తాళాలు చేతిలోనికి తీసుకుని బయల్దేరారు

★ ★ ★

5

సమయం రాత్రి పదకొండూ పది.

వెనుకనుండి ఏదో వాహనం వస్తున్న శబ్దమైతే వెనుదిరిగి ఆశగా చూశారు నలుగురూ.

దూరంనించి రెండు లైట్లు కాంతివంతమై తమవైపే దూసుకుని వస్తున్నాయి.

సమీరకు తాము ఆటోలో వున్నపుడు తమ వెంటే వచ్చిన మోటార్ సైకిల్ మనసులో మెదిలింది

అనవసరంగా అనుమానించింది. అతనెవరో తమవెంట వచ్చినా యీ పరిస్థితి ఎదురయ్యేది కాదేమో! వాసంతి పరిస్థితి తల్చుకునేసర్కి సమీర మనసంతా దిగులుతో బరువెక్కిపోయింది.

"బస్సో లారీయో వస్తుంది. నేనాపితా వుండండి" అన్నాడు వీరయ్య,

అప్పటికే అది దగ్గరకొచ్చేసింది.

కాస్త రోడ్డుమీదికి వెదురెళ్ళి చేతులూపి ఆపేడు వీరయ్య.

అది బస్సుకాదు ఉప్పుబస్తాలు తీసుకొస్తున్న లారీ.

"ఈ ముగ్గురాడ కూతుళ్ళనీ కాస్త వూళ్ళోకి దిగబెట్టండి బాబ్బాబూ" డ్రైవర్ని బతిమాలేడు వీరయ్య.

వచ్చే సమాధానం విని తర్వాత తను మాట్లాడాలనుకుంది సమీర. రోడ్డు ప్రక్కనే నిలబడి చూస్తున్నారు ముగ్గురూ.



మేలిముసుగులో సరస్వతి

ఇవాళ నా యింట్లో సరికొత్త దృశ్యం
మేలి ముసుగులో సరస్వతి కూచున్నట్టు ;
నమస్కరిస్తున్న ఆ శిరస్సుపై నేను
నా హృదయాన్ని అక్షింతలుగా చల్లుతున్నట్టు.
సరస్వతికి ఆశీస్సులా ?
ఔను సరస్వతి చిరంజీవి.
అందుకే నా ఆశీస్సులు.
అనవసర స్తుతి చిరంజీవికి మృతి.
వేదంలో పలికిన సరస్వతి
వెర్రిబాగుల్ది ; - కాకుంటే
పసివాళ్ళ బోసి పలుకుల్లో
పల్లెటూళ్ళ యాస చెణుకుల్లో
పక పక నవ్వుతుందా ?
వాగ్గైనా వాక్కైనా
జలమైనా స్వరమైనా
అదృశ్యంగా వున్నా ఆర్భాటంగా వున్నా
ఆకృతికీ ఆకృతికీ ప్రతీక సరస్వతి.

— డా॥ సి. నారాయణరెడ్డి

చైతన్యదీపాలు

డ్రైవరూ క్లీనరూ కాక మరొకరెవరో కూడ ముందుసీట్లో కూర్చున్నారు. ముగ్గురాడపిల్లలనే మాట వినపడ్డంతోనే అట్నుంచి డ్రైవరూ యిట్నుంచి క్లీనరూ బుర్రలు బయటకుపెట్టి రోడ్డుమీద నిల్చున్న వారివంక చూశారు.

"ఏంటికత?" అన్నాడు డ్రైవరు. అంత చీకట్లోనూ అతని గారపళ్ళ వెనుకనున్న వెకిలినవ్వు స్పష్టంగానే కన్పించింది సమీరకు.

ఛ నేరకపోయి ఆపేం అనుకుంది. అసలు యీ మగజాతంతా యింతే కాబోలు ! ఆడది ఏ స్థితిలో ఎలా కన్పించినా వారూహించేది మాత్రం ఒక్కటే. వాళ్ళ ఆలోచనా రీతిలో మాత్రం మార్పురాదు కాబోలు !

"కాలేజీలో చదువుతున్న ఆడపిల్లలు ఏదో ఆపదొచ్చి ..." వీరయ్య ఏదో చెబుతున్నాడు.

"ఆడపిల్లలంటున్నావ్. రోజులసలే బాగోలేవు. ఏ పోలీసాడి కంటన్నా పడితే లేనిపోని చికాకులు" అంటున్నాడు డ్రైవరు.

తాము చాల అసహ్యకరమైన పరిస్థితులో యిరుక్కుపోయినట్టు యిబ్బందిగా కదిలారు స్నేహితురాళ్ళు ముగ్గురూ. ఈ రోజుల్లో ఇల్లు కదిలిన ఆడపిల్లఎన్ని సమస్యల్ని ఎదుర్కొంటోందో వూహించసాగేరు.

ఇంతజరిగేక, ఒకవేళ వాళ్ళందుకుఅంగీకరించినా తాము ఎక్కాలా వద్దా అన్నదే సమస్యగా నిలిచింది. ప్రభుత్వ బస్సుల్నే ఆపేసి దోచుకుంటూంటే ఏమీ చేయలేని రక్షకదళం అర్ధరాత్రి లారీల్లో వెళ్ళే ఆడపిల్లలపై ఏదైనా అత్యాచారం జరిగితే రక్షిస్తారని నమ్మకమేముంది ?

'ఇంతకీ ఎక్కడకెళ్ళాలండీ' అంటూ డోర్‌తీసుకుని దిగివచ్చాడు క్లీనర్ కుర్రాడు. నిండా పాతికేళ్ళుండవ్ ఆ కుర్రాడికి. అమితాబ్ బచన్ టైపు క్రాపూ, మోహన్‌బాబులాంటి డ్రస్సూ— చేతిలో చార్మినార్ సిగరెట్టూ.

ఎక్కడికెళ్ళాలో చెప్పింది సమీర.

ముగ్గురి ముఖాల్లోకీ పరీక్షగా చూశాడు వాడు.

మాధుర్ని చూడగానే చటుక్కున ముఖంలోని రంగుల్నీ ఫీలింగుల్నీ మార్చి;

'మీరు వెంకటేశ్వర్రావుగారి అమ్మాయిగారు కదండీ" అన్నాడు. అతడికెలా తెలుసునోనని ఆశ్చర్యంగా చూసింది మాధురి.

"నాన్నగారు నీకుతెల్సా" అడిగింది.

బలేవోరే తెలీకేం పనిమీద నాలుగైదుసార్లు మీ యింటికూడ వచ్చాను' అన్నాడు.

అతనిముఖంలోకి చూసింది మాధురి. ఎప్పుడో చూసినట్లే అన్పించింది.

'ఇంతకీ యీ యేలప్పుడు...ఇక్కడ...' నసిగేడు—

'అదో పెద్దకథలే' అంది సమీర కల్పించుకుని.

"ఎక్కండమ్మా మీకేటి ఇంటికాడ బద్రంగా దింపుతాం" అని 'ఓరె అప్పల్రాజా నువ్వు దిగి బేక్‌నెక్కు. అమ్మాయిగోర్లు మనకి తెల్సినాళ్ళే' అంటూ డ్రైవర్ దగ్గరకు వెళ్ళాడు.

సమీరతోపాటు ముగ్గురూ బ్రతుకుజీవుడా అన్నట్లు. వూపిరి పీల్చుకున్నారు.

లారీలో ఎక్కడం ముగ్గురికీ అదే ప్రథమం. డ్రైవర్ ప్రక్కన సర్దుకుని కూర్చున్నారు. క్లీనర్ వెనకనెక్కాడు.

'మరి నేనుంటానమ్మా జాగర్తగెళ్ళండి' అన్నాడు వీరయ్య.

ఆత్రుతలో ఆలోచనలో అతగాడి గురించే మర్చిపోయారు.

'అలాగేతాతా. పాపం నీకు శ్రమకలిగించేం. నువ్వు చేసిన సాయ మాత్రం మర్చిపోలేం. ఎప్పుడేనా మీ యింటికొస్తాంలే' అంది సమీర.

ఈమాటలంటున్నపుడు ఆమె కళ్ళలో తడి తళుక్కుమెరిసింది.

'అలాగేలేమ్మా' అంటూ అడుగు వెనక్కువేశాడు వీరయ్య.

ఆ క్షణంలో ఏ మానవత్వపు మమతానుబంధానికో దూరమౌతూన్నట్లనిపించిందామెకు.

లారీ కదిలింది.

★ ★ ★

6

సమయం రాత్రి పదకొండూ యిరవై.

ఠామ్మని పెద్దశబ్దం అవడంతో ఉలిక్కిపడి లేచింది వర్ధనమ్మగారు. లైటువేసి చుట్టూ చూసింది. వంటింట్లో ఏదో అలికిడి విన్పించి అటువైపు నడిచి, ద్వారంలోంచే కిటికీవంక చూసింది.

నల్లపిల్లి !

లైటువేసి, మూతలన్నీ సరిచూసి మంచినీళ్ళు తాగి ముందు గదిలోకి వచ్చింది.

హైమ మంచం ఖాళీగావుంది.

వాచీ చేసేశబ్దం తప్ప ఎక్కడా ఏ శబ్దమూ లేదు.

'ఏమైపోయిందీ పిల్ల ?' అనుకుంటూ కిటికీలోంచి వీధిలోకి దృష్టి సారించింది.

ప్రక్కవీదంతా నిర్మానుష్యంగా ఉంది, వీధిలో కాబోలు ఓ కుక్క ఘోరంగా అరుస్తోంది

వర్ధనమ్మగారి గుండెలు భయంతో దడదడ లాడేయి.

ఆమె మనసు పరిపరి విధాల పోవనారంభించింది. కాలేజీ ఫంక్షన్ కాబట్టి కాస్త లేటవుతుందని ముందుగానే చెప్పింది హైమ. నాగురించి నువ్వేం ఆత్రుత పడకు. హాయిగా భోజనం చేసి పడుకో. అని అభయాస్త మిచ్చింది. అయితే యింత రాత్రయ్యేక ఒక్కతే ధైర్యం చేసి రాదనితెల్సు





చైతన్యదీపాలు

కానీ యింతవరకూ ఎక్కడ వుండి వుంటుందో ఆమెకు అంతుచిక్కటం లేదు.

లైటార్పి మళ్ళీ మంచం మీద మేను వాల్చిందామె

ఆమెకళ్ళు మూతలు పడ్డం లేదు మనసు చుట్టూ ఏవేవో ఆలోచనలు ముసురుకో సాగాయి.

తన జీవితంలో మిగిలివున్న ఒకేఒక్క ఆశ హైమ. హైమ తప్ప తనకెవ్వరూ లేరు.

ఆ రోజుల్లో ఎనిమిదేళ్లకే తను పెళ్ళి పీటలమీద కూర్చుంది కొత్తబట్టలూ, భాజాభజంత్రీల సంబరమేగాని పెళ్ళంటే ఏమిటో దాని వెనుకనున్న పవిత్రత ఏమిటో, భర్తంటే ఎవరో అతనితోనే తన జీవితాన్నెలా పెనవేయాలో తెలియని అమాయకపు రోజులు! మనసులు వికసించకుండానే, భావాల పరిమళాలు వెదజల్లుకోకుండానే పసిమొగ్గ ప్రాయంలోనే మూర్ఖపు ఆచారాలకూ ఆశయాలకూ మూఢ నమ్మకాలకూ బలైపోయేరోజులు ! పెళ్ళయ్యాక అయిదేళ్ళు చదువులో, పనిపాటలతో యింట్లో ఏం గడిపిందో అంతే— పదమూడో యేటో కాపురానికెళ్ళింది యేడాది తిరక్కుండా సంతానం. జీవితంలో యింకా ఏ మధురానుభూతులూ ప్రోది చేసుకోకుండానే తల్లిగా మారటం, భర్తను పోగొట్టుకోడం...దేనికి సంతోషించాలో, దేనికి విచారించాలో తెలియని వయసుకే జీవితంలోని చరమాంకం ప్రారంభమైంది. స్త్రీ జీవితమెంత వున్నా భర్త ఉన్నంత వరకే ఆమెకు మంచి రోజులు మంగళకరమైన రోజులు. ఇటువంటి ఎన్నో నిజాలు రాన్రాను తెలియవచ్చాయి.

స్త్రీ జాతికి అన్యాయం జరుగుతుందనే ఆలోచన ఎక్కడో ఏ మనసు మారుమూలనో తళుక్కుమందారోజుల్లోనే. స్త్రీ తన సమస్యలకు తానే పరిష్కార మార్గాలను సూచించుకోలేని అమాయక, అసహాయ స్థితిలో ఎందుకుండిపోయిందో అర్థమయ్యేది కాదు.

సహగమనమనే అప్పటికి పూర్వమున్న దురాచారాన్ని ఏ సంఘ సంస్కర్తలో పూనుకుని రూపుమాపే వరకూ ఏ స్త్రీ అందుకు వ్యతిరేకించకపోడం ఆశ్చర్యమనిపిస్తుం దెప్పటికీ.

తండ్రి పోయేనాటికి హైమ మూడేళ్ళ పిల్ల.

మరో అయిదేళ్ళు జీవితం దుర్భరంగానే గడిచిపోయింది.

కాల్రక్రమేణా ఆయిన వాళ్ళందరూ అన్నివిధాలా దూరమయ్యారు. అటువంటి స్థితిలో ఆయన ద్వారా సంక్రమించిన ఆ కాసింత ఆస్తే తన జీవితానికి ఆధారభూతమైంది.

పెరటితోటలో కాసిన్ని కూరగాయలూ, పొలం మీదొచ్చే గింజలూ ఎంత పొదుపుగా జీవితాన్ని వెళ్ళమార్చగలదో అంత పొదుపుగానూ ఖర్చు పెట్టింది. 'పిసినారి' అన్నారంతా. అయినా తను ఖాతరు చెయ్యలేదు. ఒంటరి స్త్రీని చూస్తే ఏదోలా అనేవారేగాని పెట్టేవారెవరు ?

తనకున్న ఆశయాలల్లో ఒక్కగానొక్క కూతుర్ని అపురూపంగా పెంచుకోవాలి. పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించాలి. తను పొందని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలని జీవితంలో ఆమెకు కల్పించాలి. ఆమె ఇష్టాను సారమే పెళ్ళిచేయాలి.

ఆ దైవం కల్పించిన సృష్టిబాధ్యత, మాతృత్వం విషయాలలో తప్ప స్త్రీ పురుషులిద్దరూ సమానమేననే స్థితికి తెచ్చేలా ఆమెను తయారుచెయ్యాలి.

ఆ ఆశయసిద్ధి కోసం తనెన్నిటినైనా త్యాగం చెయ్యకతప్పదు. ఆ ధ్యేయంతోనే యిన్నాళ్ళూ రోజులు గడువుకుని వచ్చింది.

తన ఆశయాలకు తగ్గట్టుగానే హైమ పెరుగుతోంది. చిన్న వయస్సునుండే ఇంటి పరిస్థితులను ఆకళింపు చేసుకుంది, చదువుపై శ్రద్ధ చూపిస్తూనే వచ్చింది. ఇంతవరకూ అన్నిటా ఫస్టులే. గవర్నమెంటు స్కాలర్‌షిప్‌తోనే కాలేజీ చదువు గడిపేస్తోంది. ఈ సంవత్సరం గడిచిపోతే ఆపైన ఉద్యోగమో, చదువో, పెళ్ళో.

తన భవిష్యత్తును తాను తీర్చిదిద్దుకోలేని తెలివితక్కువదేంకాదు హైమ.

సంతృప్తిగా వర్ధనమ్మగారి కళ్ళు మూతలుపడ్డాయి.

ఆమెకు తెలియకుండానే నెమ్మదిగా నిద్రలోకి జారిపోయింది.

★ ★ ★

7

లారీ ఆగేసరికి ఎదురుగ్గా స్కూటర్ కూడా వచ్చి ఆగింది, ఆ స్కూటర్ వెంకటేశ్వరరావు గారిది.

లారీలోంచి దిగుతున్న ముగ్గురమ్మాయిల్ని చూసి ఆయన ఆశ్చర్యపోయారు మొదట.

'ఏమ్మా మాధురీ మీరేనా ?...ఏమిటిలా లారీలో......ఫోన్‌చేస్తే వచ్చేవాడినిగా! అన్నారాయన.

'ముందు లోపలికి పదండి డాడీ వివరంగా చెబుతానుగా' అంది మాధురి.

'నీకెలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలియటం లేదు సింహాచలం. నీ మేలు మర్చిపోలేం' అంది సమీర సింహాచలంతో.

'బలేవారమ్మా ఇదో సాయమా ఏటి ?' అంటూ చేతులు నలుపుకుంటూ వెంకటేశ్వరరావు దగ్గరకొచ్చి

'వస్తామండయ్యాగోరూ' అన్నాడు.

'ఎవరూ ? సింహాచలమా. మంచిదయ్యా' అన్నారాయన. ఏం జరిగిందో తెల్సుకోకుండా మాట్లాడం యిష్టంలేక.

చైతన్యదీపాలు

లోపలికెళ్ళాక, గబగబా బాత్రూంలోకెళ్ళి. చన్నీళ్ళతో కాస్త ముఖం కడుక్కుని హార్లిక్స్‌కలిపి నాలుగు కప్పులలో పోసి డ్రాయింగ్‌రూం లోకి తెచ్చింది మాధురి.

అప్పటికే ముగ్గురూ ఆలోచనల్లో మునిగి వున్నారు.

సమీరకు. హైమకూ చెరో కప్పూ అందించి, 'తీస్కోండి డాడీ' అంటూ ట్రేని టీపాయ్ మీదుంచి తండ్రి ప్రక్కనే సోఫాలో కూర్చోంది.

ఒక్క క్షణం నిశ్శబ్దం తాండవించింది వారిమధ్య.

వెంకటేశ్వరరావుగారు మాధురివంక చూశారు.

అతని గుండె బరువెక్కింది.

కళ్ళలో ఆపుకోలేని ఉద్విగ్నత.

మాధురిని దగ్గరకు తీసుకుని తలనిమురుతూ 'ఏమైనా నే అదృష్టవంతుడిని. నా మాధురీ మళ్ళీ నా కళ్ళముందు కొచ్చింది' అన్నారు.

జరిగిన విషయమంతా సమీర వివరించినట్టు గ్రహించింది మాధురి. ఒక్క క్షణం అలానే ఉండిపోయింది.

'మేమెలాగో అదృష్టవశాత్తు బయటపడ్డాం. ఇప్పుడు మనం వాసంతి గురించి ఆలోచించాలి డాడీ అంది మాధురి.

అలాగేనమ్మా ముందు వాళ్ళింట్లో యీ విషయాన్ని తెలియపరుద్దాం. ఇంతకీ వాళ్ళ నాన్నగారు.. ...!

''వాసంతికి అమ్మంది కాని, నాన్నలేరు డాడీ. వాళ్ళన్నా వదినల దగ్గరుండి చదువుకుంటోంది. వాళ్ళకి సంగతి ఎలా చెప్పాలో అర్థం కాకుండా వుంది ''

అంతవరకూ మౌనంగా కూర్చున్న సమీర ఒక్కమారు లేచి, ''సార్, నేనోసారి మీ ఫోను వాడొచ్చా'' అంది.

'మాట్లాడమ్మా' అని కాస్సేపాగి,

''పోలీసులకీ విషయం తెలియజేయడం మన విధి అలాగే వాళ్ళన్నయ్యకు కూడ.'' అని సమీరవంక చూశారాయన ఆమె ఈయనమాటలేవీ విన్పించుకోలేదు.

రెండంగల్లో టెలిఫోన్ దగ్గరకు నడిచి, అక్కడున్న టెలిఫోన్ డైరెక్టరీని చేతిలోనికి తీసుకుని చకచకా పేజీలను తిరగేసింది.

ఒకపేజీలో చటుక్కున ఆగి, చూపుడువేలితో మొదటికాలంలో మీదినుండి వ్రేలు క్రిందికి జరుపుతూ కళ్ళను చకచకా అందరి పేర్ల మీదుగా పరుగెత్తించింది సమీర.

ఆమెవంకే ఆత్రుతగా చూస్తున్నారు ముగ్గురూ.

తను వెదుకుతూన్న నెంబరు దొరకడంతో ఆత్రుతగా డయల్ చేసింది సమీర.

''హలో. ఈజిట్ డిస్ట్రిక్ట్ కలెక్టర్స్ రెసిడెన్స్ ?''

''......... ... ..''

ఈమారు ముగ్గురూ ఆశ్చర్యంగా చూశారు.

''నేనొకసారి వారితో పర్సనల్‌గ మాట్లాడాలి అర్జంట్. కాస్త అందిస్తారా''

''..................''

''నాపేరు సమీర. యీవెనింగ్ వాంటొచ్చిన కాలేజీకి స్టూడెంట్స్ యూనియన్ సెక్రటరీని. అర్జంటుగా వారితో మాట్లాడాలి. ప్లీజ్''

అవతల వ్యక్తి రిసీవర్ ప్రక్కనపెట్టి వెళ్ళడంతో కాస్త సంతృప్తిగా నిట్టూర్చింది సమీర.

''ఎవరమ్మా. నువ్వు ఫోన్‌చేసేది పోలీస్‌స్టేషన్‌కి కాదూ'' ఆశ్చర్యంగా అడిగేరు వెంకటేశ్వరరావుగారు.

'చెబుతాగా' అన్నట్లు కళ్లతోనూ, చేతులతోనూ సంజ్ఞ చేసింది సమీర.

మాధురి, హైమ ఆశ్చర్యంగా ఆమెవంకే చూస్తున్నారు. అవతలి వ్యక్తి పలికినట్లే అటెన్షన్‌లోకి వచ్చినట్లు కూర్చుంది సమీర.

''ఎక్స్‌క్యూజ్ మీ మేడమ్. నేను సమీరని. కాలేజీఫంక్షన్ అయ్యాక మేం ఇంటికొస్తూంటే ఓ జరక్కూడని సంఘటన జరిగిపోయింది. దానికి మీ సహాయం అర్జంటుగా కావాలి'' అంటూ అతిక్లుప్తంగా అసలు విషయాన్ని చెప్పింది.

అంతటి ఆతృతలోనూ, ఆమె మాటల తీరూ, ఆమె అభ్యర్థనా, తెలివి చాకచక్యం చూసి ముగ్గురూ ఆశ్చర్యపోయారు

సమీర యింకా ఏదో మాట్లాడింది

పోలీస్ స్టేషన్‌కే సరాసరి ఎందుకు తెలియచేయలేదో, చెబుతూ సాటి స్త్రీగా ఆమె సహాయాన్ని అర్థించింది.

పదినిముషాలు మాట్లాడేక, ఫోన్ దించేసి వచ్చి తలపట్టుకుని కూర్చుంది.

'ఏమన్నారమ్మా' అడిగారు వెంకటేశ్వరరావుగారు.

'కొంచెం సేపట్లో తెలుస్తుంది' అంటూ వాచీవంక చూసుకుని సోఫాలో వెనక్కి వాలింది.

సరిగ్గా ఐదు నిముషాలు గడిచాయి.

ఫోను రింగయింది.

ఒక్క అంగలో పరుగెత్తుకెళ్ళి రిసీవర్ని చేతిలోకి తీసుకుంది.

'హలో...అవును... నేనే సమీరనే మాట్లాడుతున్నా'

'... . . ..'

''అవును, మేమిక్కడే వుంటాం. గురజాడ కాలనీ మూడో నెంబర్ లేన్‌లో ఆకుపచ్చమేడ......డాక్టర్ వెంకటేశ్వరరావు గారిల్లు''

''... ... ...''

ఫోను పెట్టేసి వచ్చి కూర్చుంది సమీర.

డాక్టర్ వెంకటేశ్వరరావు సర్జరీలో అందెవేసిన చెయ్యి. మట్టిబొమ్మలకు దుస్తులేసినంత అవలీలగా మనుషుల అవయవాలు కోసి అతికించి అమర్చగల నైపుణ్యముందాయనలో.

కానీ యిప్పుడెదురైన యీ పరిస్థితి ఆయనకు అయోమయంగా తోచింది. ఆపరేషన్ థియేటర్లో బల్లమీదున్న రోగి తాలూకు వ్యక్తులు బయట చలి రాత్రిపడే ఆవేదన, ఆత్రతఅతని గుండెల్లో ఒక్కసారి జొరబడినట్లయింది·

''సారీ సార్. మీ సలహా తీసుకోకుండానే మొదటి స్టెప్‌వేశాను. ఫలితం బాగుంటుందనే నమ్మకం కలుగుతోంది. మామూలుగా మనంతట మనం పోలీస్ రిపోర్టు ఇవ్వడం కన్నా కలెక్టరుగారికి చెప్పి, వారిద్వారా యాక్షన్ తీసుకుని దర్యాప్తు జరిపిస్తే బావుంటుందనిపించింది.అదృష్టవశాత్తూ కలెక్టరుగారి పరిచయం ఈ రోజే జరిగింది. ఉన్నది కొద్దిపాటి పరిచయమే అయినా ఆమె నన్ను బాగా లైక్ చేసింది. ఆ పరిచయాన్ని మరోలా ఉపయోగించుకోడం తప్పయినా, తప్పలేదు. అందుకే అలా చేశాను. ఆమె పోలీస్ సూపర్నెంట్‌తో మాట్లాడిపంపిస్తామన్నారు. కాస్సేపట్లో పోలీస్ ఇక్కడకు వచ్చి కేసు దర్యాప్తుకు కావల్సిన వివరాలు తెల్సుకుంటారు. అందాకా మేమిక్కడ ఉండాలి'' అంది సమీర.

''బావుందమ్మా. నువ్వు తీసుకున్న నిర్ణయంలో ముందుచూపుంది. చూద్దాం, ఏమవుతుందో'' అన్నారు వెంకటేశ్వరరావుగారు

మౌనంగా కూర్చున్న సమీర మనసులో ఎన్నో ఆలోచనలు మొదలయ్యాయి.

★ ★ ★

8

''ఏమంటే అనండిగానీ నాకీ పిల్లవ్యవహారమేం నచ్చటంలేదు'' అంది రాజ్యం.

శ్రీనివాసులేం మాట్లాడలేదు.

అసలే మనసంతా ఆందోళనగా వుంది. ఆక్షణాన ఏమన్నా అది ఎదుటి మనిషి గుండెలోకి గురిపెట్టిన బాణమే అవుతుంది.

మొదట్లో లేదుగానీ యిప్పుడిప్పుడే వాసంతిపట్ల రాజ్యం ప్రవర్తన మారుతూండడం శ్రీనివాసులు గమనించాడు.

తండ్రి పోయేనాటికి వాసంతికి పన్నెండేళ్ళు. పరికిణి జాకెట్టూ వేసుకునేది. తనింటికొచ్చాకనే పెద్దదైంది.

పల్లెటూళ్ళో వున్న పాతకొంపను కనిపెట్టుకుని తల్లి అక్కడే ఉండిపోయినప్పుడూ, పదో తరగతి పాసైన చెల్లెలు అక్కడ ఎందుకూ పనికిరాకుండా ఉండిపోడం యిష్టంలేక తమదగ్గరకు తీసుకొచ్చి కాలేజీలో చేర్పించాడు. రాజ్యంకూడ వాసంతిని ఒక చెల్లెలులాగే చూసేదిగాని మరోలా ఉండేదికాదు. రాన్రాను పిల్లలుపుట్టి, వారితో విసుగుకలిగినప్పుడు మాత్రం వాసంతికేవో పన్లు పురమాయించేది.

వాసంతి చదువు ఖర్చంతా తల్లే పంపేది. అయినాసరే రాజ్యంకి వాసంతిని డిగ్రీ చదివిరిచ్చడం సుతరామూ యిష్టంలేదు. చదువు ఎక్కువౌతున్న కొద్దీ పెళ్ళిసంబంధాలు దొరకడం కష్టమైపోతుందని ఆమె వాదన. ఏమైనా చదువుకుంటాననే వాళ్ళని మాన్పించడమెలా ?

ఈ ఏడాదిగడిస్తే డిగ్రీ వస్తుంది. దాని కాళ్ళమీద అది నిలిచేందుకు కనీసార్హత వుంటుంది. అనుకున్నాడతను. ఏమైనా యింట్లో బేదాభిప్రాయాలు రావడం తనకిష్టంలేదు. చదువయ్యాక వాసంతిని అమ్మదగ్గరికే పంపెయ్యాలి అని నిశ్చయించుకున్నాడు శ్రీనివాసులు. ఆవులిస్తూ వాచీవంక చూశాడు పదకొండూ నలభై.

★ ★ ★

9

ఇంటిముందు జీప్ ఆగిన శబ్దమైతే చటుక్కున లేచి బాల్కనీలోకి వెళ్ళి క్రిందికి చూసింది సమీర.

పోలీస్ జీపే. జీపులోంచి దిగిన యిద్దరు పోలీసాఫీసర్లూ కొద్దిక్షణాల్లో మేడమీదికి వచ్చారు.

వాళ్లు కూర్చున్నాక, తను చెప్పదల్చుకున్నదంతా జరిగింది జరిగినట్లు, మనసులో ముందుగా రిహార్సల్ చేసుకున్న విధంగా వివరంగానే చెప్పింది.

సమీర చెప్పిన విషయాలన్నీ శ్రద్ధగా విని, నోట్ చేసుకోవలసిన పాయింట్స్ నోట్ చేసుకున్నారు యిన్స్‌పెక్టర్

ఒక్క క్షణం నిశ్శబ్దం తర్వాత అడిగాడు.

''కాలేజీ ఫంక్షన్ అయ్యేప్పటికి టైమెంతైందన్నారు ?

సరిగ్గా పది. నేను బయటకొస్తూ వాచీ చూసుకున్నాను!''





చైతన్యదీపాలు

'మీరెక్కిన ఆటో స్టాండులోనే వుందా'

'ఆటో స్టాండు మా కాలేజీ మెయిన్ గేట్‌కి కాస్త దూరంలో వుంది సార్. మాకు స్టాండ్‌లో ఆటోలు కన్పించలేదు. అయినా మేం గేటు దగ్గరకొచ్చేసరిక్కి రెండు ఖాళీ ఆటోలు ఎదురొచ్చాయి ముందు వచ్చిన ఆటోనే మేం ఎక్కేం.''

'వాసంతి ఎలా వుంటుందో చెప్పగలరా ?

'రంగు కాస్త తక్కువే అయినా ముఖంలో లక్ష్మీకళ తాండవిస్తూంటుందంటారంతా. కాటుక కళ్ళు మనిషి రివటలా సన్నగా వుంటుంది.

''సుమారుగా హైట్ ఎంతుంటుందో ?''

''ఫైవ్ సిక్సండీ'' అంది సమీర చటుక్కున.

'అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలవూ'

'అది అంతే. నేనూ అదీ ఒకే హైటు ఇకపోతే ..... సాధారణంగా వాసంతి వాయిల్ చీరకడుతుంది కానీ ఈ రోజు పింక్ కలర్ కాశ్మీర్ చీర కట్టుకుంది ఫంక్షన్ కదా'

'వాసంతి ఫోటో ఏమైనా సంపాదించగలరా ?'

'వుంది ఇన్స్‌పెక్టర్' అంటూ లోపలికెళ్ళింది మాధురి

పరీక్షలకు ఫొటోలు కావాలంటే మేం ముగ్గురం కల్సి తీయించుకున్నాం. కార్డుసైజు. ఆ తర్వాత విడివిడి పాస్‌పోర్ట్సులను ప్రింట్ చేయించాం, ఆ నెగిటివ్‌లోంచి. ఆ కాపీ మాధురి దగ్గరుంది' అంది సమీర.

మాధురి తెచ్చిన ఫొటోలోని ముగ్గురునీ ఒకమారుచూసి తర్వాత సమీరనూ మాధురినీ చూసి,

''ఇందులోని వాసంతి ఫొటో నేను కట్‌చేసి తీసుకోవచ్చా. అది మా పరిశోధనకు ఉపయోగపడవచ్చు'' అన్నాడు ఇన్స్‌పెక్టర్.

'ఫొటోలో వాసంతిని మానుండి వేరుచేసినా, మానుండి వేరైపోయిన వాసంతిని మళ్ళీ మీరు మాతో కలుపుతారనే ఆశ వుంది ఇన్స్‌పెక్టర్. తీస్కోండి' అంది సమీర.

'తప్పకుండా వాసంతి మీలోకొస్తుంది. మా ప్రయత్నాలకు దయచేసి సహకరించండి' అని ఒక క్షణమాగి—

అన్నట్టు మీలో ఎవరైనా ఆ ఆటో డ్రైవర్ని గుర్తుపట్టగలరా అన్నాడు.

ముఖాలు చూసుకున్నారు ముగ్గురూ.

'ఆ సమయంలో అంత స్పష్టంగా చూడ్డానికి వీల్లేకపోయింది. సార్ అయినప్పటికీ ప్రయత్నిస్తే...' ఆమె మాట పూర్తికాలేదు,

'పోనీ ఆ ఆటో నెంబరేదరికైనా గుర్తుందా?'

చటుక్కున స్ఫురణకొచ్చింది సమీరకు. ఆమెకళ్ళు ఆనందంతో చేపపిల్లల్లా మెరిశాయి.

'గుర్తుందిసార్. నెంబరు ముందున్న అక్షరాలు ఏమోగాని ఆ నెంబరు మాత్రం 22462 అంటే టూ టూ ఫోర్ సిక్స్ టూ.

'మీ ముందునే ఎంతోసేపు కూర్చున్న డ్రైవర్ని గుర్తుంచుకోలేని మీరు యింత కరెక్టుగా నెంబర్నెలా చెప్పగలుగుతున్నారో చెబుతారా.

'చెప్తానుసార్. మేం కాలేజీనుంచి బయటకొచ్చేసరిక్కి పదిదాటి కొన్నినిముషాలైంది. లాస్ట్‌ట్రిప్‌బస్‌కూడ అప్పటికి వెళ్ళిపోయి వుంటుందని నిర్ధారించుకున్నాక మేం నలుగురం ఆటోలోనే వెళ్ళాలనుకున్నాం. ఆదే వుద్దేశంలో కాస్త దూరంలోవున్న ఆటోస్టాండ్‌వైపు చూస్తే స్టాండులో ఆటోలేవీ కన్పించలేదు. కానీ అప్పటికే మాదగ్గరకు రెండు

ఆటోలు వచ్చాయి. అనుకోకుండా మొదటి ఆటో నెంబరు నా కళ్ళబడింది, అదే నేనిప్పుడు చెప్పిన నెంబరు. ఆ నెంబరు నన్నెక్కువ ఆకర్షించడంతో ఆ బండినే పిలిచి బేరమాడేము. వున్న నలుగుర్లోనూ మాయిల్లే అందరి యిళ్ళకంటె దూరం.

అంచేత మా కాలనీకే వెళ్ళాలన్నాను. మీటర్ మీదయితే అయిదు రూపాయలకన్నా ఎక్కువ అవదు. కానీ పగలే మీటర్‌మీద రూపాయో రెండో యిస్తేగాని రారు మన ఆటోవాళ్ళు. ఆ సంగతి మీక్కూతెల్సు. కొన్నిచోట్ల పోలీసులుండి పేరడిగి నోట్‌చేసుకుని మీటర్ ప్రకారమే డబ్బులిమ్మని పంపిస్తారు. మిగతాచోట్లలో ఆటోవాళ్ళ ఆశకు అంతుండదు. ఏమైనా అది రాత్రి. పైగా బస్సుకూడ వుండవిట్లైము. అంచేతే ఎంతకైనా సిద్ధపడే వున్నాం.

కానీ మీటర్‌మీద ఎంతోకొంత యిమ్మని వాడనేసరికి ఆశ్చర్య పోయాం. దేశంలో న్యాయం లేకపోలేదనిపించింది. కాకపోయినా కొన్ని వేళల్లో ఆటోలు సగంధరకో లేక మనిషికో రూపాయిచొప్పున యిస్తేనో వస్తుంటారు. అది వాళ్ళు యింటికిపోయే టైం.

ఏమైతేనేం సరేనని ఎక్కేశాం.

'మీకు తెల్సోలేదో నలుగురు వెళ్ళకూడదు ఒక ఆటోలో'.

'తెల్సు. కానీ ఆ సమయం అలాంటిది. పైగా అందరం ఆడ పిల్లలం.'

'పోనీండి. ఇంతకీ ఆ ఆటోనెంబరంతన్నారు'

నోట్‌చేసుకున్నా మళ్ళీ కన్‌ఫర్మ్ చేసుకుందకి అతను అడుగుతున్నాడని గ్రహించింది సమీర.

"మళ్ళీ ఆదేనెంబరు చెప్పి, మీ ప్రశ్నకింకా సమాధానం చెప్ప లేదుగదూ. ఆనెంబరు నన్నాకర్షించడానికీ, నేనది అంతబాగా గుర్తు పెట్టుకోడానికీ కారణం అది నా పుట్టినరోజు తేదీ కావడం."

'అంటే స్పష్టంగా చెప్పండి'

'1962 ఏప్రిల్ 22వ తేదీన నేను పుట్టినట్లు రికార్డులో వుంది. అంకెల్లో చూస్తే 22–4–62 కదా?'

ఆమె తెలివితేటలకు అబ్బురపడ్డారంతా.

'ఓకే దెన్' ఆ మాత్రం వివరాలు ఖచ్చితంగాయియ్యగలిగితేచాలు. మీరు రేపొకసారి మా స్టేషన్‌కి రండి.' అని లేచి, వాసంతి యింటి అడ్రసును కూడ తెల్సుకుని నోట్‌చేసుకున్నాడు ఇన్స్‌పెక్టర్.

'థాంక్స్‌సార్. మీరు వెంటనే వెదికించే ప్రయత్నం చేయకపోతే వాసంతి చెయ్యి దాటిపోతుందేమోనన్న భయంగా వుంది' అంది సమీర.

'నోనో.. చూస్తారుగా. ఇది మాగ్రిస్టేట్ కేసండీ. పైగా కలెక్టరుగారు స్వయంగా చెప్పినకేసు మా స్వంత కేసులాంటింది· అందుకే చెప్పానుగా మిమ్మల్ని రేపు ఉదయం రమ్మని ఈ రాత్రే దొరికిపోతే మీకు ఫోన్ చేస్తాం. సరా.'

ఊపిరి పీల్చుకుంది సమీర.

ఇన్స్‌పెక్టర్ వెళ్ళేక, నీ ధైర్యాన్ని, సమస్ఫూర్తినీ తెలివితేటల్ని అభినందించకుండా వుండ లేనమ్మా" అని సమీరను మెచ్చుకున్నారు వెంకటేశ్వరరావుగారు.

ఆయనే స్వయంగా హేమను సమీరను వారివారి యిళ్ళవద్ద దింపి వచ్చారు.

అప్పటికి రాత్రి సరిగ్గా పన్నెండు.

★ ★ ★

10

ఉదయం ఆరుగంటలు.

కాలింగ్ బజర్ అదేపనిగా మ్రోగుతూంటే బెడ్‌మీంచి బద్ధకంగా లేచి తలుపు తీసింది మాధురి.

సరికొత్త యవ్వనమునకు సంప్రదించండి!

భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్ట్



డా॥ రాయ్ (Govt Regd

35 సంవత్సరముల అనుభవముతో, స్త్రీగత, గుప్త రోగములకు, అసమాన మైన, శాస్త్రీయమైన చికిత్స చేయుదురు. జీవితములో ఆరోగ్యమునకు, యవ్వనము నకు ఆధునిక విద్యుత్ పరికరములతో చికిత్స చేయుదురు.

Dr. RAI,
(SEX SPECIALIST)

సమయం :
ఉదయం : గం. 8–0 నుండి 1–00 గం. వరకు
సాయంత్రం : గం. 4–00 నుండి 9–00 గం. వరకు
[ఆదివారం శెలవు లేదు]

రాయ్ మెడికల్ హాల్,
సెయింట్ మెరిస్ రోడ్, మనోహర్ టాకీస్ ఎదురుగా,
సికిందరాబాదు, ఫోన్ : 76795.
అలంకార్ థియేటర్ ఎదురు, గాంధీనగర్,
విజయవాడ - 3, ఫోన్ : 74658.



చైతన్యదీపాలు

ఎదురుగా సమీర !

'అదంటే...' అని ఏదో అనబోయిసమీర సీరియస్‌గా వుండటం చూసి గతరాత్రి జరిగిన ఉదంతాన్ని గుర్తు తెచ్చుకుని చటుక్కున ఆగిపోయింది.

'మీ డాడీ లేవారా ?'

'ఆఁ అదిగో పూజగదిలో.'

'నేను మీ ఫోను వాడుతాను. ఈలోగా నువ్వు అర్జంటుగా తయారుకా! అంటూ చకాచకా హాల్లోకి ప్రవేశించి సోఫాలో కూర్చొని రిసీవర్‌ని అందుకొని. డయల్‌చేసింది.

అవతలినుంచి ఎంగేజ్ టోన్ విన్పించింది.

ఫోన్‌ని క్రేడిల్‌మీద పడేసి మాధురి యింకా తన వెనుకే ఉండటం చూసి—

'నువ్విప్పుడేనా లేవడం' అడిగింది.

ఆవులిస్తూ అవునన్నట్లు తలూపింది మాధురి. తర్వాత ఆమెలోని సీరియస్‌నెస్‌ని చూసి 'ఇప్పుడే వస్తా' అని తప్పించుకొని వెళ్ళిపోయింది.

రెండు నిముషాలాగి మళ్ళీ ఫోన్ డయల్ చేసింది సమీర.

మళ్ళీ ఎంగేజ్ టోనే.

కాస్సేపు ఆలోచనలో పడింది. ఈలోగా కాఫీ కప్పుతో వచ్చింది మాధురి. 'ఒకమూరయ్యింది' అంటూనే కప్పును చేతిలోకి తీసుకుని సిప్ చేసింది.

'రాత్రి టెలిఫోన్ రాలేదు కదూ'

రాలేదన్నట్లు తలూపింది మాధురి.

'అంత త్వరగా తేలిపోతుందని నేనూ అనుకోలేదు' అంది సమీర. ఆ వెంటనే మరో ఆలోచన వచ్చి డైరక్టరీ తీసి వెదికింది. ఎంత ప్రయత్నించినా ఆమెకు కాలేజీ ప్రిన్సిపాల్‌గారి రెసిడెన్సు ఫోను దొరకలేదు.

రెండు గుక్కల్లో కాఫీ కప్పు ఖాళీచేసి మళ్ళీ ఫోన్‌తీసి డయల్ చేసింది.

ఈ మారు రింగొచ్చింది. ఆ వెంటనే హలో అనే కంఠమూ విన్పించింది. మాట్లాడుతున్నది ఇన్స్‌పెక్టరేనని తెల్సుకుని, నేను సమీరనండీ. రాత్రిమీరు టేకప్‌చేసిన కేస్ విషయంలో వివరాలేమైనా అందాయా' అనడిగింది.

''ఆ విషయమై యిందాకనే కొంత కన్‌ఫర్మ్‌డ్ న్యూస్ వచ్చిందండీ. పది నిముషాలక్రితం మీరిచ్చిన ఫోన్ నంబర్‌కి రింగ్ చేస్తే ఎంగేజ్‌లో వుంది. ఈలోగా కలెక్టర్‌గారి రెసిడెన్స్ నుండి ఫోనొస్తే వివరాలు చెప్పేం—''

అయితే తను రెండుమార్లు చేసినప్పుడూ ఎంగేజ్‌లో ఎందుకుందో అర్థమయింది సమీరకు.

ఇంతకీ విషయమేమిటో చెప్పారు కాదు వాసంతి దొరికిందా''

'సారీ మేడమ్—మీరిచ్చిన ఆటో నెంబరు తప్పు. ఎక్కడో పొరపాటు జరిందీ—''

'ఏం? ఎందుకని—నేను చెప్పిననంబర్ కరెక్టే. మీరెందుకలా అనుకోవలసి వచ్చిందో నాకర్థం కావటంలేదు—ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఆ ఆటో నెంబరు మాత్రం టూ టూ ఫోర్ సిక్స్ టూ యే—ఇంతకీ ఆ నంబరుతో ఈ వూళ్ళో యే ఆటోకూడా లేదంటారా''

''వుంది...!''

'మ రి ?'

'అది స్థానిక ఎమ్మెల్యే లక్ష్మయ్యగారి అల్లుడు భీమరావ్ హయాములో వుంది. అది కాదని మా నమ్మకం. పైగా అది నిన్న సాయంత్రం

లిటిల్ ఫ్లవర్ స్కూల్ & జూనియర్ కాలేజ్

(ఇంగ్లీషు మీడియం)

P.O. ముదినేపల్లి-521325 : : ఫోన్ : 278

గుడివాడ తాలూకా కృష్ణాజిల్లా

వచ్చే విద్యాసంవత్సరము నుండి నూతన ప్రక్రియ - ఇంటర్మీడియట్‌తోబాటు ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రన్స్‌లకు శిక్షణ- తెలుగు మీడియంనుండి ఇంగ్లీష్ మీడియంకు మారవలెనను కుతూహలముగల విద్యార్థినీ, విద్యార్థులకు వేసవిలో

బ్రిడ్జ్ కోర్స్ కమ్ గ్రామర్ క్లాసెస్

1. తమ బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోరుకునే తల్లిదండ్రులకు చక్కని అవకాశము.
2. 1 నుండి ఇంటర్మీడియెట్ వరకు, తెలుగు మీడియం నుండి ఇంగ్లీషు మీడియంకు మార్పు.
3. ఆధునికమైన వసతులతో చక్కని గాలి, నీరు, ఆరోగ్యకరమైన పరిసరములతో బాల, బాలికలకు ప్రత్యేకమైన హాస్టల్స్.
4. బ్రిడ్జ్ కోర్స్ కమ్ గ్రామర్ తరగతులు మే 1 నుండి 31 వరకు
5. 1985-86 వ విద్యాసంవత్సరముతో తొలిసారిగా M.P.C. & BIPC గ్రూపులతో ఇంటర్మీడియట్, తగిన లేబొరేటరీ, హాస్టల్ వసతులతో మొదటి సంవత్సరము ప్రారంభము.
6. ఇంటర్మీడియెట్ అడ్మిషన్స్‌కు 10th రిజల్ట్స్ రాకపోయినను ఎంట్రన్స్ టెస్ట్‌లు, సైన్స్, లెక్కలు, ఇంగ్లీష్- జూన్ 3వ తేదీ పోస్టుకార్డుద్వారా రిజర్వు చేసుకొని రూ. 15/- ఫీజు చెల్లించి ఎంట్రన్స్ ఎగ్జామ్ వ్రాయవచ్చును

SHAH ADS

వాల్మీకి రామాయణము

రచన ఉత్పల వేంకట రంగాచార్యులు

ఆదికవి వాల్మీకి దివ్యదృష్టితో చెప్పిన రామాయణం శ్రీ వాల్మీకిరామాయణంగా అంతటా పేరు పొందింది. వేదవేద్యుడైన శ్రీమహావిష్ణువు అసుర సంహారమునకై దశరథ నందనుడుగా పుట్టి మానవ ఆదర్శ అవతారుడైనాడు. వచన రామాయణంగా మీ ముందు 8 భాగములుగా వెలువడినది. మూడురంగుల ముఖచిత్రం

కంబైన్డ్ 2 భాగములుగా రు.140/-లు * 8 విడిభాగములకు 130/-లు

అడ్వాన్సు లేనిదే ఆర్డరు పంపబడదు. పోస్టేజి అదనం.

బాల సరస్వతీ బుక్ డిపో

శ్రీ టి వెంకటేశ్వర్లుశెట్టి ఛేంబర్స్

30-4 సుంకురామశెట్టి వీధి మద్రాసు-600001

Phones : 29861

చైతన్యదీపాలు

నిండీ అవుటాఫ్ ఆర్డరై షెడ్‌లోనే వుందని తెల్సింది. కలెక్టర్‌గారికి కూడా ఈ సంగతే తెలియజేయడం జరిగింది''.

'అయితే మట్టుకు? ఆమె ఏమన్నారు?'

మరోమారు ఎంక్వైరీ చేయందే ఏ నిర్ణయానికి రావద్దన్నారు.

''మరి మీ ప్రయత్నమేమిటో తెల్సుకోవచ్చా'' కాస్త కటువుగా వుందా ప్రశ్న.

''వూళ్ళో ఎన్ని ఆటోలున్నదీ, వాటి ఓనర్లూ, డ్రైవర్లు ఎవరైనదీ వివరాలు సేకరిస్తున్నాం. ఈలోగా ప్రక్కవూళ్ళ పోలీస్ స్టేషన్లకు కూడ ఈసమాచారమందించాం. ఇంకా ఎన్నో విషయాల్లో శ్రద్ధ తీసుకొని మా ప్రయత్నాలు మేం చేస్తున్నాం. బైదిబై రాత్రి మీరెక్కింది అదే ఆటోఅని నిర్ధారించడానికి యింకా ఏమైనా వివరాలివ్వగలరా?''

కాస్సేపాలోచించింది సమీర, రాత్రి తను ఆటోను కేకేసి బేరమాడ్డం దగ్గర్నించీ ఆటో తమను నడిదార్లో వదిలేసి వెళ్ళిపోడం వరకూ జరిగిన ప్రతి సంఘటననూ పెద్ద ఫ్రేంతో ఎన్‌లార్జ్ చేసి చూసింది ఎంత ఆలోచించినా ఒక్క నెంబరు తప్ప 'అదే ఇది' అని చెప్పటానికి మరో నిదర్శనం దొరకలేదు.

ఈలోగా అవతలి ఫోన్ కట్టయినట్టు అనిపించింది.

సరిగ్గా అదే సమయంలో సమీర చేతిలోని కీచైన్ జారి క్రింద పడింది. దాన్ని వొంగి తీసుకుంటూంటే అమాంతంగా ఆమెకేదో గుర్తొచ్చింది.

అంతే! ఆమెకళ్ళు ఆనందంతో మెరిశాయి.

గుండెలు సంతోషంతోనూ, ఉద్వేగంతోనూ ఎగిరిపడ్డాయి. ఇంకెక్కడికి పోగలడు? అని తనలో ఒక్క మారనుకొని. ఫోన్‌తీసి మళ్ళీ పోలీస్ స్టేషన్‌కే డయల్ చేసింది.

ఎంత త్వరగా విషయం చెప్పగలిగితే, ఎంత త్వరగా నిజం నిరూపిస్తే అంతత్వరగా ఒక అమాయకపు ఆడపిల్లని రక్షించగలుగుతుంది. అంతవరకూ సాక్ష్యాలకోసం నిజం మరుగున పడిపోతూనే వుంటుంది.

అవతలినుండి ఎంగేజ్ టోన్ వినపడ్డంతో అసంతృప్తిగా చిందు వేసింది సమీర.

ఈ లోగా నుదుట విభూది కుంకుమతో అప్పుడే పూజ ముగించుకుని హాల్లోకొచ్చారు వెంకటేశ్వరరావుగారు.

'ఏమ్మా ఏమైనా తెలిసిందటమ్మా ? అయినా పోలీసుల కప్పగించిన కేసూ, కోర్టుకెక్కిన తగువూ ఒకంతట పరిష్కారమైతేయికనేం ?''

''మామూలుగా అయితే అంతే అయ్యేది. కానీ యీ కేసులో కలెక్టరుగారు జోక్యం కలిగించుకోడం వల్ల ఇన్వెస్టిగేషన్ కాస్త క్విక్‌గా జరగటానికి అవకాశముంది. నేను చెప్పిన నెంబరున్న ఆటో ఎవరిదో తెల్సుకున్నారట. కానీ అది ఎమ్మెల్యేగారి అల్లుడిది కావడంవల్ల కాస్త జంకినట్లు కన్పిస్తోంది. మళ్ళీ కొన్ని వివరాలు కావల్సివచ్చాయి.''

''అదేనమ్మా నేను చెప్పేదీనూ. నిజం నిరూపణకు అన్ని సాక్ష్యాధారాలూ మన దగ్గరున్నా అవతలివ్యక్తి డబ్బు, పలుకుబడీ ఉపయోగించుకుంటే అంతేమరి!''

ఏమైనా వాసంతి వచ్చేవరకూ నేనీ కేసునింక త్వరగా వదిలిపెట్టదల్చుకోలేదుసార్. మన కళ్ళముందు జరుగుతూన్న అన్యాయాన్ని మనమే గుర్తించి నేరస్తుల్ని పట్టించలేనపుడు రేపెక్కడో ఏదో జరిగితే ఏం చేయగలం? అయినా యివాళ వాసంతికి జరిగిన అన్యాయమే రేపు నాకు జరగొచ్చు. కాలేజీలో మరొక ఆడపిల్లకి జరగొచ్చు, ఈ అగడాలకు అంతెక్కడ? రక్షకభటులని పేరున్న ప్రభుత్వ యంత్రాంగమే అటువంటి చిన్న విషయాలలో నేరస్తుల్ని పట్టుకోలేనపుడు యిక ఆశాభ వుండేం(ి కనిపిస్తుంది.''

''ఏమోనమ్మా—ఆ దేవుడి దయవల్ల వాసంతి రక్షింపబడితే అంతేచాలు. కాని నాకా నమ్మకం ఏ కోశానా కలగటంలేదమ్మా. ఒకవేళ ఆమె మనకు కన్పించినా ప్రాణాలతో వుంటుందని నమ్మకంలేదు. ప్రాణాలతో మనముందు నిలిచినా ఆమె పూర్వపు వాసంతి కానేరదు. ధనం, స్త్రీ వ్యామోహంవల్ల నిత్యం ఎన్ని ఘోరకృత్యాలు జరుగుతున్నాయో మనం పేపర్లో చూస్తూనే వున్నాం''

'ఏమోనండీ వాసంతి మళ్ళీ మనలోకి ఏ కళంకమూ లేకుండానే వస్తుందని గట్టి నమ్మకముంది. నేరస్తుణ్ణి పట్టుకోడానికి కూడ నాదగ్గర బలమైన ఆధారాలే వున్నాయి' అని ఒక్కక్షణం ఆగి 'నాదో రిక్వెస్టు. యీరెండుమూడు రోజులూ మీకారూ తెలిసినా కావాలి. వాడుకోవచ్చా'' అంది.

'దానికేమమ్మా—తప్పకుండావాడు. ఒక మంచిపనికి నేనెప్పుడూ సాయపడగలను' అన్నారాయన.

ఈలోగా మాధురి తయారై అక్కడికొచ్చింది. రోజ్ కలర్ శారీ, అదేరంగు జాకెట్టూ.. అసలే అందగత్తేమో మరింత అందంగా ముత్యంలా మెరిసిపోతోంది.

''లెట్స్‌గో మాధురీ. వస్తామండీ'' అంటూ లేచింది సమీర జాగ్రత్తమ్మా మీరెక్కడ వున్నదీ నాకు ఫోన్ చేస్తూండండి' అన్నారాయన.

'అలాగే' అన్నట్టు తలూపి అడుగు ముందుకేసింది సమీర.

* * *

11

''నేను నమ్మను. అదంతా ఆవిడగారు ముందుగానే సిద్ధంచేసుకుని వేసిన నాటకం''

రాజ్యంమాటలకు అంతా ఆశ్చర్యపోయారు.

వాసంతి అన్న శ్రీనివాసుల ముఖంలో కాస్తంత ఆందోళన, భయం ద్యోతకమైనా భార్యముందు ఏమీ మాట్లాడలేని వాజమ్మలా కన్పించాడు సమీర దృష్టికి.

'మాకు తెల్సినంతవరకూ వాసంతికి ఏ విధమైన చెడుస్నేహాలూ లేవండీ— పైగా మగపిల్లలతో ఎప్పుడూ మాట్లాడదు— అటువంటిది ' మాధురి మాటలు పూర్తికాకముందే అందుకుంది రాజ్యం.

''ఆడది నిజంగా తనకిష్టంలేనపుడు తనకున్న బలంతో వ్యతిరేకిస్తే యే అనర్థమూ జరగదు— కొందరిలో ముందు కొంత భయముంటుంది. అది సహజం—కానీ సమయానికి ప్రతిఘటించకపోవచ్చు, అదేజరిగితే యిన్నిమానభంగాలు జరిగేవేకావు. ఏ మానభంగంకేసులోనూ ఆడది తన శీలాన్ని కోల్పోడమేతప్ప అందుకు కారకుడైన పురుషునికి ఏ విధమైన హానీ జరిగినట్టు వినలేదు పిల్లిసైతం ఎదురుతిరిగితే మనిషికి ఎక్కువ హానే కలుగచెయ్యగలదు. అటువంటిది ఆడది తల్చుకుంటే ఎదురుతిరిగి బయటపడలేదా ? ఎవరేమనుకున్నా నేనుమాత్రం మనస్ఫూర్తిగా దీన్ని నమ్మటంలేదు'' అని లోపలికెళ్ళిపోయిందావిడ.

కాస్సేపుండి తిరిగి వచ్చేశారు సమీర, మాధురి. ఆ సంఘటనతో సమీర ఆలోచనలు పరిపరివిధాల పోవ నారంభించాయి. ఇటువంటి అన్న, వదినలు కూడ వుంటారా లోకంలో అన్పించింది. అటువంటి వారి దగ్గర వుండి చదువుకొంటున్న వాసంతిపై ఎనలేని జాలికలిగింది.

12

''చెప్పండి'' అన్నాడు ఇన్స్‌పెక్టర్ తన రివాల్వింగ్ చైర్లో సర్దుకుని కూర్చుంటూ—

''ఈ కేసుకు సంబంధించిన వివరాలుమరికొన్ని యిమ్మన్నారుగా' 'ఇవ్వగలరా' అంటూ ఆసక్తిగా టేబిల్‌పైకి వంగేడు.

జయోస్తు !

శిశిరజాల్ముడు తరులతాశ్రేణి పాణి
జెనకి వసనాపహరణంబు చేయజూచి
అక్షయములైన నవపల్లవాంబరములు
మాధవుడొసంగె కారుణిమహితుడౌచు

2

ఎచట కారాకుడుల్లెనో అచట పొడమె
లేతచివురుటాకు వృక్షవల్లి కలయందు
నెచట తలిరాకు మొలిచెనో అచట నిలిచె
రంగురంగుల విరులు పొరంగు మీరి.

3

ఎన్ని పూవులు పూచిన నేమి కాని
సాంధ్యవేళల సౌరభావంధ్యమౌచు
మందమలయా నిలంబుల మత్తుకొలిపె
మల్లెమొక్కటియే జగన్మాన్యమయ్యె.

4

కొమ్మకొక చిల్కగా భూరుహమ్మునకొక
శారికగ పుష్పమున కొక్క షట్పదముగ
తోటకొక కోకిలమ్మగా తోచి,దెసల
సారె కలగానరవములు మారుమ్రోగె.

5

సకల శుభలక్షణాన్విత చారుమూర్తి
శ్రీ వసంతునితో చేయిచేయి కలిపి
తరలి వచ్చిన నూత్నవత్సరమ! నీకు
స్వాగతము ! క్రోధనాభిధ ! జయము ! జయము !

- శనగన నరసింహ స్వామి

'అనుకోకుండా చేసినవీ, హడావుడిలో మీకుచెప్పడం మర్చిపోయినవీ మూడున్నాయి. అవి మీకు నేరస్తుడిని పట్టుకోడంలో ఎక్కువ ఉపయోగపడతాయనే నా నమ్మకం''

''చెప్పండి''

''నేనిచ్చిన ఆటోనెంబరు పొరపాటని మీ అనుమానం. కానీ అదే నిజమైనదని చెప్పడానికి మరో ఆధారం కూడ దొరికింది.అది...నేను ఆ ఆటోమీద వేసిన గుర్తు, మీకు తెల్సు సాధారణంగా మా వంటి స్టూడెంట్సు చేతులు ఖాళీగా వుండవు. నా చేతిలో ఎప్పుడూ యిదిగో యీ కీచైన్ వుంటుంది. దాన్నివేలికి చుట్టుకుంటూతిప్పడమో చప్పుడు చేయడమో ..ఇటువంటి పన్లు నాకు తెలియకుండానే నేను చేస్తుంటాను ఆ ఆరోజు ఆటోలో కూర్చున్నాక ముందురేకుమీద నా పేరుకు మొదటి అక్షరమైన 'ఎస్'ను దీంతో చెక్కేను. అది అప్పటికి అనుకోకుండా చేసిన పిచ్చి కుర్ర చేష్టే అదిప్పుడు మీకు ఉపయోగపడుతుంది.

రెండోది.. దోవమార్చి ఆపమంటున్నా ఆ ఆటో డ్రైవరు ఆపకపోవడంతో ఏం చెయ్యడానికీ తోచక ఫోల్డింగ్అంబరిల్లా స్టిక్‌తో డ్రైవర్ తలమీద గట్టిగానే కొట్టాను రాడ్‌మెటల్‌ది అవటంవల్ల అతడికి రక్తం కూడవచ్చి వుండొచ్చు, ఆ అనుకోని దెబ్బకు తట్టుకోలేక ఆటో ప్రక్కకి ఒరిగిపోవడం, మేం తప్పించుకోవడం జరిగింది డ్రైవర్ని ఆ దెబ్బ సాయంతో గుర్తించొచ్చని నా నమ్మకం. మూడోది మేం విసిరిన రాళ్ళకి





చైతన్యదీపాలు

ఆటోముందు అద్దం పగిలింది

సమీర యిచ్చిన ఆ మూడు పాయింట్స్‌నీ నోట్ చేసుకున్నాడు ఇన్స్‌పెక్టర్.

'మీరు కాస్త త్వరగా యిన్వెస్టిగేట్ చేయాలి సార్. ఇదే ఏ డబ్బో, నగలో అయితే ఎప్పుడు దొరికినా ఫర్వాలేదు. కానీ అపహరింపబడింది ఒక అమాయకపు ఆడపిల్ల. జరక్కూడనిదేం జరిగినా ఆ అమ్మాయి భవిష్యత్తే శూన్యమైపోతుంది.'

సమీర కళ్ళలోని ఆతృతని గమనించాడతను.

'మా సాయశక్తులా మేం కృషి చేస్తామని మాట యిస్తున్నాను. ఆపైన దైవలీల' అన్నాడు.

'మీతోపాటు మేం కూడ కొన్ని వివరాలు సేకరించాలనుకుంటున్నాం సార్. ఆ విషయంలో ఎప్పుడేనా మీ సహాయం కావల్సివస్తుంది.

'ఓ యస్. మీకే సాయం కావల్సి వచ్చినా ఫోన్ చెయ్యండి. ఆ మాత్రం ప్రజల సహకారం వుంటే మా పని కూడ కాస్త తేలికవుతుంది'

ఇద్దరూ లేచారు.

★ ★ ★

13

చదువుతున్నదన్న మాటేగాని సమీర దృష్టి పుస్తకంమీద నిలవటంలేదు. ఆమె ఆలోచనలన్నీ గతానికీ భవిష్యత్తుకీ మధ్య అల్లుకుంటున్నాయి.

రోజులెంత వేగంగా దొర్లుకుని పోతున్నాయి? అప్పుడే ఆ దుర్ఘటన జరిగిపోయి నెల్లాళ్ళయిపోయింది. ఆమాటకొస్తే ఒక ముప్పయి రోజుల కాలంలో ఏమైనా జరగొచ్చు--రాజ్యాలు కూలిపోయి ప్రభుత్వాలు మారొచ్చు. ఎన్నోరాజకీయ, సాంఘిక ఆర్థిక పరిస్థితులు తారుమారవచ్చు ఎన్నో హత్యలూ, దోపిడీలూ జరగొచ్చు. ఇంకెందరో హంతకులు నిందితులు కటకటాలవెనక్కు పోవచ్చు.

కానీ జరగనిదొక్కటే వాసంతి తిరిగి తమ మధ్యకు రావడం ఆమె ఆచూకీ తెల్సుకోడం కోసం చేసిన ప్రతిప్రయత్నమూ విఫలమయ్యింది పోలీసులకు కూడ అంతుపట్టని విషయమైంది.

ఈ పరిశోధనలో, వివరాల సేకరణలో తన వూహలెన్నో నిజమయ్యాయి తను గుర్తించిన ఆటో ఆదేనని తేలింది ఆ ఆటో ఓనర్ భీమారావుకీ కాలేజీ ఎన్నికలలో తనకు ప్రత్యర్థిగా నిలబడి ఓడిపోయిన సురేంద్రకీ మధ్య స్నేహముందనీ, ఆ స్నేహం అమాయకులైన ఆడపిల్లల్ని అల్లరి చేయడానికి ఉపయోగపడిందనీ తేలింది. వాసంతి అపహరింపబడిందన్న వార్త విని సురేంద్ర ఆశ్చర్యంతోనూ భయంతోనూ కంపించిపోయాడు కేవలం ఆటపట్టించే విషయంలోనే ఆటో డ్రైవర్‌తో మాట్లాడి తప్పుదారి పట్టించేవరకే తనకుతెల్సునని మిగతా విషయాలు తెలియవనీ సిన్సియర్‌గానే చెప్పాడు అయితే అసలువిషయం ఆ మర్నాడు గాయపడ్డ ఆటో డ్రైవరు ద్వారానే తెల్సింది. ఆటో డ్రైవరు స్నేహితుడైన రాజులుకి వ్యభిచార గృహాలతో సంబంధముందనీ అతనా సంగతులు తనతో చెప్పేవాడనీ, ఆ రోజు తను గాయపడ్డాక తనకు స్మారకంలేని స్థితిలో తనతో కూడావున్న రాజులే ఆటో డ్రైవ్ చేశాడనీ, అతడే ఆమెనెక్కడికో తీసుకువెళ్ళి వుంటాడనీ పోలీసులముందు స్టేట్‌మెంటిచ్చాడు. అతడు చెప్పింది అందరికీ నమ్మదగినదిగానే కన్పించింది. ఈ దుష్ట పరిణామాలకు కారకుడైన సురేంద్ర డబ్బునూ పలుకుబడినీ ఉపయోగించి తప్పుకున్నాడు డ్రైవర్ పోలీస్ కస్టడీలో వున్నాడు రాజుల్ని గాలించి పట్టుకునే ప్రయత్నంలో పోలీసుశాఖ ఎంత కృషిచేసినా లాభంలేకపోయింది.

పుస్తకం మూసేసి లేచి డాబా మీది కొచ్చింది సమీర చీకటి తెరలు కప్పుకొనివూరంతా నిద్రపోతోంది అంతటి నిశ్శబ్ద వాతావరణంలో దూరంగా వున్న సముద్రపుహోరు స్పష్టంగా భయంకరంగా విన్పిస్తోంది.

'వాసంతి యిప్పుడెక్కడుందో!' అనుకుంది ఆ ఆలోచనే ఎంతో భయంకరంగా తోచింది.

అసలు బ్రతికుంటూ వుందా? అనే మరోప్రశ్న

ఎన్ని అక్రమాలను కప్పిపుచ్చుకునో అమాయక జీవాల్ని తనలో ఇముడ్చుకుంటూన్న సముద్రం యింకా భయంకరంగా అరుస్తూనే వుంది.

స్త్రీకి మానం కంటే ప్రాణం అధికం కాదన్న పెద్దలమాట వెనుక ఎంత స్వార్థం? శీలం పోగొట్టుకున్న మగవాడు మహారాజులా బ్రతకొచ్చు. ఊహించని పరిణామానికి శీలం పోగొట్టుకున్న స్త్రీసంఘానికి పనికిరాని వస్తువైంది. తిని విసిరేసే ఎంగిలాకు.

ఎంతటి అమానుషం? ఎంతటి పిరికితనాన్ని స్త్రీలలో నూరిపోశారు? ఆలాచెప్పి ఎంతమంది అమాయకులను ఆత్మహత్య చేసుకునేందుకు తోడ్పడ్డారు? శీలం విషయంలో స్త్రీ పురుషులమధ్య యీ బేధమెందుకో అర్థంకాదు.

సతీసహగమనం అమలులో వున్న రోజులనుండి చూస్తే నేటి వరకూ స్త్రీ సంఘంలో ఏదో ఒక అన్యాయానికి గురయిపోతూనే వుంది. భర్తతోపాటు ప్రాణత్యాగం చెయ్యాల్సిన పద్ధతి ఎంతమూర్ఖం? అలాగే కొన్ని కులాలలో వున్న జుట్టు తీయించడం, పసుపు కుంకుమలకు దూరం చేయడం ఎంతటి మూఢత్వం?

విజ్ఞానం, శాస్త్రం యింతగా అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో కూడా స్త్రీకి రక్షణ లేకుండా పోతోంది.

సమీర ఆలోచనలు ఎక్కడెక్కడికో పోతున్నాయి.

ఆమెకు చటుక్కున వాసంతి వదిన రాజ్యం అన్నమాటలు గుర్తొచ్చాయి. స్త్రీకి స్త్రీయే శత్రువన్నారందుకే. అంతటి కోపంలోనూ కచ్చలోనూ అన్నమాటల్లో ఏదో ఒకనగ్నసత్యం అంతర్లీనంగా ద్యోతకమయింది. అవును, తిరగబడితే స్త్రీ ఆదిపరాశక్తే. బలవంతంగా చెరచబడిన స్త్రీ కూడా ఆ తర్వాత పగపట్టి ఆ పురుషుడిని అంగ వికలుడుగా చేయవచ్చు. అందుకోసమైనా ఆత్మ సంరక్షణార్థం స్త్రీకి కొన్నివిద్యలవసరం. ఎదురుతిరిగి పోరాడే స్థితికి నేటి స్త్రీలు ఎదగడం ఎంతైనా అవసరం.

ఆలోచించిన కొద్దీ ఆమెకేవో కొత్తకొత్త వ్యూహాలు రావడం ఆరంభించాయి. స్త్రీల అభ్యున్నతికోసం స్త్రీల రక్షణ కోసం స్త్రీలే ముందుకు వచ్చి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా వుందనిపించింది.

చీకటి ఆకాశంలో ఎక్కడో ఒకవెలుగుల పక్షి అరుస్తూపోతూంది మినుకుమినుకుమంటున్న కోటికోట్ల నక్షత్రాల మధ్య అరుంధతీ నక్షత్రం ఆమె కంటికానింది.

కొత్తరోజునూ కొత్త వెలుగునూ ఆహ్వానిస్తూ కాబోలు చర్చిలో గంట పన్నెండు కొట్టింది.

★ ★ ★

14

వాసంతి విషయం యింకా పూర్తిగా తేలనేలేదు. కాలేజీలోనూ, బయటా ఆమె గురించి చర్చలు యింకా ముగియనేలేదు.

పేపర్లలో ప్రకటించిన సముద్రపొడ్డున తేలిన అనాధశవంఆమెదే అన్నారు కొందరు.

రాజమండ్రిలో ఓ వేశ్యావాటికలో చూశామన్నారు మరికొందరు-

శీలం, మానం పోయాక చావధైర్యం లేక ఎక్కడో చాటుగా బ్రతుకుతుందంటున్నారు యింకొందరు.

ఏమైనా అందరికీ ఆమెపై సానుభూతే.

ఆ సానుభూతి వాతావరణం యింకా పోనేపోలేదు

ఆ కాలేజీ ఆడపిల్లలకు షాక్‌లాంటి మరోవార్త!

బియ్యే రెండో సంవత్సరం చదువుతున్న రమణి హాస్టల్ రూంలోనే వురేసుకుంది.

ఆశ్చర్యం,భయం కాలేజీ ఆడపిల్లలందర్లోనూచోటుచేసుకున్నాయి.

రమణి ఒక సామాన్య కుటుంబానికి చెందిన అమ్మాయి. తండ్రి ఎలిమెంటరీ స్కూలుమాస్టరు. కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెల్సుకుని మసిలే పిల్లలానే సింపుల్‌గా కామ్‌గా వుండేది. సహజంగా కాలేజీ పిల్లల్లో వుండే ఆడంబరమూ, చలాకీతనం కూడ ఆమెలో వుండేవికావు.

చదువులో ఎబౌ ఏవరేజ్.

ఆర్థికస్థితి, చదువు కాకపోతే- ఆమె ఆత్మహత్యకు పాలుబడ్డానికి మిగిలిన ఒకేఒక్క కారణం ప్రేమ వ్యవహారమయి వుండాలి! క్షణంలో వార్త గుప్పుమంది. పోలీసులొచ్చారు. శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకి పంపారు.

ఆమె సూట్‌కేస్‌లోనూ, రూంలోనూ గల వస్తువులను తనిఖీ చేశారు. రమణి ఆత్మహత్యకు దారితీసిని వివరాలకోసం సోధించారు.

కాలేజీ ప్రిన్సిపల్‌తోనూ, హాస్టల్ వార్డెన్‌తోనూ, హాస్టల్ విద్యార్థినులతోనూ, సమీరతోనూ చర్చించారు.

అయినా వారికే వివరమూ పనికొచ్చేదిలా అన్పించలేదు. 'ఇది హత్యకాదుగదా' అనే అనుమానాన్నికూడా వ్యక్తపరచారు.

రమణి రూంమేటు శారద సెలవుపెట్టి తన వూరెళ్ళడంవల్ల రెండురోజులై రమణి ఒక్కతే వుంటోంది రూంలో. ఆ రెండు రోజుల్లోనూ బయటివారెవ్వరూ ఆమె గదిలోకిరావడం ఎవరికంటా పడలేదు.

ఇవే వివరాలు.

పాయింట్సన్నీ నోట్‌చేసుకుని కేసు నమోదు చేసుకుని వెళ్ళిపోయారు పోలీసులు.

ఆ రోజు కాలేజీలో కలకలం రేగింది.

స్టూడెంట్ యూనియన్ సెక్రటరీగా ఒక ఆడపిల్ల ఎన్నికవడమే యీ అనర్థాలన్నిటికీ మూలమని చాలమంది విమర్శించారు

కొందరు ధైర్యంగా సమీర ముఖంముందే అన్నారు.

లోపల్నుండి పౌరుషం పాము పడగలా బుసకొట్టినా ఏంమాట్లాడకుండా మౌనంగావే వుండిపోయింది సమీర. 'సాధనమున పనులు. .' అనే వేమనమాట ఆమె మదిలో మెదిలింది.

ఆ సాయంకాలం కాలేజీ అయిపోయాక ముఖ్యమైన ఆడపిల్లలందర్నీ కూడగట్టుకుని ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసింది సమీర.

రమణి ఆత్మహత్య చేసుకోడానికి దారితీసిన కారణాలేమై వుంటాయన్నది అందరితోనూ చర్చించింది.

ఉగాది ఇంద్రజాలం

గుల్‌మొహర్లు పూచెను కద—
గులాబి పూలెటు దాగెను?
వనజ్యోత్స్నికల నాలుక
కదల బారె కొత్త పాట

నీ పళాళి కుసుమ రేఖ
చంచల పరిమళ మయూఖ!
రాధా మాధవ మదిగో
అవిరళ అనురాగ రవళి

మాధవి ఒక మూల దాగి
సర్వము తానై మెరసెను
గర్వ రహిత సౌరభమై—
మదనోత్సవ శోభనమై...

స్రోవంతా ఓసరిల్లి
కాలగమన మాపినదే—
మాలతి పాటల సుగంధి
ఇంద్రజాల మర్మగంధి!

మల్లెపూలు అలవికాని
సరిగమలకు సౌరభాలు
సమకూర్చే గడుసరులవి!
మమతలకే ఫలశ్రుతులవి!

కనుచూపుల కొస వరకూ
ఇంద్రజాలమే ఉగాది!
చనుదెంచే పైరగాలి
కను సైగల నవ ఉగాది!!

—సోమసుందర్

ఆ చర్చలో అంతకుముందు తెలియని ఓ కొత్త విషయం సమీర దృష్టికొచ్చింది.

కొన్నాళ్ళ క్రితంవరకూ ప్రతి ఆదివారం సాయంత్రం రమణి కోసం ఒక యువకుడొచ్చేవాడట. అతడి పేరు రవీంద్ర. ఓ పత్రికా రచయితగా రమణి అప్పట్లో కొంతమందికి పరిచయంకూడ చేసిందట

రమణి భావుకురాలు. చిన్నచిన్న భావగీతాలూ, వ్యాసాలూ రాసి పత్రికలకు పంపిస్తూండేది కాని ఎందులోను అవి అచ్చయ్యేవికావు కాలేజీమేగ్జయిన్‌లో మాత్రం ఆమె రచనలు కొన్ని ప్రచురింపబడ్డాయి

ఆ సాహితీ వ్యాసంగమే వారిరువురిమధ్యా స్నేహానికి దారితీసి వుండొచ్చన్న అభిప్రాయం ఆమె స్నేహితురాళ్ళకి కలిగింది. అంతకుమించి రమణిని మరోలా వూహించలేకపోయారు వారు కారణం ఆమె మితభాషి. సున్నిత మనస్కురాలు అమాయకురాలూ కావడం.

కానీ అటువంటివారే స్పందించి ప్రేమవలలో త్వరగా పడతారనీ, ప్రేమ విఫలమైతే ప్రాణత్యాగానికైనా వెరవరని వారు గ్రహించలేకపోయారు.

దొరికిన ఆధారాలతో రవీంద్ర వివరాలు గబగబా సేకరించడం మొదలుపెట్టింది సమీర.

అతను పనిచేస్తున్న పత్రికాఫీసుకు వెళ్ళేసరికి అక్కడ సమీరకు తెల్సిన ఒకమ్మాయే రిసెప్షనిస్టుగా వుంది. ఆమె సమీరనుచూసి పలకరింపుగా నవ్వింది'

'రవీంద్ర వుండేదిక్కడేనా' అనడిగింది సమీర యోగక్షేమాల తర్వాత.

'అవునిక్కడే వుంటారాయన. ఈరోజు ఆఫ్.' అందామె.

అదే అదునని ఆమెతో కొన్ని నిజాలుకొన్ని అబద్ధాలూ చెప్పి అసలువిషయం రాబట్టింది సమీర

రవీంద్రకు పెళ్ళయి మూడేళ్ళయిందట. ఒక పాపకూడానట పత్రికారచయితగా మంచి వర్క్‌చేస్తాడని పేరుందట.

అయితే ఆడపిల్లల స్నేహాల విషయంలో అతనెటువంటివాడనే సమీర ప్రశ్నకు ఆమెకొంచెం విస్తుపోయింది. ఆ తర్వాత కాస్త అనుమానాస్పదంగా సమీరవంక చూసి మౌనంగా వుండిపోయింది.

తప్పనిసరి పరిస్థితుల్లో తనెందుకొచ్చిందీ చెప్పి అసలు విషయం ఆమె ముందుంచింది.

'రమణి అనే అమ్మాయితో రవీంద్రకు స్నేహముండడం నాకూ తెల్సు ఆమె రచనలను రవీంద్ర కరెక్ట్‌చేసి పత్రికలకు పంపేవారు. మా పత్రికలోనే ఆమె రచనలు చాలా ప్రచురించారు. అయితే ఆ స్నేహం పరస్పర ఆకర్షణవల్ల ప్రేమగా మారితే చెప్పలేం. ఇటీవల రమణి రెండు మూడు సార్లు పత్రికాఫీసుకు వచ్చింది–కానీ రవీంద్ర ఆమెతో కల్సి వెళ్ళగా చూడలేదు.'

దొరికిన వివరాల వల్ల కొన్ని విషయాలను సులభంగానే గ్రహించగలిగింది సమీర.

ఆ మర్నాడు ఉదయానికి రమణి తండ్రి, అన్న వచ్చారు–రమణి అన్న నవీన్ ఎమ్మే చదివి ఉన్న ఊళ్ళోనే ఖాళీగా వుంటున్నాడు· అతన్ని ప్రక్కకు పిలిచి సమీర అసలు విషయాన్ని అతని ముందుంచింది.

సమీర అనుమానాన్ని నవీన్ బలపరిచాడు.

రవీంద్రతో గల పరిచయాన్ని రమణి చూచాయగా తన అన్నగారికి తెలిపిందట. అయితే అదింత తొందరలోనే ఒక విషసమస్యగా మారి ఆమె జీవితాన్ని బలి తీసుకుంటుందని అతనూహించలేక పోయాడు.

పోస్ట్‌మార్టమ్‌లో కూడా ప్రెగ్నెన్సీ డిటెక్ట్‌కావడంతో మరో ఆలోచనకే తావివ్వనవసరం లేకపోయింది.

అంతే! ఆ క్షణంనించే సమీరలోని ఆడపులి కళ్ళెర్రజేసింది. ఇలా పురుషాహంకారాలకీ, అవసరాలకీ స్త్రీలు బలైపోవడం ఆమె సహించలేకపోయింది. వాసంతి విషయంలో తను నిందితుడిని పట్టులేకకోపోయింది కానీ రమణి విషయం అలాకాదు. పెళ్ళికాని ఒక అబలను పెళ్ళయిన ఒక బాధ్యతగల పత్రికారచయిత మోసం చేసి కళ్ళముందే హాయిగా వుండటం, తాము తెలిసుండే చూస్తూ పట్టనట్టు వూరుకోవడం అన్యాయమనిపించింది. అయితే జారిన కాలును లాక్కుని స్థిరంగా నిలబడే ప్రయత్నం చేయకుండా పిరికిగా ప్రాణాల్ని పోగొట్టుకోవడం మూర్ఖత్వం. వయసు తప్పువల్ల వచ్చేప్రమాదాన్ని వూహించి జాగ్రత్తపడితే ఎంత బాగుండేది!

అయినా తానామెకు జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటించాలనే అనుకుంది సమీర. బలమైన సాక్ష్యాధారాలు లేనిదే పోలీసులు ఈ కేసుకి న్యాయం చేకూర్చలేరు. అందుకని తనే స్వయంగా రంగంలోకి దిగాలని నిశ్చయించుకుంది.

ఆ వెంటనే కాలేజీలోని ఆడపిల్లలనందర్నీ సమీకరించింది.

రవీంద్ర పనిచేసే పత్రికాఫీసుకెళ్ళి ప్రదర్శనలు జరిపారు· అమాయక ఆడపిల్ల మానాన్నీ ప్రాణాన్నీ బలిగొన్న రవీంద్ర నశించాలి అన్నారు.

చీఫ్ ఎడిటర్ సమీరను లోనికి పిలిపించి సంగతి కనుక్కున్నాడు రవీంద్ర అటువంటి వ్యక్తికాడే! అన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు.

'ఒక వ్యక్తిగానే కాక బాధ్యతగల ఒక పత్రికా రచయితగా కూడ ఆయన అటువంటి పన్లు చేయకూడదు. అటువంటి వారిని ఉద్యోగంలో వుంచుకోడం మీ పత్రికకే అవమానకరం. సిగ్గుచేటైన విషయం. అతనే నేరం చేశాడనడానికి అన్ని ఋజువులూ, సాక్ష్యాలూ మా దగ్గర వున్నాయి. రవీంద్రను మీరు ఉద్యోగం నుండి తొలగించకపోతే వచ్చే పరిణామాలకు మేం బాధ్యులం కాము, అంది సమీర.

'రవీంద్ర ఈ రోజు సెలవ్. రేపు కనుక్కుంటాగా' అని నచ్చజెప్పేడాయన.

ఆ రోజే కలెక్టర్‌కి, పోలీస్‌కీ కూడ ఈ విషయాన్ని తెలియజేసింది.

మరుసటిరోజు అన్ని పత్రికలూ రమణి మరణవార్తను ప్రచురించినా రవీంద్ర పనిచేసే దినపత్రికలో మాత్రం ఆ వార్త రాకపోయేసరికి చిందులు తొక్కింది సమీర.

ఊరేగింపుగా వెళ్ళి పక్షపాత ధోరణి వహించే పత్రికలు నశించాలనే కొత్త నినాదంతో మళ్ళీ ప్రదర్శనలిచ్చారు–ఆ పత్రిక కాపీలను కొన్ని ఆ కార్యాలయం ముందే తగులబెట్టారు.

మూడు రోజులు ఆ ప్రదర్శనతీవ్రరూపం దాల్చేసరికి రవీంద్రను మరోవూరు బదిలీ చేస్తున్నట్లు హామీ యిచ్చి రమణి మరణవార్తను వివరంగా ఫోటోలతో సహా వేయడానికి సిద్ధపడ్డాడా పత్రిక ఎడిటర్.

ఆ తొలి విజయంతో కాలేజీలోనూ బయట కూడ సమీర పేరు మార్మోగిపోయింది,

★ ★ ★

15

'ఈ రోజుతో మన పరీక్షలన్నీ అయిపోయినట్టే. ఇక రేపట్నించీ ఎవరెక్కడ వుంటామో తెలియదుకదా'.

హైమ మాటలకు తలెత్తి చూసింది సమీర

·కాలేజీ ఆవరణలో పచ్చికమీద కూర్చున్న కొద్దిమంది ఆడపిల్లల ముఖాల్లోనూ విచారరేఖలు కన్పిస్తున్నాయి. ఆరోజుతో ఫైనలియర్ పరీక్షలైపోవడంవల్ల ఎవరి వూళ్ళకు వారెళ్ళిపోవాలి. అంతే తర్వాత జీవితంలో ఎవరెలా స్థిరపడతారో వూహించలేని స్థితిలో వున్నారంతా.

నాకు మాత్రం చదువింకలేదు నాన్న పెళ్ళి ప్రయత్నంలో వున్నాడు అంది ప్రమీల.

చైతన్యదీపాలు

క్లాసాస్తే చదివే అర్హతను సంపాదించుకుంటాను. లేకపోతే ఏంచేయాలో అర్థంకావటంలేదు అంది మాధురి.

నాకుమాత్రం ఇంకా చదవాలనే వుంది. స్త్రీ పురోభివృద్ధి సాధించిందనడానికి అదొక చక్కని నిదర్శనం కావాలి. చదువు, హోదా, కీర్తి అన్నీ సమకూర్చుకోవాలి అంటూ సమీరవంక చూసి—

'మరి నువ్వేం అనుకుంటున్నావ్ నీ భవిష్యత్తుగురించి' అని ప్రశ్నించింది హైమ.

నేను భవిష్యత్తుగురించి మాత్రం అందమైన కలలు కంటం లేదు. వూహాలోకాల్లో తేలిపోవటమూలేదు అసలు ఆడదానికి వేరే భవిష్యత్తంటూ వుందా అనేదే ప్రశ్న. తండ్రో, భర్తో, పిల్లలో ఎవరోఒకరు జీవితాంతం వారి జీవితంతో తన జీవితాన్ని జోడించి అదే తన జీవితమూ భవిష్యత్తూ అనుకుంటూ వుంటుంది సగటు స్త్రీ—

నిజానికి మన పరీక్షలు యీ రోజుతో పరిసమాప్తికావటంలేదు జీవితంలోని అసలు పరీక్షలు రేపట్నించే మొదలౌతున్నాయి. ఆ పరీక్షల నెదుర్కోవేందుకు జవాబులను కంఠతా పెడితేచాలదు. ఎంతో నిగ్రహం, ఆత్మస్థైర్యం, ధైర్యం, ఆర్థిక నైతిక బలం ఇవీ కావల్సినవి గృహిణిగా స్థిరపడ్డా, అధికారిణిగా పదవుల నలంకరించినా ఆడదిఆడదే ఆమెకున్న సమస్యలు ఎప్పటికీ సమస్యలుగానే మిగిలిపోతున్నాయి. ఏ సంఘ సంస్కర్తో పూనుకుని ఎదిరిస్తేగాని ఆమె యీసంఘంలోని మూఢాచార వలలోంచి బయట పడలేకపోతోంది. సమస్యల సాలెగూళ్ళలోంచి ఒక్క అంగుళం కూడ కదలలేకపోతూంది అందుకే.. సాటిస్త్రీగా మహిళా అభ్యుదయంకోసం, సంక్షేమంకోసం ఉడతాభక్తిగా కొంతకృషి చేయా లనుకుంటున్నాను. ఇది స్వార్థరాజకీయ మార్కు వాగ్దానం మాత్రం కాదు. మనసులో రూపులు దిద్దుకుంటున్న నిశ్చయం మాత్రమే. అతి చిన్నదైన మన యీ కాలేజీ పరిధిలోనే మన కళ్ళముందే ఒకే ఏడాదిలో రెండు దుస్సంఘటనలు జరిగిపోయాయి. అటువంటిది నిత్యం మనదేశంలో స్త్రీలపై ఎన్నెన్ని అత్యాచారాలు జరుగుతున్నాయో వూహించలేకపోము.

ఇప్పటికే ఒక నిశ్చితాభిప్రాయానికొచ్చాను. మా నాన్నగారుకూడ నా అభిప్రాయానికి విలువిచ్చేమనిషి. మన జీవితాన్ని మన యిష్టాను సారం మంచిగా మలుచుకునే స్వేచ్ఛ, హక్కు ముందు మనకవసరం అది సాధించగలననే నమ్మకముంది.

నేను తలపెట్టే కార్యక్రమానికి మంది బలం, ఆర్థికబలం కూడ కావల్సివుంటుంది. అందుకు మీరెవరైనా చేతనైన సాయం చేయండి. జిల్లాలోని స్వచ్ఛందసంస్థల సహాయాన్నికూడ అర్థించాలనుకుంటున్నాను. జిల్లా కలెక్టర్‌కూడ ఒక స్త్రీ కావడం మనఅదృష్టం. ఆమె అండ దండలు తప్పకుండా వుంటాయి.

అయితే ఒక్కమాట. ఈ సహాయాలేవీ అందకపోయినా నేను నా ప్రయత్నంనించి విరమించుకోను. స్త్రీకి అన్నిటా రక్షణ కల్పించాలనేదే నా ధ్యేయం. ఆ పట్టుదలతోనే నా భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటాను.

కొండమీంచి జలపాతంలా వురికి, గట్లను తెంచుకుని, ప్రవహించే వాగులా సాగిన సమీర ప్రసంగానికి అక్కడవున్న ఆడపిల్లలంతా ముగ్ధ లయ్యారు. ప్రతిఒక్కరికీ తామూ అటువంటి కార్యక్రమంలో భాగస్వాము లవ్వాలనేవుంది. కానీ వెనుకనున్న యింటిపరిస్థితులు కొందరినోళ్ళను నొక్కేశాయి. ఐదారుగురు మాత్రం ముందుకొచ్చి సమీర నిర్వహించ బోయే పనికి అండగా తమ సహాయ సహకారాలందిస్తామన్నారు. వారిలో వచ్చిన ఆ చైతన్యానికి సమీరమనసు ఆనందంతో వురకలేసింది.

*   *   *

ఆ రోజు దినపత్రికలో ప్రచురించబడ్డ ఒక ప్రకటన చాల





మందిని ఆకర్షించింది. ముఖ్యంగా స్త్రీలు ఆ ప్రకటన చదివి ఎంతో ఆశ్చర్యపోయారు. ఇది సాధ్యమా అనుకున్నారు కొందరు ఇదోరకం డబ్బుపోగుచేసుకునే వ్యవహారం అని మరికొందరు తలలు తిప్పారు.

ఆ ప్రకటన సారంశమిది:—

''ఆపదలో వున్న అబలలూ!

మిమ్మల్ని ఆదుకుని మీకు రక్షణకల్పించి వ్యక్తిగా జీవితంలో మీకెదురయ్యే కీలక సమస్యల్ని పరిష్కరించడమే మా ధ్యేయం.

మానవతావాదం, మహిళా సంక్షేమం, స్త్రీచైతన్యం మా ప్రధాన ఆశయాలు —

కులమత జాతి భాషా ప్రసక్తిలేకుండా స్త్రీ అభ్యున్నతి కోసం పాటుపడటమే మా కర్తవ్యం—

ఇందులో స్వార్థ రాజకీయ ఆర్థిక ప్రయోజనాలులేవు. వంటరిగా స్త్రీగా మీరు పరిష్కరించుకోలేని మీ సమస్యని మాకు చెప్పండి— మా సలహాలనూ సేవలను పొందండి''

స్త్రీ చైతన్య సమాఖ్య తరుపున సమీర యిచ్చిన ప్రకటన అది దాదాపు అన్ని దిన వారపత్రికలూ ఆ ప్రకటనను ప్రచురించాయి.

'ఇటువంటి సంస్థలు ఆవిర్భవించడం అవసరమే అయితే ఆర్థికంగా బలమైనవి కాకపోతే మూతబడి పోవడం తథ్యం' అన్నారు కొందరు.

సమీర స్నేహితురాళ్ళు కూడ ఆమె వేసిన ముందడుగుకు హర్షాన్నీ ఆనందాన్నీ వ్యక్తపరచారు.

జనసమర్థం అట్టేలేని ఓ లొకాలిటీలో రెండుగదుల పోర్షన్ తీసుకుంది సమీర. ఒకగది తనకూ తన పుస్తకాలకూ కేటాయించింది. ముందుగదిలో నాలుగు కుర్చీలు వేసింది. ఒకనాటి అర్ధరాత్రి సమయంలో తనకు తోడుగా నిలిచిన వీరయ్యను వాచ్‌మెన్‌గా, అంగరక్షకుడిగా నియమించుకుంది. తెలివీ, ఉత్సాహమూ వున్న యిద్దరమ్మాయిల్ని తన కూడా వుంచుకుంది.

పేపర్ ప్రకటన చూసి చాలమంది స్నేహితులు అభినందనలు తెలిపారు. కొద్దిమంది నిరుత్సాహపరిచారు.

అయితే ప్రకటన వెలువడ్డ రెండువారాల వరకూ ఆశించినట్లు స్త్రీ సమస్యలు తనకు చేరకపోవడంతో సమీర చాల నిరుత్సాహపడింది. తన ఆలోచనలోనే లోపముందో, లేక స్త్రీ సమస్యలు తను అనుకున్నంత భయంకరంగా లేవో తేల్చుకోలేకపోయింది.

ఆ మరుసటి వారంనుండే ఉత్తరాలు రావడం మొదలుపెట్టాయి సుమారొక రెండు డజన్ల ఉత్తరాలు వారం రోజుల్లో చేరాయి—అన్నీ ఆడవాళ్ళు రాసినవే

ఉత్సాహంగా ప్రతి ఉత్తరాన్నీ ఎంతో శ్రద్ధతో చదివింది సమీర.

వాటిల్లో ఎక్కువ భాగం ఉత్తరాలు జీవిత సమస్యనుగూర్చినవే— కొందరు దిక్కులేని అనాధలు, మరి కొందరు సవతితల్లి పోరుపడలేక యింటినుంచి ఎలాగోలా బయటపడి జీవించాలని ఆశతో రాసినవి.

దైవసమానులైన సమీరగారికి,

నేను అయిదో తరగతి వరకూ చదువుకొన్నాను అమ్మపోయాక చదువు మాన్పించేశాడు నాన్న. మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు· ఇంట్లో అన్ని పనులు నేనే చెయ్యాలి. పిన్ని నన్ను శత్రువులా చూస్తుంది. కడుపునిండా తిండి. కంటినిండా నిద్ర, ఒంటినిండా బట్ట వుండటం లేదు. నాకిప్పుడుపదమూడేళ్ళు—నాన్ననాకు పెళ్ళి చేసేటట్టు కన్పించడం లేదు· దయచేసి నాకోదారి చూపించి పుణ్యం గట్టుకోండి.

ఇట్లు
అభాగ్యురాలు—భవాని

పేర్లూ కష్టాలు వేరుగాని సగానికి పైగా యిదే మూసలో రాసిన వుత్తరాలే వున్నాయి.

మరికొన్ని అనాథ స్త్రీలు రాసినవి.

స్త్రీలపాలిట కల్పవృక్షమైన సమీరగారికి,

నేను నాఅన్నవాళ్ళలేని వంటరిదాన్ని బతుక్కోసం వాళ్ళింట్లోను వీళ్ళింట్లోనూ పనులు చేసుకొని గడుపుకొస్తున్నాను. దేవుడి దయవల్ల ఒక పూటైనా కడుపు నిండుతోంది. కాని నాలోని ఆడతనమే నాకు శత్రువుగా తయారౌతోంది. యజమానుల ఆకలిచూపులకు తట్టుకోలేక పోతున్నాను. దినదినగండంగా రోజులు గడుస్తున్నాయి నాకు మరోదారి చూపితే మీమేలు మరువలేను.

—లక్ష్మి.

కాస్త అటూయిటూగా ఆరేడు ఉత్తరాలు యిలాగే వచ్చాయి.

రెండు మూడు ఉత్తరాలు మాత్రం చాల విభిన్నంగా వున్నాయి. అలాంటి వాటిల్లో ఒకటి సరస్వతి వ్రాసిన ఉత్తరం. ఆంధ్రా కోస్తా జిల్లాలోని ఓ మారుమూల పల్లెనుండి రాసింది

సహృదయులైన సమీరగారికి, నమస్కారం.

స్త్రీ సమస్యలపట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకుని వాటిని మానవతా దృష్టితో మీరు పరిష్కరించి, వారికో జీవిత గమ్యాన్ని చూపించదల్చుకున్నందుకు చాల సంతోషంగావుంది. ఈ స్వతంత్ర భారతదేశంలో ఏ స్వతంత్రమూ లేకుండా అంధకారమయ జీవితాన్ని గడుపుతూన్న వారెందరో వున్నారు. అటువంటి వారికి మీవంటివారు ఆదర్శమూర్తులే కాదు. ఆశాజ్యోతులుకూడ.

దారిద్ర్యరేఖకు అట్టడుగున మిగిలిపోయిన ఎన్నో గ్రామాలలో మా గ్రామం ఒకటి. శుభ్రమైన రోడ్లు, భవనాలూ ఎలావుంటాయో ఇక్కడి చాలమందికి తెలీదు. రైలు, బస్సు వంటి వాహనాలెక్కనివాళ్ళూ

చాలమందే వున్నారు. అటువంటి గ్రామంలో పుట్టిన దగ్గర్నించీ కాలం గడుపుతున్న నేను నూతిలోని కప్పలాగే బ్రతుకుతున్నాను.

నాన్న స్కూలు మాస్టర్‌గా చేస్తూ క్షయవ్యాధితో మంచంపట్టి పోయారు. ఆనాటికి నేను టెంత్‌పాసయ్యాను. నేనే మొదటి సంతానం నా తర్వాత యిద్దరు చెల్లెళ్ళు. చెప్పుకోదగ్గ బంధువులులేరు. నాన్న పోయాక అమ్మ, నేను యిద్దరు చెల్లెళ్ళూ వంటరి పక్షుల్లా మిగిలి పోయాం. ఉన్నదొక్క తాటాకుయిల్లు అదే తలదాచుకోడానికీ, పరువు బజారుపాలవకుండా చూసుకోడానికీ.

నాన్న నాకు ఇచ్చిన ఒక్కగానొక్క ఆస్థి చదువే. నాన్న నేర్పించిన ఆ చదువునే ఆలంబన చేసుకున్నాను. బడిపిల్లలకు ప్రైవేట్లుచెప్పి వారిచ్చిన దాంతో నలుగురున్న యీ కుటుంబాన్ని లాక్కొస్తున్నాను. అది తప్ప యీ పల్లెలో మధ్యతరగతి వాళ్ళు చేసే మరోపని కన్పించలేదు. నాకిప్పుడు ఇరవైరెండేళ్ళు. మనోవ్యాధితో మంచంపట్టినా అమ్మ, లోక మంటే ఏమిటో తెలియని అమాయకపు చెల్లెళ్ళూ. ఉద్యోగంకోసం ఎంప్లాయ్‌మెంట్‌లో రిజిస్ట్రేషన్ చేయించి నాలుగేళ్ళయింది. ఇంత వరకూ ఒక్క పిలుపూలేదు. అన్నిటా బ్రతుకుబారమైపోతున్న యీ రోజుల్లో మీ ప్రకటన నామనసులో ఆనందపు పన్నీరును చిలకరించింది. ఈ తక్కువ చదువుకు ఉద్యోగమిప్పించమని మిమ్మల్ని కోరలేను యీ కుటుంబపు ఆర్థిక సమస్యను చక్కదిద్దమని అడగనూలేను. ఒక మగ దక్షతకూడాలేని యీ యింటిపరిస్థితి మీకు ఆప్తులుగా భావించి వ్యక్త పరచాను.

సహృదయంతో అర్థంచేసుకుని యీ సోదరికోదారి చూపగలిగితే యీ చిన్ని గుండెల్లో వుండేది దైవంకాదు. సమీర ప్రతిమే అని మర్చి పోకండి

అభాగ్యసోదరి — సరస్వతి.

సుదీర్ఘమైన యీ లేఖమాత్రం సమీరను కదలించివేసింది. అదే లేఖను నాలుగైదుమార్లు చదివింది. ప్రతిఒక్కమారూ ఆమెకు సరస్వతి గుండెల్లోని ఆవేదన, ఆర్ద్రత ఒక్కొక్కప్పుడు ఒక్కోరకంగా ద్యోతక మయ్యాయి.

సంఘంలోని ఒక సామాన్యవ్యక్తిగా తను ఓ యింటి ఆర్థిక సమస్యను చక్కదిద్దలేదు. అయితే చీకటిబ్రతుకుల్లో కాసింత వెలుగు నైనా ప్రసరింపజేయాల్సిన సాంఘిక బాధ్యత తనకుంది. చమురింకి, కొండెక్కిపోతున్న దీపాలకు కాసింత చమురునైనా త్యాగంచేయాల్సివుంది. నిరాశా నిస్పృహలలో కుమిలిపోతున్న యువతకు చెయ్యి అందించి తూరుపు దిక్కులోని వెలుగునుచూపించే యత్నం చెయ్యగలగాలి.

అనుకోకుండా సమీర కళ్ళలో నీళ్ళు నిలిచాయాక్షణాన.

స్త్రీల ఉపాధికల్పనా కేంద్రాలలో కొందరికి చోటివ్వాల్సి వుంటుం దని ముందుగావే అందుకు సంబంధించిన అధికారులతో మాట్లాడి వుండటాన మొదటి రెండు తరహాలకు చెందినవారికీ యించుమించు ఒకే రకమైన సమాధానాలిచ్చే ఏర్పాటుచేసింది.

స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో బతకాలనుకున్నవారికి ప్రభుత్వంవారి స్త్రీ ఉపాధికల్పనా కేంద్రాలలో అర్హతనుబట్టి ఉపాధి చూపించబడు తుందనీ, అయితే మొదట్లో కొన్ని కష్టనష్టములు కోర్చవలసి వుంటుం దనీ, అందుకు సిద్ధపడినవారు తమ అంగీకారాన్ని తెలియజేస్తే వివరాలు పంపబడతాయనీ ఆ సమాధానంయొక్క సారాంశం.

ఆరకమైన సమాధానం మొదటి రెండుతరహాలకు చెందిన వీరికి పంపడం జరిగింది.

అయితే సరస్వతి విషయంలో మాత్రం ఆమె ప్రత్యేక శ్రద్ధ తీసుకోదలచింది దానికిగల కారణాల్లో మొదటిది అది ఒక కుటుంబానికి చెందినసమస్య. రెండోది సరస్వతి టెంత్‌వరకైనా చదివి వుండడం సరస్వతికి ఓ చిన్న ఉద్యోగం చూపించిరా చితికిపోతున్న ఓ సంసారం నిలబడుతుంది.

అందుకే స్వయంగా వెళ్ళి కలెక్టర్‌గారితో మాట్లాడింది. సరస్వతి రాసిన ఉత్తరాన్ని అమృతవల్లిగారికి చూపించి ఆమెకెలాగైనా సహాయం చేయమని అర్థించింది. కనీసం 'కుటుంబానికో ఉద్యోగం' పథకం క్రిందైనా ఆమెకుతగిన దారిచూపమంది. కలెక్టర్ అందుకులంగీకరించ డంతో ఓ గొప్ప సమస్యను పరిష్కరించినట్టుగా సంతృప్తిగా వూపిరి పీల్చింది. అది తను సాధించిన మొట్టమొదటి విజయంగా భావించింది.

గర్వంతో, రెట్టింపు ఉత్సాహంతో కార్యరంగంలోకి దిగింది.

★ ★ ★

17

కాలప్రవాహంలో రోజులూ, సంవత్సరాలూ దొర్లుకుపోతున్నాయి.

ఆ రోజుకి సమీర 'స్త్రీ చైతన్య సమాఖ్య' స్థాపించి అయిదు ఏళ్ళు.

తన గదిలో కూర్చుని కిటికీలోంచి సాలోచనగా ఆకాశం వంక చూస్తున్న సమీరకు స్వేచ్ఛగా ఎగిరే పక్షులు కన్పించాయి.

ఆమె మనసులో కలిగిన సంతృప్తి భావన ముఖంమీద సంతోష రేఖై భాసిల్లింది.

ఈ అయిదేళ్ళ కాలంలోనూ స్త్రీల సమస్యలను ఎన్నిటిని పరిష్క రించిందో లెక్కలేదు కొందరికి ఉపాధిని కల్పించింది. కొందరికి ఉపకార వేతనాలనూ. వృద్ధులకు వృద్ధాప్య పించనులనూ యిచ్చే ఏర్పాటు చేసింది. కట్నం సమస్యలను దంపతుల మధ్య ఏర్పడ్డ సమస్యలనూ కొన్నిటిని పరిష్కరించింది.

నిత్య తన కార్యాలయానికి వస్తున్న ఉత్తరాలకు జవాబిస్తోంది.

కొన్ని విచిత్రమైన కేసులూ సమస్యలు కూడా తనవద్దకు వచ్చాయి. వాటిల్లో కొన్నిట్నే తల్చుకుంటె నవ్వొస్తుంది. కొన్నిట్నే తల్చుకుంటే జాలేస్తుంది. అలా పరిచయమైన కొందరితో బంధుత్వాన్ని మించిన దగ్గరతనం ఏర్పడుతుంది.

సమీర ఆలోచనలు ఒక్కమారు గతంలోకి మళ్ళేయి—

రెండేళ్ళ క్రితం ఓ రోజు తనకోసం ఓ యువకుడొచ్చాడు.ఎర్రగా అందంగా, నాజూగ్గా వున్నాడు.

తన పేరు ఆనంద్ అనీ, ఏదో వూళ్ళో జూనియర్ కాలేజీ లెక్చరర్‌గా పనిచేస్తున్నాననీ పరిచయం చేసుకున్నాడు—అతడినెక్కడో ఎపుడో చూసినట్టనిపించింది సమీరకు—వెంటనే గుర్తుకు రాలేదు.

'చెప్పండి. నేనేం చెయ్యగలను మీకు !' అంటూ ఇంగ్లీషులో ప్రశ్నించింది.

'నాదో చిన్న సమస్య—ఐ మీన్ స్త్రీ సమస్యేలెండి' అని తొట్రుబ పడి, తన సమస్యను వివరించాడు.

పెళ్ళయి ఏడాదైందట. వేరింటికాపురం భార్యాభర్తల మధ్య కలహాలేమీలేవు. అత్తల, ఆడబడుచుల ఆగడాలేంలేవు. భార్యను అపు రూపంగా చూసుకుంటాడట. వారంరోజులుగా తనభార్య కన్పించటంలేదని అతని ఫిర్యాదు బంధువుల యిళ్ళకు వెళ్ళలేదని నిర్ధారించుకున్నాడట పోలీసు రిపోర్టిస్తే లేనిపోని అపోహలొస్తాయి. అల్లరౌతుందని భయం

స్త్రీ సమస్యల్ని పరిష్కరించడంలోనూ, స్త్రీలకు రక్షణ కల్పించ డంలోనూ మీ కృషిని పత్రికలద్వారా చూస్తూనే వున్నాను మీరు నాకు సాయపడగలననే నమ్మకంతో వచ్చాను. నా భార్యను వెదికించే బాధ్యతను మీమీదుంచుతున్నాను.'' అన్నాడతను గద్గదస్వరంతో. 'ఆమె వెళ్ళాక, అల్మారాలో యీ కాగితం దొరికింది' అంటూ ఓ కాగితాన్నందించాడు.

'నాగురించి వెదికే ప్రయత్నం చేయకండి ఈ అభాగ్యురాల్ని మర్చిపోండి సువర్ణ' అనిమాత్రం ఉందాకాగితంలో.

క్రిస్టల్ గ్యాస్ లైటర్ నిశ్చయమైన జ్యోతినిచ్చేది.
అదనపు ఖర్చు లేనిది.

• విద్యుచ్ఛక్తి అవసరం లేదు. • ఇంధనం అవసరం లేదు.
• బ్యాటరీ అవసరం లేదు. • 100% సురక్షితం.

జ్యోతి వెలగటానికి ఆటువంటివేమి అవసరంలేదు.
వాటర్ ప్రూఫ్ దీర్ఘకాలం మన్నేది.
స్టెయిన్‌లెస్‌స్టీల్ బాడీ
మరియు ABS ప్లాస్టిక్ బాడీలో లభిస్తుంది.
స్టెయిన్‌లెస్‌స్టీల్ బాడీ రూ. 42/-
ప్లాస్టిక్ బాడీ రూ. 36/-

2 సంవత్సరముల గ్యారంటీ

CRYSTAL®
ELECTRONIC
GAS LIGHTER

ఆంధ్ర ప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు PH 221198/34819
మహావీర్ ఎంటర్ ప్రైజెస్, తిలక్ రోడ్, హైద్రాబాద్-1

చైతన్యదీపాలు

'మీ చిరునామాయిచ్చి వెళ్ళండి. మా అసిస్టెంట్స్‌వచ్చి వివరాలు నోట్‌చేసుకుంటారు' అంది సమీర.

అప్పుడు గుర్తొచ్చిందామెకు అతనెవరో...ఏ పరిస్థితుల్లో పరిచయమైందీనూ. మనిషిలో కాస్త మార్పుండటంవల్ల తను వెంటనే పోల్చుకోలేకపోయింది. అతనూ తనను గుర్తుపట్టలేకపోయాడు. అంటే ...తను మారిందా ?

అతను వెళ్ళిపోయాక, అతనితో ఆరోజుల్లో ఏర్పడిన పరిచయం గుర్తొచ్చి నవ్వుకుంది.

'ఐ లైక్‌యూ మిస్ సమీరా, మీ స్నేహం అపూర్వం, పూర్వ జన్మ సుకృతం' అని రాసి కాగితం ఏరోద్వారా ఆనాటి ఫంక్షన్‌లో వర్తమానం పంపిన ఘనుడు. ఆ తర్వాతకూడ మరో రెండు వర్తమానాల్ని పంపేడు దొంగచాటుగానే. దస్తూరీనిబట్టి కాలేజీలో వెరిఫై చేసి, దొంగనుపట్టుకుంది తను.

ఓరోజు కాలేజీ ఆవరణలోనే తనవైపు దొంగచూపులుచూస్తున్న అతనిని దగ్గరకు రమ్మని సైగచేసింది. బెదురుతూనేవచ్చాడు.

'మీ తెలుగురైటింగ్ బావుంటుంది' అంది మెచ్చుకోలుగా.

'మీకెలాతెల్సూ' అతని ముఖంలో ఆశ్చర్యం.

సమీర నవ్వింది గలగలా—పారే సెలయేరల్లే. ఆ నవ్వులోని ఆకర్షణకు ముగ్ధుడై "ఎలా కనిపెట్టేరు" అన్నాడు ఆనందంగానే.

"కావాలనుకుంటే ఆమాత్రం కనుక్కోలేనా" అంది అతనివంక ఓరగాచూస్తూ.

వయసులోనూ,చదువులోనూ తనకంటే తక్కువయిన అతనికితన మీద యీ అభిప్రాయమేమిటో ఆమెకర్థంకాలేదు. స్నేహభావమే అయితే దానికి దాగుడుమూతలక్కర్లేదు. అదికాకపోతే......? ప్రేమా...? పైత్యమా...? వికారమా ?

"మీరు బియ్యే తెలుగు కదూ" అడిగింది. అవునన్నట్లు తలూపాడు.

'నాకోచిన్న సాయం చేయగలరా? మా స్టూడెంట్స్ పెట్టిన ఓ క్విజ్ పోటీలో కొన్ని ప్రశ్నలకు సమాధానాలు రావటం లేదునాకు—మీరు తెలుగు కాబట్టి చెప్పగలరు. ప్లీజ్ హెల్ప్‌మీ' అంది గోముగా.

'చెప్పండి' అన్నాడతను ధైర్యంగా.

కాస్సేపాలోచించి, ఓ కాగితం మీద నాలుగు ప్రశ్నలు రాసింది

1) స్త్రీల కోసం మొట్టమొదటి వచన పుస్తకం నేనే రాశాను అని చెప్పుకున్న రచయిత ఎవరు ?

2) వెన్నెట్లో కూచుని, చంద్రుడు అస్తమిస్తాడే! నిన్న ఉదయించలేదే! అనిపిడ్చే నిర్భాగ్యుణ్ణి నిన్ను చూశాను......స్త్రీ వాళ్ళో ఎన్నాళ్ళు కూచుంటుంది ? చంద్రుడెంతసేపు వెలుగుతాడు ? వెలిగితే...నిలిస్తే . ఈ సౌందర్యం భరించగలవా .. నాయనా" అని తన స్త్రీ పాత్రద్వారా వేదాంతం బోధించిన సాంసారిక విప్లవ సాహిత్య సామ్రాట్టు ఎవరు ?

3) "......విలాసినుల సహలాప సహాసన సహయానములు బంధ సమములుగావే" అన్న కవి ఎవరు ?

4) "నీ కనురెప్పకొసలనొక చినుకైన కదలనీ
ప్రళయ కాలానంత భయ దపాధోరణి వలె
విశ్వమెల్ల ముంచెత్తు సుమ్మా' అన్న వైతాళికుడెవరు ?

ఆ ప్రశ్నల్ని చూసి తెల్లమొహమేశాడతను.

ఫర్వాలేదు—గుర్తుతెచ్చుకొని సాయంకాలంలోగా చెప్పగలిగితే చాలు చెబ్తారు గదా" అంది.

తలూపి వెళ్ళిపోయాడు. అంతే! ఆ సాయంత్రం కాదుగదా మరో మూడ్రోజుల వరకూ కళ్ళబడలేదు. నాలుగోరోజున తప్పించుకు పోతూంటే తనే పిలిచింది.

"ఆ రోజు... మా పూర్ణించి అర్జంటుగా కబురొస్తేనూ..!' అంటూ ఏదో చెప్పబోయాడు. నవ్వేసి, తన పుస్తకంలోని ఒక కాగితం అతనికందిస్తూ "చూడండి. నేనే కనుక్కున్నాను వాటికి జవాబుల్ని కరక్టేనా?" అడిగింది.

ఆత్రుతగా ఆ కాగితంవంక చూశాడు. సమాధానాలు వరసగా వున్నాయి.

1) కందుకూరి వీరేశలింగం పంతులుగారు. 2. గుడిపాటి వెంకట చలం 3. నన్నయ్య 4. దేవులపల్లి కృష్ణశాస్త్రి. అతని ముఖం పాలిపోయింది. అయినా ఓటమిని కప్పిపుచ్చుకుంటూ కరెక్టుగానే రాశారు. అన్నాడు నవ్వుతూ.

'ఏమైనా మీ వంటి వారిదగ్గర తెలుగు నేర్చుకోవాలి" అంది కవ్వింపుగా.

ఏడుపు నవ్వు నవ్వి, అలాగే అంటూ అర్జంటుగా జారుకున్నాడు. అంతే! ఆ తర్వాత కల్పుకోలేదు. అప్పటికప్పుడు మళ్ళీ—

'ఆ సంఘటనలను గుర్తుతెస్తే ఏమయ్యేవాడో మానవుడు!' అనుకుంది.

మరో నాల్గు రోజుల్లో తన ప్రమేయం లేకుండానే తన అసిస్టెంట్సు విడదీసేరాతని చిక్కు సమస్యని

భర్తమీద ప్రేమ వున్న సువర్ణ ఎదురింటి పెళ్ళికాని కుర్రాడితో లేచిపోయిందనీ—దానిక్కారణం ఆనంద్‌లో పుంసత్వం లోపించడమేననీ—

అది చెబుతూ పడిపడి నవ్వుకున్నారు సమీర అసిస్టెంట్లు.

★ ★ ★

18

ఆ రోజు పోస్టులో వచ్చిన ఉత్తరాలలో ఒక కవరు సమీరను ఆకర్షించింది. దానిపైనున్న దస్తూరి తనకు పరిచయమైనదే- కవరు వెనక్కు తిప్పి చూసింది· ఫ్రమ్ ఎడ్రసు లేదు—ఆత్రంగా కవరువిప్పింది అది మాధురి రాసింది.

సమీరా!

ఎన్నాళ్ళయిందే నిన్నిలా చనువుగా సంబోధించి! పేపర్లలో నువ్వు చేసేఘనకార్యాలు(వ్యంగ్యం కాదు) చదివినపుడూ, నీపేరు చూస్తున్నపుడూ నిన్ను చూస్తున్నట్టే అనిపిస్తున్నది నాకెప్పుడూ. ఎప్పటికప్పుడు నువ్వు సాధించిన విజయాలకేనా అభినందించాలనుకుంటాను—ఒక్క అభినందన తెల్పి ఊరుకోనేంత దూరమైందా మన స్నేహం? స్వేచ్ఛగా, మనసుకు నచ్చిన పనిని చేస్తూ అందులో వుండే సంతృప్తితో జీవిస్తున్న నిన్ను చూస్తుంటే నాకెంతో గర్వమని పిస్తూంటుంది. దేనికైనా అదృష్టం వుండాలి.

నా అదృష్టానికొచ్చిన లోటేమిటని నువ్వనుకోవచ్చు ఊహ తెలిక ముందే తల్లి ని పోగొట్టుకున్నా డాడీ పెంపకంలో అల్లారుముద్దుగానే, అతి స్వేచ్ఛగానే పెరిగాను. డబ్బుకెప్పుడూ లోటులేదు. అయితే మన సుకు నచ్చినపని చేసుకుని ఆనందించడంలో నీకున్న స్వేచ్ఛలో నాకు వెయ్యోవంతుకూడ లేదంటే నమ్ముతావా? కోయిల కంఠమని నువ్వు మెచ్చుకుని నువ్వు పదేపదే పాడించుకున్న యీ కంఠం రాగాలు పలకడం మానేసి ఎన్నేళ్ళయిందో! సంగీతంలో ప్రావీణ్యతను సంపాదించుకుని ఆ ఆనందంలో, తన్మయత్వంలో రాగాలలో రసానుభూతిని పొందాలనుకున్న నా ఆశలు ఆశలుగానే మిగిలిపోయాయంటే నమ్మగలవా? ఆయనొక పెద్ద బిజినెస్‌మాగ్నెట్. సంగీతమంటే ఆయనకిష్టం వుండదు. భార్య సంగీత కచ్చేరీలుచేస్తే క్లబ్బులో కేబరేడ్యాన్సు చేసినంత అవమానంట ఆయనకి. నా పరిస్థితినిప్పుడు వూహించుకుంటున్నావనుకుంటాను. నాలో నిరాశ వంటరితనం, బిజినెస్ కమ్ముకున్నపుడల్లా ఒక రవిశంకర సితార్, ఒక బాలమురళి తిల్లానా, ఒక హరిప్రసాద్‌చే రాసియావ్లూటూ, ఒక జేసు దాసు కీర్తన, ఒక పంకజ్ ఉదాస్ గజల్—ఇవే నన్ను మనిషిగా పునరుజ్జీవింపజేస్తున్నాయి. ఆ కేసెట్లన్నీ నా ఒక్కదానికే పరిమితం. కళాసృష్టి అంటే ఆత్మ అంతరాళాల్లోంచి అందాన్ని బైటకిచ్చేది. దానికో రూప మిచ్చి, కట్టేసి మాయం కాకుండా జీవింపజేసే నేర్పు ఒక్క కళాకారుడికే వుందని ఎక్కడో చదివినగుర్తు.

—సారీ. ఇన్నాళ్ళతర్వాత ఉత్తరంరాస్తూ యీ సొదంతా రాస్తున్నందుకూ, నా యీ నిరాశామయ జీవితంలోని అంశాలను ఏకరవు పెడుతున్నందుకూ విసుక్కోకు. నువ్వుకాక యింకెవరున్నారు యీ మనసులోని మాటని చెప్పుకునేందుకు? నేనన్నివిధాలా సుఖంగా వున్నానని డాడీ అనుకుంటున్నారు ఇవన్నీచెప్పి ఆయనను బాధపెట్టడం నాకిష్టంలేదు

ఏమైనా నువ్వు చేస్తున్నపని గొప్పది. అందుకునిన్ను మనసారా అభినందిస్తున్నా. ఎప్పుడేనా నీకు వీలుచిక్కినపుడు యీ స్నేహితానికోసం ఓ రెండునిముషాలు వెచ్చించి ఉత్తరం రాయగలిగితే అది యీ ఏడాది బ్రతుకులో స్వాతిజల్లే.

నీ—మాధురి

సుదీర్ఘమైన ఆ ఉత్తరం చదివి భారంగా నిట్టూర్చింది సమీర.

* * *

19

'ఎవరో నవీన్ బాబంటమ్మా—మిమ్మల్ని చూడాలంటున్నారు"



COFFEE BOARD

మంచి నాణ్యమైన
కాఫీ గింజలు మరియు
ప్యూర్ కాఫీ పొడరు నిర్ణీతమైన
ధరలకు ఈ క్రిందివారినుండి కొనండి.

1 ఇండియా కాఫీడిపో, కాఫీ బోర్డు, 5-9-324, గన్ ఫౌండ్రీ, హైదరాబాద్-500001.
2. ఇండియా కాఫీ హౌస్, కాఫీ బోర్డు, ఎ. పి. లెజిస్లేటివ్ అసెంబ్లీ, హైదరాబాద్-500486.
3 ఇండియా కాఫీ హౌస్, కాఫీ బోర్డు, ఎ పి. సెక్రటేరియట్, సైఫాబాద్. హైదరాబాద్-500004.
4. ఇండియా కాఫీ హౌస్, కాఫీ బోర్డు, తిరుమల, తిరుమలహిల్స్-517504
5 ఇండియా కాఫీ డిపో, కాఫీ బోర్డు, కమర్షియల్ కాంప్లెక్స్, క డ ప.
6 ఇండియా కాఫీ డిపో, కాఫీ బోర్డు, 26-15-27, మెయిన్ రోడ్డు, పారిజాత బిల్డింగ్సు, విశాఖపట్నం-530001.
7. ఇండియా కాఫీ హౌస్, కాఫీ బోర్డు, టి.టి.డి. బస్సుస్టాండు, తిరుపతి-577501.
8. ఇండియా కాఫీ డిపో, కాఫీ బోర్డు, 12-24-2, జరధ్వజ్, వీరభద్రటాకీస్, రాజమండ్రి-1.
9. ఇండియా కాఫీ రూమ్, కాఫీ బోర్డు, 27-21-19, కాశేశ్వరరావు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-530002.
10. ఇండియా కాఫీ డిపో, కాఫీ బోర్డు, శ్రీ లక్ష్మి రైస్‌మిల్ ఎదట, గుడి వీధి, కాకినాడ-533001
11 ఇండియా కాఫీ డిపో, కాఫీ బోర్డు, 8/652, స్టేషన్ రోడ్డు, వరంగల్-506002

కాఫీ బోర్డు
బెంగుళూరు.

చైతన్యదీపాలు

అంటూ వచ్చాడు వీరయ్య.

'పంపించు లోపలికి' అంది సమీర. రాస్తున్నదల్లా ఆగి పెన్ను మూతేస్తూ, ఫ్లాప్‌డోర్ తెరుచుకొని లోపలికొస్తూ 'నమస్కారంమేడం' అన్నాడతడు చేతులు జోడిస్తూ.

'నమస్కారం రండి. కూర్చోండి. అంటూ కుర్చీ చూపించింది. అతనాశ్చర్యంగా ఆమెవంక చూశాడు. ఆమెకూడా అదే పరిస్థితిలోవుంది. చటుక్కున గుర్తొచ్చి, 'మీరు...రమణి అన్నయ్య కదూ' అడిగింది.

'అవును—నాపేరు నవీన్. మిమ్మల్నెక్కడో చూశాననుకుంటు న్నాను—

ఇప్పుడు గుర్తొచ్చింది. నన్ను బాగానే గుర్తుంచుకున్నారే' అన్నాడు.

నవ్వేసి, మీరొచ్చిన పనేమిటో చెప్పండి' అంది.

నవీన్ కాస్సేపు మౌనం వహించి,'సమీరంటే మీరేనని నాకింత వరకూ తెలీదు—రమణి పోయిన కొత్తలో మీరంతా పత్రికాఫీసు ముందు ప్రదర్శనలిచ్చి, ఘెరావ్‌లు చేసి ఆ రవీంద్రను ట్రాన్స్‌ఫర్ చేసేవరకూ నిద్రపోలేదన్న సంగతి నేనింకా మర్చిపోలేదు—కానీ ఆ సమీరే మీరని... ఏమైనా నేను రావల్సిన చోటుకే వచ్చాను—నిర్భయంగా మా సమస్యను మీ ముందుంచుతాను'' అంటూ ఆగాడు. ఈలోగా వీరయ్య రెండు కప్పులతో కాఫీ తెచ్చి వారి ముందుంచాడు.

కాఫీలయ్యాక నవీన్ చెప్పడం మొదలుపెట్టాడు.

''మీకు తెలుసోలేదో మా అమ్మా నాన్నలకు సంతానం మేం ముగ్గురం. నా తర్వాత యిద్దరు చెల్లెళ్ళ—చెల్లెళ్లిద్దరూ నా రెండు కళ్లూ అనుకునే వాడిని. రమణిసంగతి మీకు తెల్సిందే. రెండో చెల్లాయి పేరు విజయ. ఇంటికి పెద్దవాడిగా కొడుకుగా నేనసమర్థుడినే అయినా నాన్న మాత్రం చెల్లాయికేం లోటు చెయ్యలేదు. తలకుమించి అప్పు చేసినా మంచి సంప్రదాయమైన సంబంధమే చేశాడు. పెళ్లయి మూడేళ్లయింది—'' అంటూ జరిగినదంతా వివరంగా చెప్పి ఎదురైన సమస్యను సమీరముందుంచాడు.

ఒక్క క్షణం ఆగి, ఆమె ఏం మాట్లాడకపోవడం చూసి,బహుశ ఇదో పెద్ద జీవిత సమస్యగా మీ కనిపించక పోవచ్చు. యిటువంటివెన్నో సగటున ప్రతి నాలు కుటుంబాలలోనూ ఒక కుటుంబంలో జరుగుతూనే వుండొచ్చు. ఆ మాటకొస్తే పూర్వం నుండి కుటుంబంలో స్త్రీయిష్టాయిష్టాలకు, మాటలకు అంత విలువ వుండేదేకాదు. బహుశ యిప్పుడున్నంత స్త్రీ చైతన్యం అప్పట్లో వుండేదికాదేమో! అది వేరేసంగతి మా విజయసంగతి చెప్పానుగా ఎంత సున్నితమైన మనసో... ఎంతభావుకతో. ఎన్నాళ్ళనుంచి అనుభవిస్తోందో ఆ ఆ వే ద న. ఆమెలోనిమార్పు కనిపెట్టి నేను నెమ్మదిగా అడిగేసరికి కన్నీళ్ళకడలే అయింది. ఇది సున్నితంగా తేల్చాల్సిన సమస్య. మీకేమైనా పరిష్కార మార్గం తోచవచ్చని వచ్చాను.'' అన్నాడు.

వివరాలన్నీ అడిగి నోట్‌చేసుకుని, మీరు నాలుగు రోజులాగిరండి.'' అంది సమీర.

ఆమెమాటలు ఆశాజనకంగా అన్పించలేదు నవీన్‌కి.

బొమ్మలాలేచి బయటకొచ్చేశాడు.

★ ★ ★

20

చదువుతున్న మాక్సిమ్‌గోర్కీ 'మదర్' పుస్తకం మూసేసి పక్క మీదికి చేరింది సమీర. ఆమె ఆలోచనల్లో మాధురి నెమ్మదిగా చోటు చేసుకుంది. తన ఆనందానికి అభివృద్ధికి ఆటంకాన్ని కలిగించే చిన్ని

సమస్యనుకూడ స్త్రీ పరిష్కరించుకోలేక పోతూందంటే స్త్రీ అబలకాక ఏమిటి? సంగీతమంటే ప్రాణమిచ్చేమాధురి పెళ్లిచేసుకున్న పాపానికి తన సంతోషాన్నీ యిష్టాన్నీ చంపేసుకుని జీవితంతో రాజీ పడిపోతూంది. కారణం సంసారం, భర్త, పిల్లలు సంఘజీవనం. ఇవన్నీ ఆమెను బంధీ చేస్తున్నాయి. సున్నితమైన కోర్కెల్నికూడ చంపేస్తున్నాయి.

క్రమంగాసమీర ఆలోచనల్లోంచి మాధురి తప్పుకుని విజయ ప్రవేశించింది.

కలిగిన కుటుంబంలో అత్త, ఆడుబిడ్డలు వున్నయింట మహ లక్ష్మిలా కాలుపెట్టింది. అందము, హోదా, వున్న భర్తకు భార్యగా స్థిరపడింది. తాళాలు చేతికిరాకపోయినా యింటిపనంతా చేతికొచ్చింది. భర్తతో గడిపే కొద్ది సమయంలోనే ఆనందాన్ని పొందేది. క్రమంగా ఆ ఆనందంకూడ క్షీణించిపోసాగింది. పై సంపాదనకు అలవాటుపడ్డ భర్త తాగుడుకికూడా అలవాటుపడ్డాడని ఆలస్యంగా గ్రహించింది. అప్పటికే భార్యకంటె స్నేహితులే హితులయ్యారతనికి. అర్థరాత్రి ఎప్పుడో రావడం, వంటిమీద స్పృహలేనిస్థితిలో నిద్రపోవడం. ఎవరికి చెప్పుకుంటుంది తనగోడు ?

సమీర కళ్ళ ముందు ఒక్కసారి నవీన్ ముఖం కన్పించింది. అంతర్ జ్ఞానంతో మెరిసే ఆ కళ్ళల్లో ఎక్కడో నిరాశ! ఆ మనసులో చెల్లెలంటే ఎంతటిప్రేమో!

తన నమస్యను పరిష్కరించగలిగితే ఎంత ఆనందిస్తాడతను ? అయితే అది అయ్యేపనేనా ?

చటుక్కునలేచి ఒక్కమారు అతడిచ్చిన వివరాలు పరిశీలించింది. భార్యాభర్తలమధ్య కలతలులేవు. అత్తపోరులేదు ఆర్థికసమస్య అసలే కాదు. సమస్యంతా అక్రమసంపాదనవల్ల, చెడుస్నేహితులవల్ల తాగుడు వ్యసనానికి బానిసైపోవడమే.

సమీర మనసులో మెరుపులాంటి ఓ ఆలోచన మెరిసింది అంతే. అతని ఉద్యోగవివరాలు మరోమారు చూసింది. సంతృప్తిగా నిట్టూర్చింది విజయ సమస్యకు పరిష్కారం చూపడంలో తను గెలిచినట్టే !

★ ★ ★

21

''కనకానికి పెళ్ళట మీకుతెలుసా?'' అడిగింది ఝాన్సీ.

ఝాన్సీ సమీర అసిస్టెంటు

'తెలీదు' అంది సమీర.

'కట్నం ఎనిమిదివేలుట'

ఈమారు నమ్మలేనట్లుచూసి, 'నిజమా?' అంది సమీర.

'పెళ్ళికొడుకు మాకు దూరపుబంధువే అలా తెల్సిందీవిషయం ' అని కాస్సేపాగి, 'ప్రేమపెళ్ళికూడనూ' అంది ఝాన్సీ

సమీరకు యిక ఆ పైమాటలు విన్పించలేదు. ఆమె మనసు చుట్టూ ఎన్నో ఆశ్చర్యార్థకాలు! ప్రేమ పెళ్ళిళ్ళు చేసుకోవచ్చు, కట్నమిచ్చి పెళ్ళిళ్ళు చేసుకోవచ్చు కానీ కనకం యిలా చేస్తోందంటేనే ఆశ్చర్యం !

ఒక సందర్భంలో కనకం తమ ఉద్యమానికి సహకరించింది. సరిగ్గా ఏడాదిక్రితం కనకం తనకోఉత్తరం రాసింది. అది తన అక్కకు కలిగిన ఒక అన్యాయంగురించి. కనకంఅక్క తిరుపతమ్మ పెళ్ళయిన రెండేళ్ళకే ఆత్మహత్యచేసుకుంది. ఆ ఆత్మహత్యకు కారణం కట్నం! పెళ్ళిపీటలమీద యిస్తామన్నకట్నం పూర్తిగా యివ్వకుండా నాలుగువేలు బాకీపెట్టాడు తిరుపతమ్మ తండ్రి. ఆ క్షణాన వూరుకున్నా ఆ తర్వాత కూడ అతడేం ఆ సంగతి ఎత్తకపోడం, రెండుసంవత్సరాలైనా ఆ బాకీ తీర్చకపోడంతో తిరుపతమ్మ అత్త, భర్త ఆమెనాసొమ్ముకోసం వేధించ సాగేరు.

రావమ్మ చల్లగా!

ఏమి త్రాగెనో యేమొ
ఎర్రబారిన కనుల యేతెంచి 'రక్తాక్షి'
రక్తమే కురిసింది ఘోరాతిక్రూరముగ !
తనె బాధపడె నేమొ—చీకటైపోకుండ
చిరు దీపమును కూర్చి
విస్తరించి వెలుంగు వెళిపోవునల్లదే—

ఏ తెంచు 'క్రోధనా'
నీ దిపుడు పాలన.
అరువదేడులు నీవు కాల భ్రమణముచేసి
ఎంతగానో యెదిగి ఏతెంతు వీనాడు—
మనసులో ఊహలో మార్పు చెందితివంచు
మానవత గుర్తెరిగి మంచి పంచెదవంచు
కష్టనష్టాల్లేవి కలిమి గూర్చెదవంచు
సుష్టుగా అందరికి శుభము కూర్చెదవంచు
నీకు స్వాగతమీయ నిలుచుంటి మీనాడు
రావమ్మ క్రోధనా, రావమ్మ చల్లగా !
అవని విధ్వంసానికి
అగ్రరాజ్యాధిపులు
పోటీలలో మునిగి పొంచి నిలుచున్నారు—
'ఎవరిచ్చితిరి మీకు ఈ వినాశన హక్కు?'
అని నీవు ప్రశ్నించి, అదలించి బెదిరించి
కనులెర్రజేసైన అనువుగా పోరాడి
అవని శాంతిని కూర్చ నాయత్తవై రమ్ము—
రావమ్మ క్రోధనా, రావమ్మ చల్లగా !

— మేకా సుధాకరరావు

పరిస్థితి విషమించడంతో తిరుపతమ్మ ఈ విషయం తండ్రికి వివరంగా ఉత్తరం రాసింది. పిల్లకు పెళ్ళవ్వాలని మాటంటే యిచ్చాడు గానీ తిరుపతమ్మ తండ్రికి ఆ సొమ్మను సర్దేశక్తిలేదు—అందుకే అతను నిమ్మకు నీరెత్తినట్లుండిపోయాడు. ఎన్ని ఉత్తరాలు రాసినా తండ్రి నుండి జవాబు రాకపోవడంతో చివరిసారిగా ''మీరివ్వని పక్షంలో నా చావు ఒక్కటే దీనికి పరిష్కారం—ఈ బాధల్ని భరించేకంటే అదే నయమని అన్పిస్తోంది.'' అంటూ రాసింది—మరో నెలలోనే ఆమె కిరసనాయిల్ పోసుకుని అగ్నికాహుతై పోయింది—

''మా అక్క మరణానికీ చావే కారణం—అక్క నాన్నకి రాసిన ఉత్తరాలే సాక్ష్యం, పాపిష్టి డబ్బుకాసపడి మా అక్కను బలి తీసుకున్నాడు. అతడిని శిక్షించక్కరలేదు—కనీసం కట్నం క్రింద తీసుకున్న నాలుగు వేలన్నా తిరిగి యిప్పించండి'' అంది కనకం తనదగ్గరకొచ్చి ఏడుస్తూ—ఆ మర్నాడే తనతండ్రిని కూడ తీసుకొచ్చిందిసాక్ష్యాధారాలతో సహా.

ఆమె తండ్రిని చూసే సరికల్లా సమీరలో కోపం ఉవ్వెత్తున లేచింది. అయినా నిలదొక్కుకుని అనునయంగా అంది.

''మీరడిగిన దానిలో న్యాయం లేకపోలేదు—అది వేరే సంగతి కానీ ఈ చావుకి కారణం మాత్రం ఆమెభర్త, అత్త మామలూ కాదు—మీరు వెయ్యి అబద్ధాలూ, వెయ్యిమోసాలూ చేసి పూర్వులెవరో పెళ్ళి చెయ్యమన్నారని వారి దారిలో వెళ్ళి శక్తికి మించిన సంబంధం

చూసి ఆమె గొంతు కోసింది మీరే—కనీసం ఆ దుస్థితిలో ఆమెను ఆ చెర నుండీ విడిపించి తెచ్చినా ఈ దుర్ఘటన జరిగివుండేది కాదు—మీలాంటి వాళ్ళకి కావల్సింది కూతురు సుఖంగా కాపురం చేసుకోడం కాదు—ఎంతో కొంత డబ్బుతో ఆమెను వదిలించుకోడం.

ఆవేశంగా ఆమె అనేసరికి బిక్కచిక్కి చచ్చిపోయాడతడు—ఆ తర్వాత 'తప్పంతా నాదే' అని ఏడ్చాడు.

తిరుపతమ్మ భర్త గవర్నమెంటు ఉద్యోగి అవటం వల్ల ఎలాగో బెదిరించి ఆ సొమ్మును తిరిగి యిప్పించగలిగింది.

ఆ గాయమింకా మానకుండానే యిప్పుడు కట్నం యిచ్చి మరీ ప్రేమించిన వాడిని పెళ్ళాడబోతోంది కనకం.

ఎప్పటికి పోతుంది స్త్రీలలో ఈ పిరికి తనం ?

ఎన్నాళ్ళకొ మార్పువస్తుంది యిటువంటి వారిలో.

అసలీలోపం ఎక్కడుంది?

సమీర మస్తిష్కం నిండా ప్రశ్నలే.

★ ★ ★

22

'గుడ్ మార్నింగ్ మేడమ్'

తలెత్తి చూసింది సమీర—

గోధుమరంగు లాల్చీ, తెల్లపైజామా. కళ్ళజోడూ, భుజానికి వేలాడే గుడ్డ సంచీ—విలక్షణంగా వున్నాడు

'రండి' అంటూ తనకెదురుగా వున్న కుర్చీ చూపింది.

కూర్చుని, ఆమె కళ్ళలోకి ఆతృతగా చూశాడు నవీన్.

'కాఫియా, టీయా ఏం తీసుకుంటారు' అడిగింది సమీర.

'అవి తర్వాత— ముందు మా సమస్య గురించి ఏం ఆలోచించారో చెప్పండి'

'జీవిత సమస్య. అందులోనూ సున్నితంగా వ్యవహరించాలన్నారు—అంత తొందరైతే ఎలా'

'కానీ మా విజయ...దాని పరిస్థితి ఊహిస్తూంటే . ....'

'డోంట్ వర్రీ—మీ సమస్యకు పరిష్కారం దొరికినట్టే—కార్య రూపంలోకి రావడానికి మరో రెండు నెలలు పట్టొచ్చు''

ఆ మాటలకు నవీన్ కళ్ళు ఆనందంగా మెరవడం గమనించింది

''థాంక్యూ మేడమ్ అదెలాగో తెల్సుకోవచ్చా—''

'ఓ యస్, సావధానంగా తెల్సుకోవచ్చు, కాఫీయా, టీయా' అడిగింది.

'భలేవారే కాఫీ యిష్టం. టీ ఫర్వాలేదు' అన్నాడు. ఇంతలో ఓ అమ్మాయి సమీరదగ్గరకొచ్చి, ఇంకో ఆరు పేజీలు మిగిలిపోయాయండీ టైప్ చేయడానికి. రేపు కంప్లీట్‌చేసేస్తా' అంది,

'ఫర్వాలేదమ్మా—అది సబ్‌మిట్ చేయడానికి యింకా నాలుగు రోజుల టైముందిగా. వెళ్ళిరా అంది సమీర.

ఆమె వెళ్ళాక, ''సాంఘిక సంక్షేమ మంత్రిణిగారొస్తున్నారుగా మా సంస్థ ఆశయాలు, విజయాలు తెలుపుతూ ఒక నివేదికను ఆమెకు సమర్పించాలనుకుంటున్నాం' అంది.

''మంచిదే. కానీ ప్రయోజన ముంటుందంటారా''

'మనం చేయాల్సింది మనం చేయడమే. ప్రయత్నం లేకుండా ప్రయోజనమాసించడం అవివేకమని నా అభిప్రాయం' అంది.

నవీన్ వెంటనే ఏం మాట్లాడలేదు. కాస్సేపాగి, ''ఇప్పుడొచ్చిన ఈ అమ్మాయి......'' అంటూ ఏదో ప్రశ్నించబోయాడు.

'నా అసిస్టెంట్—ఖాళీ సమయాల్లో నాకు సాయపడుతుంది—నేను వారికిచ్చేదేం లేదు—కానీ వారి సాయం లేనిదే నా యీ ఉద్యమం కుంటుబడిపోతుందని మాత్రం చెప్పగలను' అంది

చైతన్యదీపాలు

కాఫీలు తాగుతూన్నపుడు విజయ సమస్యను తానెలా పరిష్కరించాలనుకున్నదీ చెప్పింది సమీర.

'గుడ్ అయిడియా చూశారా నాకు తట్టనేలేదు.' అన్నాడు.

చెడుసావాసాలకు దూరంచేస్తే మనిషి బాగుపడొచ్చు. ఆ వూరి నుండి విజయభర్తను బదిలీచేయిస్తే అటు చెడుసావాసాలకూ దూరం చేసినట్టౌంటుంది. ఇటు వేరింటి కాపురమవడంవల్ల భార్యమీద ప్రేమ పెరిగి ఆమెమాటకు విలువివ్వనూవచ్చు. ఆ మారేవూరు పల్లెటూరయితే మరీమంచిది. మందుపని బంద్ అవుతుంది.

అయితే యీ బృహత్కార్యాన్ని అంతకు ఆర్నెల్లక్రింత ఆ జిల్లాకు ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళిన కలెక్టర్ అమృతవల్లిద్వారా తాను సాధిస్తున్నట్లు మాత్రం ఆమె నవీన్‌కి చెప్పలేదు.

''ముందుగా నేనడగనూలేదు. మీరు చెప్పనూలేదు. మీ ఫీజెంతో చెబితే...'' నసిగేడు నవీన్.

''తీసుకునేచోట తీసుకుంటాను. మీలాంటివాళ్ళ దగ్గరకాదు. ఇందులో నాకు ఖర్చయిందేమీలేదు.''

''సంస్కర్తల, మేధావుల సలహాలకు వెలకట్టే ధైర్యంలేదునాకు. కానీ యిటువంటి సంస్థలు ముందుకు నడవాలంటే కొంత ఆర్థికబలం కూడ అవసరంగదా. అందుకనేనా...''

''కావొచ్చు ఆ బలం, ప్రోత్సాహం ప్రభుత్వం నుండే పెద్దపెద్ద సంస్థలనుండే రావాలి. రమణి చెల్లెలికి నేనామాత్రం చేయకపోతే యింకెందుకు? అయినా ముందు విజయం సాధించనీయండి'' అంది.

కాస్సేపు నవీన్ ఏం మాట్లాడలేదు. తర్వాత అన్నాడు. ''మీరేం అనుకోకపోతే ఒక్కమాట. నేనూ మీ టైపింగ్‌వర్క్‌లో సాయం చేయవచ్చునా'' ఆతనివంక ఆశ్చర్యంగా చూసింది సమీర.

'ఫర్వాలేదండీ నాకు టైపింగ్ బాగానేవచ్చు. ఎమ్మే చదువుకీ ఉద్యోగం రాకపోతేపోయింది. యీ టైపింగ్ నాలెడ్జివుంటే ఏ చిన్న ఉద్యోగమైనా రాకపోతుందా అని నేర్చుకుని పాసయ్యాను. కానీ దానికీ లాభంలేకపోయింది. దాన్నిలాగైనా ఉపయోగించనీయండి, అని అప్పటికీ ఆమె మాట్లాడకపోడం చూసి, 'రోజులో ఎన్నోగంటలు వృధా చేస్తున్నాను. అందులో కొన్నిగంటలు ఇటువంటి సంఘ సేవకు పయోగిస్తే పోయేదేంలేదు. కాస్తంత తృప్తిఅయినా మిగుల్తుంది' అన్నాడు.

'మీయిష్టం.' ఆనందంలోంచి, మౌనంలోంచి గొంతువిప్పిఅంది.

* * *

23

ఆరోజు పోస్టులో ఒకేఒక ఉత్తరమొచ్చింది. కవరు పైనున్న రైటింగ్‌ను చూసే పోల్చేసింది అది హైమావతి రాసిందేనని. ఎన్నాళ్ళకెన్నాళ్ళకు దీనికీబుద్ధిపుట్టింది అనుకుంటూ ఆత్రంగా కవరుచింపి చదవడం మొదలుపెట్టింది.

డియర్ సమీరా,

ఎన్నేళ్ళయిందో కదూ మన మిలాగైనా ఉత్తరాల్లో మాట్లాడుకునీ? ఎన్నీ ఋతువులు వెళ్ళిపోయాయి. ఈ ఋతుచక్రం ఆగదుకదా? వెళ్ళిపోయినా మళ్ళీ కొత్తగా ఆవిర్భవించే ఋతువులాగే మనకీ గతించిన రోజులన్నీ మళ్ళీ వస్తే ఎంత బాగుంటుందీ? నామట్టుకు నాకు గతకాలమే మేలనిపిస్తోంది. ఇంత చదువు చదివి, యింత సంపాదిస్తూకూడ జీవితంలో ఏం సాధించానని ఆలోచిస్తే నిరాశే మిగులుతుంది

డిగ్రీ అయ్యాక, అటుపెళ్ళా, యిటు చదువా అన్నప్రశ్న ఎదురైనపుడు ఆ సంసారచక్రంలో యిరుక్కునేకంటే లెక్చరర్ అయి, పాఠాలు చెప్పుకుంటూ హాయిగా జీవితం గడిపెయ్యాలనే కలలుగన్నాను. ఆ తలపుతోనే అడుగుముందుకు వేశాను.

కానీ యీ వృత్తిలో అనుకొన్నంత తృప్తి పొందలేక పోతున్నానని చెబితే ఆశ్చర్యపోతావు. ప్రతి కొత్తపాఠాన్నీ ఒక కొత్తపద్ధతిలో విద్యార్థుల మనసుల్లో హత్తుకునేలా చెబుదామనుకున్న నా ఆశయాలూ ప్రయత్నాలూ ఆదిలోనే కూలిపోయాయి. ఈనాడు కాలేజీలకొచ్చే ఏభైశాతం విద్యార్థులకు పాఠాలక్కర్లేదు. పాఠం చెబుతూన్నంతసేపూ క్లాస్‌లో సిల్లీకూతలూ, మేకఅరుపులూ, గుర్రపు సకిలింతలూను ఇక వాళ్ళు వేసుకునే బట్టలసంగతి చెప్పనక్కర్లేదు. ఆడా మగా ఫ్యాషన్ పెరేడ్‌కి వచ్చినట్టు వస్తారు. వీళ్ళకి మంచి అవ్వాలంటే క్లాసులో అల్లరిచేసినా, పరీక్షల్లో కాపీలుకొట్టినా పూర్కోవాలి.

ఇటువంటి వాతావరణంలో రోజుకి ఆరుగంటలు గడుపుతున్నాను. ఇప్పుడుచెప్పు. నన్నూ నా విద్యార్థుల్నీ తల్చుకుంటే జాలివెయ్యడంలేదూ నీకు ?

జీవితంలో రాంగ్‌స్టెప్ వేశానేమో ననిపిస్తోందిప్పుడిప్పుడే.

నిమ్ము తల్చుకున్నపుడూ, నీ గురించిన వార్తల్ని పేపర్లో చదివినపుడూ అన్పిస్తూంటుంది నువ్వెంత స్వేచ్ఛగా, ఆనందంగా జీవితం గడువుతున్నావోఅని. చెప్పకేం ఈర్ష్యకూడ పుడుతుంది.

నీకు తెలుసోలేదో...అమ్మపోయి ఆర్నెల్లయింది.

నా పెళ్ళికోసం బెంగ పడీపడీ ఆమె పోయింది. ఏం చేయను ? నా ఆశయం సిద్ధించాక అమ్మకోర్కె ప్రకారం యిన్నేళ్ళొచ్చినా యిన్ని పాఠాలు యింతమందికి చెబుతున్నా ఓ మగాడి ముందు తలొంచుకు కూర్చోడానికే సిద్ధపడ్డాను.

అయితే అప్పటికే ఆలస్యమైపోయింది—చదువులోనూ వయసులోనూ నన్ను మించిన పురుషుడు నా కోర్కెల మేరకు ఎదురవలేదు. ఎదురైన ఒకరిద్దరూ అన్ని కోర్కెలు వుడిగిన వాళ్ళు—

నాకిక పెళ్ళవదనే బెంగతోనే అమ్మ మంచం పట్టి పోయింది వంటరిదాన్నిప్పుడు.

ఏ వర్షపురాత్రో గదిలో, చీకటిలో బితుకు బితుగ్గా మంచానికి ఓ మూల పడుకున్నపుడూ, ఏ వేసవి రాత్రో ఆరుబయట పడుకున్నపుడు అర్ధరాత్రి మెలుకువ వస్తే ఆకాశంలో ఒంటిగా అరుచుకుంటూ పోయే వింత పక్షి అరుపును విన్నపుడూ నాలోని ఒంటరితనం నన్ను భయపెడుతూంటుంది.

అప్పుడొక మగవాడు నా చెంతనుంటే బావుండుననిపిస్తుంది—కేవలం బయొలాజికల్ నీడ కోసమే కాదు—తోడుకోసం, రక్షణకోసం—జీవితాంతం నాతోకూడా వుండటానికీ, నా అనుభవాల్నీ, అనుభూతుల్నీ పంచుకోడానికీ—

'ఇదంతా వట్టి ట్రాష్ అని కొట్టిపారెయ్యకు.

ఆడది ఎంత ఎత్తుకెదిగినా మగవాడి నరసన ఉన్నపుడే నిశ్చింత.

నువ్వేమంటావ్ ? ఉత్తరం వివరంగా రాయి.

నీ హైమ.

ఆ రోజంతా హైమ రాసిన ఉత్తరంలోని ఆఖరి వాక్యాలే సమీర కళ్ళలో కదలాడి ఆలోచల్ని రేపాయి.

''కేవలం బయొలాజికల్ నీడ్ కోసమే కాదు...తోడుకోసం...రక్షణకోసం జీవితాంతం...కూడా వుండటానికీ అనుభవాల్నీ అనుభూతుల్నీ పంచుకోడానికీ...''

తన జీవితంలో కూడా అలా అనుకునే సమయం వస్తుందా? అనుకుంది—ఇంతవరకూ తనకు పెళ్ళితలపే రాలేదు. తన పెళ్ళిని తన యిష్టానికే వదిలిపెట్టారు నాన్న.

అయితే హైమకు కలిగిన ఆలోచన, ఆ బాధ అప్పుడప్పుడు వంటరి ఆడదానికి కలగడం సహజమేనేమో !

అటువంటి పరిస్థితే తనజీవితంలోనూ ఏర్పడినపుడు తనేం చేయబోతోంది—? తన ఆలోచనలు తనకే విచిత్రంగా తోచాయి'

ఇంతవరకూ తనే మగవాడినీ ఆ దృష్టితో చూడలేదు తన జీవితంలో

ఆట కట్టించు

దివ్యమార్తాండంగా జరుపుదామనుకొన్న
తెలుగువారి తొలి పండుగ వచ్చేసింది!
పేదరాలి కోర్కెల జాబితాలా
వేదుపచ్చడి రుచి గుర్తుకు తెస్తున్నారు
తెలియజేయకుండా వచ్చేసిన బంధు వర్గం
తొలి పండగి కానుకల కెదురుచూసే జామాత!
జంట స్వరాలు పలికినట్లు
జంటగా అల్లుడూ, అమ్మాయీ
కానుకల పట్టీ విప్పారు
కాదు కూడదంటే వొప్పరు
ఎందుకొచ్చావు ఉగాదీ! నెలాఖరులో
సందడి లేకుండా నిన్నెలా పిలవను!
ముందుగా విందులారగించి
జబర్దస్తీ చేసే అల్లుడి ఆట కట్టించు.

-డా॥ ఆర్. అనంతపద్మనాభరావు

చైతన్యదీపాలు

తనకు దగ్గరగా వచ్చిన వ్యక్తికూడ ఎవరూ లేరేమో— ఆ ఆలోచనల మధ్యే నెమ్మదిగా నవీన్ చోటు చేసుకున్నాడు—నవీన్‌తో పరిచయం ఈ మధ్యే స్నేహంగా మారుతోంది—స్నేహంలో యిష్టత, ప్రేమ కూడ వుండొచ్చునా. స్త్రీ పురుషుల మధ్య అటువంటి స్నేహం, యిష్టం ఎటు దారితీస్తాయో ఊహించ లేకపోలేదు—దానిక్కావల్సిన నిగ్రహం విచక్షణా జ్ఞానం తనలో నిండుగానే వున్నాయి.

విజయ సంసారం చక్కబడ్డాక నవీన్ తనకు దగ్గరయ్యాడు. తన కార్యకలాపాలలో పాలు పంచుకోవాలని అభిలషించాడు. ఎన్నో విధాల తనకు సహకరించి తనకున్న కార్యభారాన్ని తగ్గించాడు. తీరికవేళల్లో తను చదివి సేకరించిన, ఎన్నెన్నో పుస్తకాలను యిచ్చిచదవమనేవాడు. వాటిపై చర్చలు లేవదీసేవాడు. కొత్త ఆలోచనలను రేపేవాడు.

అటువంటి ఆ స్నేహం వెనుక నిష్కల్మషమైన హృదయమే కన్పించేది గాని స్వార్థం కన్పించేదికాదు.

రానురాను నవీన్ మరింత దగ్గరయ్యాడు తన మనసుకు అతను కన్పించకపోయినా అతనిమాట ఒక రోజు విన్పించక పోయినా ఏదో లోటు—

అంతలా అతను దగ్గరవడానికి తనుకూడ కారణమా ?
సమీర ఆలోచనలు మరో మలుపు తిరిగాయి.

★ ★ ★

24

"ఆలోచించండి సమీరా—మనం తల్చుకుంటే అదో కష్టమైన సంగతేం కాదు—" నవీన్ చెప్పినదంతా విని ఆలోచనలో పడింది సమీర—

'నిజమే స్త్రీలకోసం స్త్రీలే నడిపే పత్రిక వుండటం ఎంతైనా అవసరమే—ఫేషన్లు, అలంకరణలకు సంబంధించిన విషయాలే కాకుండా స్త్రీ హక్కులనూ బాధ్యతలనూ తెలుపుతూ ఆమెలో చైతన్యాన్ని తీసుకు రాగల సమర్థవంతమైన పత్రిక ఆవిర్భవించినట్లయితే అంతకంటె కావల్సిందేముంది? దానికి ఊపిరి, ఉత్సాహంయివ్వగల నవీన్ వెన్నెముకలా వుండనే వున్నాడు. కానీ ఆర్థికంగా తట్టుకోగలగడం సాధ్యమేనా అన్నదే సంశయం.'

"మొదట మన తాలూకాలో వివిధ ప్రాంతాలవారిని కల్సుకుని కొంతమందిని చందాదారులుగా చేర్చుదాం. క్రమేపీ సర్క్యులేషన్ పెంచుకోవచ్చు. ప్రభుత్వ అండదండలుకూడ సాధించగలమనే అను కుంటాను."

నవీన్ మాటల్లో ఎంతో ఉత్సాహం, కార్యదీక్షా కన్పించాయి సమీరకు. ఏమైనా ఆ విషయంలో మరికాస్త ఆలోచన అవసరమేమో ననుకుంది.

ఆరోజు పోస్ట్‌లో వచ్చిన పర్సనల్ ఉత్తరాల్లో ఓ కార్డు ఆమె దృష్టినాకర్షించింది. కార్డు ఎంతో పాతపడి పూర్తిగా నలిగిపోయివుంది. తన చిరునామాకూడ పూర్తిగాలేదు. ఉత్తరం రాసిన తేదీ స్పష్టంగా లేదు. ఉత్తరం కొంత పెన్నుతోనూ కొంత పెన్సిలుతోనూ రాసివుంది. అక్కడక్కడ కొన్ని అక్షరాలు తడిసి చెరిగిపోయి వున్నాయి. కార్డుక్రింద ఉన్న పేరులోని రెండక్షరాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. మనసునెవరో కెలికినట్లు బాధపడింది. ఆతృతగా ఆమెకళ్ళు ఉత్తరాన్ని చదవడం మొదలుపెట్టాయి.

ప్రియమైన సమీరకు—

పొట్లాల కాగితంలో నీ గురించి రాసిన ఓ వ్యాసం సగంమాత్రమే చదివి ఆ ఆనందంతో ఆ సమీర నువ్వే అనే ధైర్యంతో యీ...రం... స్తున్నాను. ఈ నిర్భాగ్యురా...ర్తుందా సమీరా. అన్నీ కోల్పోయి జీవచ్ఛవంలా యీ బందిఖానాలో బ్రతుకుతున్నా.... ఇక్కడ్నించి ప్రాణాలో...రాలేను. ఎలాగో యీ ఉత్తరం మాత్రం... ఎవరున్నారు నాకు? నిన్ను చూడాలని... —వాసం...

'వాసంతీ!' సమీర మనసు ఆక్రోసించింది.

ఆమె కళ్ళలో నీళ్ళునిండి అప్రయత్నంగా బొటబొట రాలి పోయాయి.

అడ్రసుకోసం వెనక్కుతిప్పింది. వీధిపేరుమాత్రం స్పష్టంగా వుంది. ఊరుపేరు బొంబాయిగా గుర్తించింది.

వాసంతి యింకా బ్రతికేవుందంటే ఆశ్చర్యమనిపించింది సమీరకు. సహజమైన పిరికితనంవల్ల స్త్రీ బ్రతకడానికి సాహసించక ప్రాణాల్నే పోగొట్టుకుంటుంది. మరి యింత నికృష్టంగా బ్రతికేకంటె చావు మేలు కాదా అనే నలుగురినిందా వుంది.

ఏం చేయాలి ? వాసంతి నెట్లా రక్షించుకోవాలి ? వాసంతిని రక్షించుకోలేకపోతే సంఘసేవికగా తనకున్న కీర్తిప్రతిష్టలన్నీ నిరర్థకాలే.

వాసంతి చరిత్రంతా సమీర ద్వారా విన్న నవీన్, ముందు ఆశ్చర్య పోయాడు. ఆ తర్వాత ఆవేశంతో వూగిపోయాడు. అమాయకపు ఆడ పిల్లలను అపహరించి, వ్యభిచారులుగాచేసి వారి నెత్తుటికూడును తింటున్న నరరూపరాక్షసులపైనా, అటువంటి రాక్షసులనూ దుండగులనూ తన కడుపులో భద్రంగా దాచుకున్న యీ వ్యవస్థపైనా అతనికి చెప్పలేనంత అసహ్యం కలిగింది.

"ఇది మనకొక సవాల్‌లాంటిది సమీరా. వాసంతి వంటి బందీలను ఒక్కరిని విడిపించగలిగినా మన ఆశయం పూర్తిగా సిద్ధించినట్టే. వాసంతిని విడిపించే బాధ్యతనాది." అంటున్న నవీన్‌వంక ఆనందాశ్చర్యాలతో చూసింది సమీర. ఆ చూపులో కృతజ్ఞతాభావంకూడ మిళితమై వుంది.

ఆ మర్నాడే మరోయిద్దర్ని సాయంతీసుకుని బొంబాయి బయల్దేరేడు నవీన్. స్టేషన్‌వరకూ వెళ్ళి వీడ్కోలిచ్చింది సమీర. ఆ సమయంలో అతడు పద్మవ్యూహాన్ని ఛేదించటానికి ఆయత్తమైన అభిమన్యుడిలా కాక ధర్మయుద్ధంకోసం పాంచజన్యాన్ని పూరించిన అవతారపురుషుడిలా కన్పించేడు.

ఆమె కన్నుల్లో అతనిపట్ల ఆరాధనా భావం తొణికిసలాడిందా క్షణాన.

★ ★ ★

25

కళ్ళు చెదిరే మెరుపు—గుండెను కదిలించే ఉరుము—

రెంటికీ తట్టుకోలేని పరిస్థితిలో సమీర మనసు శూన్యమైంది—

వెలుగు వెంట వుండే చీకటిలాగే ప్రతివిజయం వెనుకా ఒక ఓటమి పొంచి చూస్తుంటూందా ?

విజయమూ, వీరస్వర్గమూ రెండింటినీ పొందిన నవీన్‌ను ఏమనాలి? మహామనిషి అనాలా, మహర్షి అవాలా? యోధుడనాలా? యోగి పుంగవుడనాలా?

వెళ్ళిన వారంరోజులకు ఓ ఉత్తరం రాశాడు నవీన్. విజయం తధ్యమంటూ—

మరోవారం రోజుల్లో వాసంతి తన కళ్ళముందు నిలిచింది— ఆనందం, ఆశ్చర్యం, ఆవేదన,దుఃఖం—అన్నీ కలగలిసి పోయాయాక్షణాన.

రాక్షసత్వం విజృంభించే వ్యవస్థలో అమాయకపు అబలలు బలై పోవడమంటే యిదే అన్నట్లుంది వాసంతి—

అవి కళ్ళుకావు—దుఃఖంతో నిండిన బావులు—

అది సౌకుమార్యమైన స్త్రీ శరీరం కాదు— వికశించకుండానే దూళిలోపడి నలుగురి పాదాలక్రిందా నలిగిన ఆకృతిలేని పువ్వు.

అది మనసూకాదు— చిల్లుల జల్లెడ.

కౌగిలించుకుని ఏడ్చేసింది వాసంతి—ఆ దుఃఖానికి అవధుల్లేవూ ఆనకట్టలూ లేవు. స్నేహబంధంతో ఓదార్చే ప్రయత్నం చేసినా సమీర మనసూ ఆర్ద్రమైంది· కళ్ళు తడిశాయి. అవి ఆనంద బాష్పాలేకావొచ్చు విజయ సూచకమే కావొచ్చు.

కానీ ఆ విజయపు మెరుపు వెనుక పిడుగులాంటి పరాజయం విన్నపుడు తుపానుకు గురైన ఆకులా అల్లల్లాడిపోయింది

ఎంతో తెలివిగా, వాసంతి ఆచూకీని కనుక్కొని ఆమెను అంతకంటే తెలివిగా ఆ పంజరంలోంచి తప్పించగలిగాడే గాని, అక్కడి దుండగుల పైశాచిక దాడి నుండి తను మాత్రం తప్పించుకోలేకపోయాడు నవీన్.

ఈ పాపిష్టిదాన్ని రక్షించకపోయినా బాగుండేది ఒకసహృదయుడు మిగిలేవాడు' అని వాపోయింది వాసంతి.

ఇది జరిగిన నెలవరకూ మామూలు మనిషి అవలేకపోయింది సమీర—ఆ కలతకి కన్నీళ్ళులేవు గుండెనిండా ఆవేదన,దుఃఖం—మనసులో పశ్చాత్తాపం. ప్రతిక్షణం నవీన్ కదిలికలే ఆ కళ్ళముందు—అతని తెలివైన మాటలే ఆ చెవుల్లో—

తను ఆరాధించి యిష్టపడిన తొలి పురుషుడు నవీన్—మనసు పొరల్లోకి ప్రవేశించి కదిలించిన మనిషి నవీన్.

ఎంత పాపిష్టిది తను? ఎందరి సమస్యల్నో ఇంకెందరిదుఃఖాల్నో పోగొట్టిన తనకు యిదా పరిహారం?

ఆమె కన్నులు చింత నిప్పులయ్యాయి అయినా తమాయించుకుంది—

ఒత్తి కాలిపోతూనే వెలుగును లోకానికి పంచుతుంది

అలాగే

త్యాగధనుల జీవితాలతోనే చైతన్య దీపం ప్రకాశిస్తుందా?

అదే నిజమైతే ఆ కాంతి ప్రసరించి నిలిచినంతవరకూ త్యాగనిరులు చిరంజీవులుగనే వుంటారు

★ ★ ★

26

కాలచక్రం తిరుతూనే వుంది—

బాల కౌమార యౌవన దశలను దాటిపోయిందిప్పుడు సమీర—

'స్త్రీ చైతన్య సమాఖ్య'ను నెలకొల్పిన స్త్రీగా, వివిధ మహిళా హిత సంస్థల సభ్యురాలిగా, నవవనితా ఉద్యమ కార్యకర్తగా, ఆంధ్రలోనే కాక దేశ నలుమూలలా కూడా కీర్తి నార్జించిన సమీర యిప్పుడు అతి నిరాడంబరంగా విస్వార్ధానికి ప్రతీకగా స్త్రీ అభ్యుదయం, స్త్రీచైతన్యం కోసమే జీవనాన్ని సాగిస్తోంది—

ఆమె చైతన్య సమాఖ్య శాఖలు యిపుడు రాష్ట్ర నలుమూలలా వున్నాయి— ఏందరో అందులో పనిచేస్తున్నారు— ఆమె నెలకొల్పిన ఉపాధి కేంద్రాలలో' కొన్ని వందల మంది స్త్రీలు జీవిస్తున్నారు— నవీన్ మరణా నంతరం స్త్రీల కోసం ఆమె స్థాపించిన 'అబల' పత్రిక తెలుగునాట విశేషాదరాభిమానాల్ని సంపాదించింది— హేతువాదం పట్ల వున్నప్రగాఢ నమ్మకంతో ఆమె రాసిన వ్యాసాలు సంపుటాలై ఆమెను అభ్యుదయ రచయిత్రిని చేశాయి—

ఇవన్నీ ఆమె జీవిత పయనంలో ఎక్కిన శిఖరాలూ సాధించి విజయాలూ అనుకుంటే అంతకంటే గొప్ప విజయం ఆమె ఎందరి అబలల హృదయాల్లోనో ఆరాధింపబడుతూ నిల్చిపోవడం—

ఆసంతృప్తితోనే, ఆ బలంతోనే ఆమె జీవనాన్ని సాగిస్తోంది—

ఎప్పుడేనా మనసుకూ, తనువుకూ కాస్తంత విశ్రాంతి చిక్కి తన గురించి తాను ఆలోచించినపుడు తల్లి, తండ్రి, బంధువు ఎవరూ లేని ఏకాకిగా మిగిలిపోయినట్లనిపించినపుడూ మనసులోపలి పొరల్లో ఎక్కడోఓ ఆలోచన కలుక్కుమంటుంది—

జీవితంలోవి అనుభూతిని పంచుకోడానికి మగతోడు అవసరమేనేమోననిపిస్తుంది— అప్పుడామె కళ్ళలో నవీన్ సాక్షాత్కరిస్తాడు— విరిసిన పువ్వులాంటి అతని కన్నుల్లో పసిపాపలు కన్పిస్తారు— ఆ పసిపాపల నవ్వుల్లో కోటి వెలుగులు కనిపిస్తాయి

ఆ వెలుగులకావల శాంతి కపోతాల నెగరేస్తూ చైతన్య దీపాల్లాంటి ఆడపిల్లలు కనిపిస్తారు !

(అయిపోయింది)

ఆయుర్వేదములో అద్భుతము

ప్రపంచములో అసాధ్యరోగమైన మస్క్యులర్ డిస్ట్రఫీని మేము నిస్సందేహంగా బాగు చేయుచున్నము. కుష్టు, చర్మ రోగములు, మూర్ఛ ఉబ్బసం, పక్షవాతం, కామిల, పాండువు, కాన్సరుకు గ్యారంటి చికిత్స. వివరాలకు

Dr K L NARAYANA,
Ayurvedic Expert, Mudumpad P O
Pin No 516129, Rayachoty Tg
CUDDAPAH Dist